ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

సోమవారము, డిసెంబరు 11, 2006

12 వ శా. స. VIII స. వాల్యూం -- VIII నంబరు --1

శక సంవత్సరము - 1928, అగ్రహాయణం - 20

**MONDAY, THE 11th DECEMBER, 2006**

**12 L.A. VIII S. VOL-- VIII No. - 1**

**20 - Agrahayan, 1928 - S.E.**

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ యు . పురుషోత్తమ రెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ<br>శ్రీ నాదెండ్ల మనోహర్<br>శ్రీ డి.నరేంద్రకుమార్<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | ః | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | ః | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ ఎన్. అంజయ్య<br>శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ ఎం.వి.వి.సత్యానందం<br>శ్రీ పి. సీతారాములు<br>శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీ కె. తులసీరాం<br>శ్రీ డి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. రామిరెడ్డి<br>శ్రీమతి వి. గిరిజా సుందరి<br>శ్రీ ఎస్. జయరాం |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |

--------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)
( ఎనిమిదవ సమావేశము : మొదటి రోజు )
సోమవారము, డిసెంబరు **11, 2006**
సభ ఉ. గం. **10.00** లకు ప్రారంభమైనది
( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

# విషయ సూచిక


1. సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

3. సభా కార్యక్రమము

4. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు (కొనసాగింపు)

5. ప్రకటనలు

    1. ప్యానల్ స్పీకర్ల నియామకము గురించి

    2. శాసనసభ్యులు శ్రీ జి.సాయన్న అరెస్టు మరియు విడుదల గురించి

6. సభా సమక్షంలో ఉంచిన పత్రములు

7. సభా సమక్షంలో పెట్టిన పత్రములు

8. ప్రభుత్వ తీర్మానము

బీడి కార్మికుల గురించి

(ఆమోదించడమైనది)


---------

**(Before the commencement of the Proceedings, the National Anthem was played)**

## సభా కార్యక్రమము
## వాయిదా తీర్మానముల గురించి

MR. SPEAKER : Adjournment Motions have been received today.

1. Adjournment Motion given notice of by Sri Nara Chandrababu Naidu Garu and others regarding the need to adopt a Resolution requesting the Central Government to withdraw Notification No.297 with regard to printing of skull mark on the beedi bundles is disallowed.
2. Adjournment Motion given notice of by Dr.G. Vijaya Rama Rao and others regarding the need to adopt a Resoultion requesting the Central Government to withdraw Notification No.297 with regard to printing of skull mark on the beedi bundles is disallowed.
3. Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah Garu and others regarding the need to adopt a Resolution requesting the Central Government to withdraw Notification No.297 with regard to printing of skull mark on the beedi bundles is disallowed.
4. Adjournment Motion given notice of by Sri Chada Venkat Reddy Garu and others regarding non-implementation of G.O.610 and constitution of Regional Develoment Boards is disallowed.
5. Adjournment Motion given notice of by Sri Akbaruddin Owaisi Sahab and others regarding revival of Regional Development Boards as promised by the Minister for Finance is disallowed.
6. Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy Garu regarding failure of the Government to solve various problems of the ryots like delay in supply of seeds, fertilisers and pesticides and to provide remunerative prices to the agricultural produce is disallowed.
7. Adjournment Motion given notice of by Sri Komireddi Ramlu Garu regarding abolition of EAMCET and other common entrance tests to help the poor and rural students is disallowed.

బీడీ కార్మికులు ఇష్యూస్‌పైన నిన్న బిఎసిలో మాట్లాడాము. గవర్నమెంట్ రిజల్యూషన్ మూవ్ చేస్తుంది చెబితే నిన్న మీరందరూ ఒప్పుకున్నారు. ప్రభుత్వం మూవ్ చేసే రిజల్యూషన్ మీకు చూపిస్తామని అన్నారు. మీకు డ్రాఫ్ట్ చూపించిన తరువాత మూవ్ చేస్తామన్నారు. ఆ విధంగా బిఎసిలో నిర్ణయం తీసుకున్నారు. దీనిపై ఏకాభిప్రాయం ఉంది.

(ఈ దశలో టిఆర్ఎస్ సభ్యులు పోడియం వద్దకు వచ్చి పుర్రె గుర్తును తొలగించాలని ప్లకార్డ్స్ ప్రదర్శిస్తూ నినాదాలు చేయసాగారు.)

Resolution will be moved by the Government. There is unanimity on this. దీనిపై రెండవ అభిప్రాయం లేదు. అందరూ కలసి జల్యూషన్ మూవ్ చేసిన దానిని సపోర్టు చేస్తామని బిఎసిలో మాట్లాడి ఒప్పుకున్నారు. విజయరామారావుగారూ ప్రభుత్వం మూవ్ చేసే రెజల్యూషన్ మీకు చూపించిన తరువాత నోటీసు ఇచ్చి మూవ్ చేస్తామని నిన్న చెబితే ఒప్పుకున్నారు.

(ఈదశలో టిడిపి సభ్యులు, సిపిఐ –ఎమ్ పార్టీ సభ్యులు పోడియం వద్దకు వచ్చి పుర్రెగుర్తును తొలగించాలని, 297 జి.ఒ.ను తొలగించాలని ప్లకార్డ్స్ ప్రదర్శిస్తూ, నినాదాలు చేయసాగారు.)

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, నిన్న బిఏసిలో ఏకగ్రీవంగా అందరం కూడా పుర్రెగుర్తు, ఎముకలు లేకుండా చేయవలసిందిగా కోరుతూ రిజల్యూషన్ పంపడానికి అంగీకరించాము. ఆ తీర్మానాన్ని నలుగురికి చూపించి వారందరి సలహాలు తీసుకొని ఏకగ్రీవంగా చేయాలని అనుకున్నాము. తీర్మానాన్ని వారికి చూపించకుండా నోటీసు ఇచ్చి ఎజెండాలో పెడితే సవ్యంగా ఉండదని, మాట తప్పినవారమవుతామని మేము నోటీసు ఇవ్వలేదు. టీబ్రేక్ సమయంలో రిజల్యూషన్ చూడండి. ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఈ తీర్మానాన్ని మొదటి తీర్మానంగా ప్రవేశపెట్టాలని మనం అనుకున్నాము. దానికి భిన్నంగా ఆలోచన చేయడం లేదు. తీర్మానానికి కట్టుబడి ఉన్నాము. దానిలో ఉన్న భాష, వర్డింగ్ మీకు స్పీకరుగారు టీబ్రేక్‌లో చూపిస్తామన్నారు. మనం సమయాన్ని వృ ధా చేయకుండా అనుకున్న మాటను నెరవేరుద్దాము. అక్బరుద్దీన్ బిఏసిలో ఒక మాట అన్నారు. అదేమిటంటే, బిఏసిలో అన్నీ మంచి నిర్ణయాలే జరుగుతున్నాయని బయటకు వెళ్లిన తరువాత ఇంప్లిమెంట్ కావడం లేదని అన్నారు. అటువంటి వాటికి అవకాశం లేకుండా దయచేసి, let us all abide by our decision taken in the BAC yesterday.

(అంతరాయం)

MR. SPEAKER : Now the matter is very clear. Please go back to your seats. దీనిలో సమస్య ఏమి ఉంది? వాటీజ్ దిస్? నర్సింహయ్యగారు నిన్న మనం కూర్చుని నిర్ణయం చేశాము. మీకు తీర్మానం కావాలా? అల్లరి కావాలా? ఆ డ్రాఫ్ట్ చూపిస్తామని చెబుతున్నారు. తరువాత అఫీషియల్‌గా మూవ్ చేద్దాము. ఈ విధంగా చేస్తే బాగుండదు. I request all the Members to go back to their seats.

(అంతరాయం)

ఈ విధంగా అయితే మీరు ఏమి సాధిస్తారు. వింటర్ సెషన్ మొదటి రోజు. అందరూ కలసి తీర్మానాన్ని బలపరచండి. రెండవ అభిప్రాయం లేదు. నిన్న మీటింగులో ఏమి డిసైడ్ చేశారు? ఎజెండాలో ఎలా వస్తుంది? మీ అందరి అప్రూవల్ అయిన తరువాత వస్తుంది. బేసిక్ రూల్సు అర్థం చేసుకోవాలి. You are a Senior Member. You should understand. Before moving the Resolution, the Government said that they will show the draft Resolution to all the Floor Leaders. The matter is so clear.

ఉ. 10.10

తీర్మానాన్ని మూవ్ చేస్తామని అన్నారు. దాంట్లో ఏదైనా కావాలంటే చెప్పండి. Please go back to your seats. ఇందులో రెండవ అభిప్రాయమే లేదు. They are moving the Resolution. మీరందరూ సపోర్ట్ చెయ్యండి. తీర్మానం మూవ్ చేసే సమయంలో మీ అభిప్రాయం చెప్పండి. నిన్న చెప్పింది విన్నారు. ఇప్పుడు నేను చెబుతాను అంటే ఎట్లా? నేను చాలా క్లియర్‌గా చెప్పాను. నిన్న బి.ఎ.సిలో చాలా స్పష్టంగా చెప్పాను. వాళ్లు రిజల్యూషన్ మూవ్ చేస్తామని చెప్పారు. ఇందులో రెండవ అభిప్రాయమే లేదు. There is no difference of opinion on this issue.

(టి.డి.పి, టి.ఆర్.ఎస్, సి.పి.ఐ (యం), సి.పి.ఐకి చెందిన శాసనసభ్యులు పోడియం వద్ద నుండి నినాదాలు చెయ్యసాగారు)

మిస్టర్ స్పీకర్ : నిన్న అడిగారు. రిజల్యూషన్ మూవ్ చేసేటప్పుడు మీ అభిప్రాయం చెప్పండి. ఇప్పుడు ఇది ఎందుకు? యునానిమిటీగా ఉంది, మా అందరికీ చూపించండి అని చెప్పారు. This has been decided. మీ లీడర్స్ బి.ఎ.సిలో డిసైడ్ చేశారు.

(అంతరాయం)

ఎజెండాలో రాలేదంటే ఎట్లా? I am sorry. ఈ టెక్నికాలిటీస్ మీద సమయం వృధా చేస్తే మీరే నష్టపోతారు. దయచేసి మీరు వినండి. క్వశ్చన్ అవర్ తరువాత ఇమ్మీడియేట్‌గా రిజల్యూషన్ మూవ్ చేద్దాము. రిజల్యూషన్ మూవ్ అయినతరువాత మీ అభిప్రాయం చెప్పండి.

(అంతరాయం)

నిన్న మీటింగ్‌లో ఏకాభిప్రాయం వచ్చింది. దాంట్లో రెండవ అభిప్రాయం లేదు. అన్ని పార్టీలు సపోర్ట్ చేశాయి. దాంట్లో ఇబ్బంది ఏముంది? గఫూర్ గారు! రిజల్యూషన్ ఎప్పుడు మూవ్ చేస్తారో చెప్పండి. మనకు రూల్స్, ప్రొసీజర్స్ ఉన్నాయి. క్వశ్చన్ అవర్ తరువాత చేద్దాము. The mood of the House is unanimity. ప్రశ్నోత్తరాల తరువాత రిజల్యూషన్ మూవ్ అవుతుంది. You are all senior Members.

(INTERRUPTIONS)

I am appealing to all the Members. I am requesting all the TDP Members also to kindly go back to their seats. ఈ సమస్య పరిష్కారం కావాలంటే ఈవిధంగా చెయ్యడం బాగుండదు. విజయరామారావు గారు ..............

(INTERRUPTIONS)

I am appealing to all your Members to go back . This is not proper. The House cannot function in this way. ఈ అల్లరి బాగుండదు. There has been unanimity. దీంట్లో ఇబ్బంది ఏముంది?

(INTERRUPTIONS)

SRI NOMULA NARASIMHAIAH (Nakrekal) : I am on a Point of Order.

MR. SPEAKER : What is your Point of Order when the Chair has made the matter so clear. No, the matter is very clear. There is no ambiguity. దీంట్లో అనుమానం ఏముంది? Everything is very clear. Resolution will be moved after the Question Hour. It has been decided so in the BAC.

(IINTERRUPTIONS)

Please go back to your seats.

(INTERRUPTIONS CONTINUED)

The House is adjourned for 15 minutes.

(The House then adjourned at 10.15 a.m.)

(సభ తిరిగి 10.35 గంటలకు సమావేశమైనది)
(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

MR. SPEAKER : Now I request all the Members standing here to kindly go back to thier seats. I have to make an announcement. దయచేసి మీరు మీ సీట్లకు వెళ్లి కూర్చోండి. kindly go back to your seats. This is my appeal to all the floor leaders. వెంకటరెడ్డిగారు సమయం చాలా వృథా అవుతుందని నిన్న ప్రత్యేకంగా చెప్పారు. ఒవైసీగారు కూడా చెప్పారు. బిజినెస్ అడ్వైజరీ కమిటీలో తీసుకొన్న నిర్ణయాలు ఖచ్చితంగా అమలు కావాలని నిన్న మీ అందరూ కూడా చెప్పారు. చర్చలలో చాలా స్పష్టంగా బీడీ కార్మికుల సమస్య పైన యునానిమస్‌గా, యునానిమిటీతో తీర్మానం మూవ్ చేద్దామని నిర్ణయం తీసుకున్నాం . తీర్మానంలో కూడా అందరిదీ ఒకే అభిప్రాయం ఉంది. కాబట్టి ఆ తీర్మానం ప్రభుత్వం తరపున మూవ్ చేసినా దానిలో వర్డింగ్ గానీ, డ్రాఫ్ట్‌గానీ మీ అందరితో, అపోజిషన్ పార్టీస్‌కు చూపించిన తరువాత అఫిషియల్‌గా రిజల్యూషన్ మూవ్ చేస్తామని నిన్న జరిగిన బిజినెస్ అడ్వైజరీ కమిటీలో చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. అప్పుడు మీరందరు కూడా అంగీకరించారు. రిజల్యూషన్ మూవ్ చేస్తున్నారని ఈ రోజు అజెండాలో ఎందుకు రాలేదని మీరు ఇప్పుడు అడుగుతున్నారు. మీకు రూల్స్‌మీద చాలా స్పష్టంగా అవగాహన ఉంది. Until and unless we get a notice from the Government, we can not put it in the agenda. గవర్నమెంటు నుంచి నోటీస్ ఎందుకు రాలేదంటే మీరు, గవర్నమెంటు అందరూ కూర్చొని ఒక నిర్ణయానికి వచ్చి, ఆ తీర్మానం డ్రాఫ్ట్‌ను మీ అందరికీ చూపించిన తర్వాతనే నాకు నోటీసు ఇచ్చి ప్రశ్నోత్తరాల సమయం తర్వాత ఈ అంశాన్ని టేకప్ చేద్దాం . ఈ తీర్మానాన్ని మూవ్ చేద్దామనే మాట చాలా క్లియర్‌గా రిజాల్వ్ చేశాం . ఈ విషయంపై ఏకాభిప్రాయం వచ్చింది. నా బాధ ఏమంటే ఇంత స్పష్టంగా తీర్మానం చేసినా కూడా మీరందరూ మొదటి రోజే ఫస్ట్ అవర్‌లో ఈ విధంగా చేస్తే రాబోయే తొమ్మిది, పది రోజులు చాలా ఇబ్బందికరంగా ఉంటాయి. You have to listen to me.

(ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

Let me complete. అందుకొరకు ఈ విషయమై నిన్న నిర్ణయం తీసుకున్నాం . After Question Hour, we will move the resolution. తీర్మానం తర్వాతనే మిగతా అంశాలు. First Question Hour then it will be followed by resolution. కొశ్చన్ అవర్ తరువాత తీర్మానం ఎందుకు అనుకున్నామంటే, క్వశ్చన్ అవర్ తర్వాత టీ బ్రేక్‌లో అందరితో మాట్లాడి, ప్రభుత్వంతో కూడా మాట్లాడి, వారు తయారుచేసిన డ్రాఫ్ట్ మీ అందరికీ చూపించిన తర్వాత if there is any correction to be made, ఆ స్కోప్ కూడా ఉంటుంది కాబట్టి ఆ తరువాత తీర్మానం మూవ్ చేద్దాం . తీర్మానం యునానిమస్‌గా మూవ్ అయినా, దానిమీద మీరు మీ అభిప్రాయాలు తెలపడానికి అవకాశం ఉంటుందనే మాట కూడా చెప్పడం జరిగింది. దీనిలో యాంబిగ్యుయిటీ లేదు. బేధాభిప్రాయం లేదు. ఇమ్మిడియట్లీ, క్వశ్చన్ అవర్ తర్వాత రిజల్యూషన్ మూవ్ చేస్తామని చెప్పాం . ఈ విషయంలో ఇంత స్పష్టత ఉన్న ఇష్యూను మనం ఈ విధంగా సభలో యునానిమస్‌గా లేరెమో, ఒక్కొక్కరికి ఒక్కొక్క తీరైన అభిప్రాయం ఉందేమో అనే వాతావరణం మనం ఎందుకు కలిగించాలి?

ఉ 10.40

మీరు అందరూ కూడా మీ ఆవేదన వ్యక్తం చేశారు. fortunately the House is very clear on this. అటువంటప్పుడు తీర్మానం ఇప్పుడు చేయాలా, అరగంట తరువాత మూవ్ చేయాలా అన్నది కూడా ఒక నిర్ణయం తీసుకుందాము. Why should we throw the House into Pandemonium.

శ్రీ ఎమ్.ఏ. గఫూర్ (కర్నూలు):- గవర్నమెంట్ నిన్నటి నుంచి రెండు వాక్యాలు రాయలేకపోయిందా సర్?

మిస్టర్ స్పీకర్:- గఫూర్ గారూ క్వశ్చన్ అవర్ తరువాత టీ బ్రేక్ తరువాత మనం అందరమూ నిర్ణయం తీసుకుందాము. అన్నీ మీకు చెబుతాము అని గవర్నమెంట్ చెప్పారు.

శ్రీ నాయని నర్సింహా రెడ్డి (ముషీరాబాద్):- గవర్నమెంట్ నిన్నటి నుంచి ఎందుకు చేయలేదు?

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- నర్సింహా రెడ్డి గారూ మళ్లీ అదే ఎందుకు చెబుతారు? ఈ ఇస్యూ పైన నిన్న మీరు చెప్పిన దానిలో

(అంతరాయం)

Should I report again? Let me complete now.

(డా. ఎన్. జనార్ధన్ రెడ్డి గారు అంతరాయం కలిగించారు)

జనార్ధన్ రెడ్డి గారూ ప్లీజ్ కూర్చోండి. ఈ ఇస్యూ పైన I will call you.ఇప్పుడు ఈ ఇస్యూ పైన ఇంత స్పష్టత fortunately I have not seen it before. ఇప్పుడు ప్రభుత్వము తీర్మానం పెడతాము తరువాత మాట్లాడండి అనే మాట కాదు. మేము మూవ్ చేసే రిజల్యూషన్‌లో కూడా if you want any changes we are willing to do. ఈ టీ బ్రేక్‌లో కూర్చుని ఆ డ్రాఫ్ట్ చూపించిన తరువాత దానిలో ఏమైనా మార్పులు అడిగినా we can have a look at it. అని కూడా చెప్పారు. ఇంత కంటే స్పష్టత ఇంకా ఏమి కావాలి? It has been agreed. There has been clear consensus. Do you still want to insist? This is not good. We will get back to the Question-Hour. I will ask the respective Party members. ఎవరెవరైతే ఉన్నారో Government will come forward with a resolution. ఆ రిజల్యూషన్ కాపీ మీరు చూసుకోండి. In the meanwhile I will go to Question-Hour. That is enough now.

(అంతరాయం)

నిన్న బి.ఏ.సి లో జరిగిన విషయం అయినా, ఈ రోజు జరిగిన విషయం అయినా చాలా స్పష్టంగా హౌస్‌లో పెట్టాము. దానిలో రెండవ ఒపీనియన్ లేదు. Do you differ from this? You want the resolution. Everybody wants the resolution. The resolution is getting ready. All the Floor Leaders and Party leaders can have a look at it. In the meanwhile, we will get back to the Question-Hour. This is the normal way to conduct the business.

(అంతరాయం)

నాన్ ఇస్యూని ఇస్యూ చేస్తే బాగుండదు. There is unanimity on the issue.

(అంతరాయం)

శ్రీ కె.. రోశయ్య:- అధ్యక్షా, తమరు స్పష్టంగా నిన్న జరిగింది క్లారిఫై చేశారు. బహుశా కమ్యూనికేషన్ గ్యాప్ ఉన్నదేమో. నర్సింహయ్య గారు సి.పి. ఎమ్. తరపున నిన్న వచ్చారు. గఫూర్ గారు ఇప్పుడు ఏమన్నారంటే రెండు లైన్ల తీర్మానం ఈ ప్రభుత్వం రాయలేదా అన్నారు. రాయలేక కాదు. రాయడం చేతకాకపోతే ఎవరో ఒకరి చేత రాయించుకుంటాము. అది కాదు. మీకు చెప్పిన ప్రకారంగా డ్రాఫ్ట్ మీ అందరికీ చూపించి మీ ఆమోదం తరువాత తీర్మానం చేస్తాము అని చెప్పిన మాటకు కట్టుబడి ఉండమంటారా? దానికి

భిన్నంగా నా అంతట నేనే మాకు తెలివితేటలు లేకపోయినా ఎవరో మీ లాంటి వారిని కూర్చోబెట్టుకుని చేయించిన డ్రాఫ్టును ఇచ్చి ఇదే తీర్మానం అనమంటారా? చెప్పండి. విజయరామారావు గారు కానీ, గఫూర్ గారు కానీ ఎవరైనా సరే. నిన్న జనార్థన్ రెడ్డి గారు, దేవేందర్‌గౌడ్ గారు, రామకృష్ణుడు గారు నర్సింహయ్య గారు హాజరయ్యారు. నేను స్పష్టంగా తీర్మానాన్ని డ్రాఫ్ట్ మీకు చూపుతాను. ఎందుకంటే ఒక తీర్మానాన్ని పెట్టి మళ్లీ దానికి సవరణలు, చర్చ అని కాకుండా అనుకున్నాము. ప్రభుత్వం ఆలోచన ఒకటే అందరికీ ఏకాభిప్రాయం ఉంది. ఇది గుర్తు ఉండకూడదు. ప్రమాదకరం. బీడీ కార్మికులు ఎవరైతే ఉన్నారో వారి వృత్తి పోయే ప్రమాదం ఉంది అన్న భావన అందరికీ ఉంది. కాబట్టి అందరమూ కలసి మరలా యునానిమస్ రిజల్యూషన్ చేస్తే దానికి శాంక్టిటీ ఉంటుంది అనే ఉద్దేశ్యంతో నేను చెప్పాను. మాట తప్పడం ఎంతసేపండి? నిన్న అట్లా చెప్పాను కదా అని పొద్దున మీకు నోటీసు ఇచ్చి అజెండాలో వేయించకోవడం పెద్ద విశేషం కాదు. అది సముచితం కాదు. ఇప్పుడు కూడా మనవి చేస్తున్నాను. తీర్మానాలు ఒకటికి రెండు ఆల్టర్నేటివ్స్ కూడా డ్రాఫ్ట్ చేసి పెట్టుకుని రెడీగా ఉన్నాయి. మీరు టీ బ్రేక్‌లో నలుగురుని పిలిచి ఒ.కె మీరు ఈ తీర్మానం పూర్తి చేయండి అంటే మేము ఇమీడియట్‌గా లోపలకు వచ్చి తీర్మానం చేస్తాము. దాని తరువాత మిగిలిన బిజినెస్ చేస్తాము. In the meantime question hour నిన్న అనుకున్న ప్రకారంగా పూర్తి చేసుకుని టీ బ్రేక్ లో మీరు తీర్మానం చూసి మీరు సాటిస్‌ఫై అయితే O.K. లేదా ఏమైనా మార్పులు ఉంటే మాట్లాడండి. అలాగే నడుచుకుంటాము అనే మాటకు సిద్ధంగా ఉన్నాము అనే మాట తమకు మరొకసారి పునరుద్ఘాటిస్తున్నాను. దానిలో జనార్థన్ రెడ్డి గారు కానీ ఇంకొకరు కానీ ఈ మాత్రం రాయలేరా అంటే సర్ రూల్ పొజిషన్ చూచి ఒక డ్రాఫ్ట్ రిజల్యూషన్ దీనిలో ఎన్‌క్లోజ్ చేస్తున్నాను అని స్పీకర్ గారికి నోటీసు ఇవ్వడం సముచితం కాదు నాకు తెలిసినంతవరకు. మేము ఫైనల్ డ్రాఫ్ట్ తయారు చేసిన తరువాత స్పీకర్ గారికి ప్రాపర్ ఫారమ్‌లో నోటీసు ఇవ్వాలి. అది అజెండాలో వస్తుంది. ఒకవేళ అజెండాలో లేకపోయినా with the permission of the Chair మనం ఎన్నోసార్లు తీర్మానాలు మూవ్ చేసుకున్నాము. ఈ తీర్మానానికి ఉన్న విశిష్టత ఏమంటే ఏకగ్రీవంగా అంతా కలసి చేసిన ఆలోచన అనే సందేశం వెళితే కేంద్ర ప్రభుత్వానికి కూడా బలీయంగా ఉంటుంది. బలంగా ఉంటుంది. మన సమస్యకు పరిష్కారం లభ్యం అవుతుంది ఉపాధి కోల్పోతున్నాము అని భయపడేవారి ఉపాధికి దెబ్బ తగలకుండా ఉంటుంది అనే ఆలోచన తప్ప దీనిలో వేరే ఆలోచన లేదు. దయచేసి ఇప్పటికైనా అందరం కలసి చేద్దాము. Please co-operate. Let us proceed with the business.

శ్రీ నాయని నర్సింహా రెడ్డి:- మీరు మా ఫ్లోర్ లీడర్ల ఒపీనియన్ తీసుకోండి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్(మేడ్చల్) :- నిన్న తమరు చూశారు అధ్యక్షా. బి.ఏ.సి లో ఫస్ట్ అందరమూ ఎవరి అజెండా వారు ఏ విధంగా ఉంటుంది అని ఫస్ట్ చెప్పినప్పుడు ఫస్ట్ మేము చెప్పింది కూడా 12 లక్షల మంది బీడీ కార్మికుల ఉపాధి సమస్య ఉంది ఇమీడియట్‌గా మేము దాని పైన మూవ్ చేయదలచుకున్నాము, మేము నోటీసు ఇవ్వదలచుకున్నాము అని చెప్పాము. మేము చెప్పిన తరువాత మిగతా పార్టీలు టి. ఆర్. ఎస్ కానీ మిగతా అన్ని పార్టీలు కూడా చెప్పాయి. అందరూ అన్న తరువాత ప్రభుత్వం అఫిషియల్‌గా మేము కూడా మూవ్ చేస్తాము. అందరమూ కలసి యునానిమస్‌గా చేద్దాము అని అక్కడ చెప్పిన మాట వాస్తవం. నిన్న సాయంత్రం 4.30 గంటలకు బి. ఏ. సి జరిగింది. మార్నింగ్ వచ్చేసరికి ఇక్కడ చూస్తే అజెండాలొ ఈ విషయం లేదు. నోటీసు ఇచ్చిన తరువాత ఆజెండాలో ఇన్‌క్లూడ్ అవుతుంది అని మినిస్టర్ గారు చెబుతున్నారు. నిజంగా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సాయంత్రం 4.30 తరువాత ఉన్న నలుగురు మెంబర్లకు ఒక డ్రాఫ్ట్ చూపించడానికి ఇది అంత పెద్ద సమస్యనా అధ్యక్షా? తరువాత మా అనుమానం ఏమంటే ఇంతకు ముందు

కూడా మేము చూశాము. ఈ పది రోజుల సమయంలో ఏదో ఒక సమయంలో చేయవచ్చు అన్న అభిప్రాయం ప్రభుత్వానికి ఉంది అన్న అభిప్రాయంలో మేము ఉన్నాము. కాబట్టి మేము అడిగింది మీరు చేయదలచుకుంటే ఆ డ్రాఫ్ట్‌ను చూపించడానికి ఇంత సమయం కావాలా? దీని పైన అయిదు నిముషాలు మా అభిప్రాయం తీసుకోండి. మీ రు ఏ విధంగా చేస్తున్నారో చెప్పండి.

మిస్టర్ స్పీకర్:- దేవేందర్ గౌడ్ గారు నిన్న నిర్ణయం ఏమి చేశారంటే after question-hour we will take up the resolution. After Question-Hour the resolution will be moved.

SRI T. DEVENDAR GOUD: We insist. This is the most important thing.

అందులో నిన్న జరిగిన ఎలక్షన్స్‌లో కానీ అన్ని రాజకీయ పార్టీలు చూశాయి. మేము ఉద్యమం ముందు నుంచీ నడిపించాము. మేము ప్రకటన కూడా చేశాము. ఖచ్చితంగా అసెంబ్లీ ఓపెనింగ్ రోజుకి తీర్మానం పెడతాము అని అన్నాము. మేము ఆల్‌రెడీ దీని పైన గట్టిగా ప్రశ్నిస్తాము అని చెప్పాము.

MR. SPEAKER: There is no second opinion on this. You want resolution. You made your point.

డా. జి. విజయరామారావు (స్టేషన్ ఘనపూర్):- స్పీకర్ సర్ ఈ శాసన సభలో అనేక సందర్భాలలో ప్రభుత్వ పక్షాన అనేక సమస్యలను ఏకగ్రీవంగా తీర్మానాలు చేసిన సందర్భంగా డ్రాఫ్ట్ రిజల్యూషన్‌ను ----

మిస్టర్ స్పీకర్: విజయరామా రావు గారూ do you differ from that?

(అంతరాయం)

one minute. Just listen me. ఒక్క నిముషం తప్పని సరిగా వినండి. ఇప్పుడు రోశయ్య గారు ప్రభుత్వ ఒపీనియన్ చెప్పారు. నిన్న బి.ఏ.సిలో ఏమి జరిగిందో చెప్పారు. అది కూడా వివరించారు. వారు చెప్పిన దానికి ఏమైనా వ్యత్యాసం ఉంటే చెప్పండి. Let us not get into the subject.

డా. జి. విజయరామారావు:- గతంలో అందరమూ కలసి రిజల్యూషన్ చేసిన సందర్భంలో ప్రతిపక్షాలను, ఫ్లోర్ లీడర్స్‌ను సంప్రదించిన సందర్భాలు చాలా తక్కువ.

మిస్టర్ స్పీకర్:- ఈ ఇస్యూ సీరియస్‌నెస్‌ను బట్టి అందరితో మాట్లాడతాము అన్నారు.

ఉ. 10.50

మిస్టర్ స్పీకర్: ఈ ఇష్యూ సీరియస్‌నెస్‌ని బట్టి అందరూ మాట్లాడతామని అన్నారు.

డా.జి. విజయరామారావు: నిన్న బి.ఎ.సిలో అందరూ ఒక నిర్ణయానికి వచ్చినా ఎజెండాలో కనిపించకపోవడం వల్ల మాకు అనుమానాలు రేకెత్తుతున్నాయి. ప్రభుత్వ చిత్తశుద్ధిని శంకించవలసిన అవసరం ఉంది. ఎందుకంటే ఎజెండాలో లేదు. గతంలో .....

MR. SPEAKER: Anyway we will take it up. ఇప్పుడు టేకప్ చేస్తామని అన్నారు. You made your point now. We will take it up అన్నారు. ఇక టెక్నికాలిటీస్ వద్దులే. అందరికీ తీర్మానం కావాలి. తీర్మానం అవుతుంది. We will move the resolution today itself. You made your point clear. దయచేసి కూర్చోండి. Kindly co-operate with the Chair. చాలా ఇంపార్టెంట్ ఇష్యూ ఇది. We will take it up.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, రోశయ్య గారు చెప్పినవి వాస్తవాలే. మన కమిటీ సమావేశం తరువాత ఈ పేపర్ తయారయ్యింది. ఫస్ట్ ఫ్యూ లైన్స్ వరకు యునానిమిటీ వచ్చిందనేది కాదు. Damage caused by the recent floods, డ్రౌట్ సిచ్యుయేషన్ డిస్కషన్‌కి అన్నారు. అంతకు ముందు Resolution will be moved by the Hon'ble Chief Minister అని చెప్పి చిత్తు వద్దులు రెండు పంపించి ఉంటే ఎట్టి పరిస్థితులలో ఇది పెట్టేవారము కాదు.

మిస్టర్ స్పీకర్: మీరు లేవనెత్తిన ఇష్యూను క్లారిఫై చెయ్యాలి. నాకు నోటీసు రాలేదు. నోటీసు ఎందుకు రాలేదో మినిస్టర్ గారు చెప్పారు కదా. How can that be included?

శ్రీ నోముల నర్సింహయ్య: సార్ యునానిమిటీ అవసరం సార్. పార్లమెంట్‌కు సంబంధించి కూడా we are ready to support it. కొన్ని లక్షల మంది బీడి కార్మికులు అల్లాడుతూ, ఆందోళన పడుతున్నటువంటి సమస్య. ఎజెండాలో ఒక్క మాట ఉండి ఉంటే బాగుండేది. సరే with the consultation of the floor leaders అని ఉంటే మేము అనుకునే వాళ్లం కాదు.

MR. SPEAKER: You are all senior Members మళ్లీ ఎజెండాలో లేదు అంటే ఎట్లా?

శ్రీ నోముల నర్సింహయ్య: క్వశ్చన్ అవర్ తరువాత దీనిని తీసుకుందాం అంటే ..... మీకు తెలియనిది కాదు. క్వశ్చన్ అవర్ తరువాత అంటే దానికుండే స్పిరిట్ కొంత పలచబడడానికి వీలుంది. రెండే నిముషాలు సార్. ముఖ్యమంత్రి గారిచే మూవ్ చేయించిన తరువాత క్వశ్చన్ అవర్ చేయించండి.

శ్రీ చాడా వెంకట రెడ్డి (ఇందుర్తి): అధ్యక్షా, నిన్న బి.ఎ.సిలో పుర్రె గుర్తుకు సంబంధించి చర్చకు వచ్చినప్పుడు అందరం కోరడం జరిగింది, ప్రభుత్వం కూడా ముందుకు వచ్చింది. ప్రభుత్వం వైపు నుండి పత్రికలలో ప్రకటించారు. మేము తప్పనిసరిగా మూవ్ చేస్తామని చెప్పారు. అందువల్లనే మేము అడ్జర్న్‌మెంట్‌మోషన్ ఇవ్వలేదు. ప్రభుత్వం మీద బాధ్యత ఉందని మేము అభిప్రాయపడుతున్నాము. అందువల్ల తప్పనిసరిగా ఈ రిజల్యూషన్ కాపీని అందరికీ చూపించి, రిజల్యూషన్‌ని మూవ్ చెయ్యాలని మనవిచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: నేను ముందు నుండి ఇదే చెబుతున్నాను. గవర్నమెంట్ కూడా చెబుతుంది అదే. మీ అందరికీ చూపించిన తరువాత మూవ్ చేస్తారు. అందుకే నాకు నోటీసు ఇవ్వలేదు. నోటీసు ఇవ్వలేదు కాబట్టి అజెండాలో రాలేదు. ఇది చాలా క్లియర్‌గా ఉంది. దీంట్లో కన్‌ఫ్యూజన్ ఎందుకు? It is so clear.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, మా చిత్తశుద్ధి మీద సందేహాలు ఉండడం కరక్టే. రెండున్నర ఏళ్లు అయ్యింది. ఇంకొక రెండున్నరేళ్లు కూడా అట్లాగే సందేహంగా ఉండమనండి, దానికి ఎవరూ ఏమి చెయ్యలేరు. ఒక్కటి మాత్రం గుర్తుపెట్టుకోమనండి. మాటకు కట్టుబడి ఉంటామా లేదా అనేది చూడమనండి. ఆ మాత్రం కూడా ఓపిక లేకుండా ఉంటే జనం ఏమనుకుంటారో దయచేసి ఆలోచించమనండి. మేము మూవ్ చెయ్యకపోతే మమ్మల్నే ఛీ కొడతారు. ఆన్ రికార్డ్ చెబుతున్నాను. అందరూ అడిగారు తీర్మానం గురించి. అందరూ అడిగిన దానికంటే ముందు ప్రభుత్వం కూడా మేమే తీర్మానం పెడుతున్నాం అని చెప్పారు, కలిపి అందరిదీ ఒకటే అభిప్రాయమని చెబుతున్నాము. నేను మిత్రులకి ఒకసారి రిమైండ్ చేస్తున్నాను. నిన్న మీ ఛేంబర్స్‌లో జరిగిన బి.ఎ.సిలో స్పష్టంగా చెప్పారు. తీర్మానాన్ని నలుగురు చూచి ఆమోదించిన తరువాత టేకప్ చేద్దామని చెప్పారు. దీంట్లో ఎటువంటి ambiguity లేదు. అజెండా చూచి, అజెండాలో లేదు కాబట్టి గవర్నమెంట్ మాట తప్పుతుందని అనుకుంటున్నారు. దాంట్లో ఎటువంటి సందేహం లేదు. క్వశ్చన్ అవర్ తరువాత టీ బ్రేక్ ఉంటుంది. టీ బ్రేక్‌లో అందరూ చూచిన తరువాతే చేద్దాము. అదే విధంగా ఇంకొకటి చెబుతున్నాను.

(తెలుగుదేశం పార్టీకి చెందిన డా.ఎన్. జనార్ధనరెడ్డిచే అంతరాయం)

మాకు చూపవలసిన అవసరం లేదంటే within 2 minutes ...

(అంతరాయం)

క్వశ్చన్ అవర్ అయిన తరువాత తీర్మానం చేసుకోవాలి. నోటీసు ఇవ్వడం వేరు. మాట ఎవరు తప్పుతున్నారో ఆలోచించమనండి. క్వశ్చన్ అవర్ అయిన తరువాత తీర్మానం చేద్దామని స్పీకర్ గారు పదే పదే చెప్పారు.

(తెలుగుదేశం పార్టీకి చెందిన డా.ఎన్. జనార్ధనరెడ్డిచే తిరిగి అంతరాయం)

మిస్టర్ స్పీకర్: జనార్దన్‌రెడ్డి గారు కూర్చోండి. I have to decide on that.

శ్రీ కె. రోశయ్య: మేము చూడవలసిన అవసరం లేదు, మీరు మూవ్ చెయ్యండి అంటే రెండు నిమిషాలలో పంపిస్తాను. దానికి మీరు అందరూ అంగీకరిస్తే !

నిన్న ఒప్పుకున్న మాట ప్రకారం క్వశ్చన్ అవర్ అయిన తరువాత ..... మేము కూడా మాట తప్పుతున్నామని వారు అంటున్నారు. మాట తప్పకుండా, చెడ్డ పేరు తెచ్చుకోకుండా కాపాడుకుందాము. నోటీసు ఇవ్వడం రెండు నిమిషాలలో ఇస్తాము. కాని క్వశ్చన్ అవర్ అయిన తరువాత తీర్మానం చేసుకుందాం, దానికి అంగీకరించండి.

MR. SPEAKER: What we will do? As agreed by all of us ఈ ఇష్యూ చాలా ఇంపార్టెంట్. దీంట్లో రెండవ ఒపీనియన్ లేదు. గవర్నమెంట్ రిజల్యూషన్ కాపీ ఇస్తామని అన్నారు. You can go through it. They will forward it to me and I will forward it to you. We will go to the Question-Hour now. After Question-Hour we will take up the Resolution. Now the matter is clear.

(Interruptions)

Some support should be there from some quarter. Question no .6471

(Interruptions)

I will get copy of that. Immediately after the Question-Hour we will take it up.

మిస్టర్ స్పీకర్: రాములు గారు నాకు తెలుసు మీ నియోజకవర్గంలో చాలా మంది బీడి కార్మికులు ఉన్నారు. దీనిపై మీరు మాట్లాడాలి. తీర్మానం మూవ్ అయిన తరువాత మీరు మాట్లాడండి. ఇప్పుడు నేను అందుకు అవకాశం ఇవ్వలేదు. ఏ ఒక్క క్వార్టర్ నుండి అయినా నాకు సపోర్ట్ కావాలి అన్నప్పుడు మీరు, ఒవైసి గారు నాకు సపోర్ట్ చేశారు. When the resolution is moved you please get on to it.

ఉ.11.00

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు

ప్రశ్న నెం. 1 (6471)

శ్రీ డి. శ్రీధర్‌బాబు (మంథని) – గౌరవనీయులైన మార్కెటింగ్ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ. రైతులు, వ్యవసాయ ఉత్పత్తిదారులు తమ ఉత్పత్తికి గిట్టుబాటు ధరను పొందడంలో వారికి సహాయపడడం కోసం ఆంధ్రప్రదేశ్ మార్క్‌ఫెడ్ ఒక క్రొత్త వ్యూహాన్ని రూపొందించిన విషయం వాస్తవమేనా,

ఆ. అయితే, ఆ వివరాలేమిటి,

ఇ. దేవాలయాలు, సాంఘిక సంక్షేమ హాస్టల్స్‌కు మార్క్‌ఫెడ్ తన డోర్ డెలివరి కార్యకలాపాలను విస్తరింప చేయడానికి ఉద్దేశిస్తున్న మాట కూడా వాస్తవమేనా?

**మార్కెటింగ్ శాఖ మంత్రి (శ్రీ బొత్సా సత్యనారాయణ)**

అ. అవునండి.

ఆ. 2005-06 ఖరీఫ్, రబీ సీజన్‌లలో మొక్కజొన్న మార్కెటు ధరలు కనీస మద్దతు ధర నిర్వహణల కంటే తక్కువగా పడిపోయినప్పుడు, మహిళల స్వయం సహాయక బృందాలు, డి.సి.ఎంలు, పి.ఎ.సిలు, ఇందిరా క్రాంతి పథకం ప్రాథమిక స్థాయి గ్రామ సంస్థల ప్రమేయంతో ఒక కొత్త వ్యూహం, వినూత్న పద్ధతిగా దేశంలో ప్రథమంగా ఆంధ్రప్రదేశ్ మార్క్‌ఫెడ్ మొక్కజొన్న, ఇతర పప్పుధాన్యాల సేకరణలో వికేంద్రీకరణ యంత్రాంగాన్ని ప్రవేశపెట్టింది. రైతుల రవాణా వ్యయాన్ని, నిరీక్షణను తగ్గించడానికి, దళారుల దోపిడి నుండి వారిని రక్షించడానికి వీలుగా రైతుల ఇంటి ముంగిటే మార్క్‌ఫెడ్ సేకరణచేస్తున్నది. గ్రామ స్థాయిలో ఐకెపి గ్రూపుల ప్రమేయం వల్ల 9 లక్షల పని దినాల గ్రామీణ ఉపాధిని పెంపొందించడంతోపాటు రు. 100 కోట్ల నుండి 150 కోట్ల మేరకు మన రాష్ట్ర రైతులకు అదనపు ఆదాయాన్ని పొందడానికి ఇది సదుపాయాన్ని కల్పిస్తుంది. ఐకెపి స్వయం సహాయక బృందాలు కూడా వారి సర్వీసు ఛార్జీలుగా రు. 180 కోట్ల (1శాతం మార్జిన్) మొత్తాన్ని ఆర్జిస్తున్నాయి. అదే విధంగా రాష్ట్రంలోని రైతులకు, సహాయం చేయాలనే అంతిమ ఉద్దేశ్యంతో పిఎసిలు, డిసిఎంలు, రిటెయిల్ ఏజెన్సీలతో పాటు ఎఎంసిలు, స్వయం సహాయక బృందాలైన గ్రామ సంస్థల ద్వారా రైతులకు యూరియా, కాంప్లెక్స్ ఎరువులు వంటి వ్యవసాయ అవసరాల సరఫరాను ఈ సంవత్సరం నుండి

చేపట్టడమయింది. వికేంద్రీకరణ పంపిణీ కారణంగా మార్క్‌ఫెడ్ రైతుల ఇంటి ముంగిటనే ఎం.ఆర్.పి రేట్ల కంటే తక్కువ రేట్లలో ఎరువులను సరఫరా చేసే సామర్థ్యంతో ఉన్నది.

ఇ. అవునండీ. ఉత్పత్తిదారు, వినియోగదారుల మధ్య అంతరాన్ని పూడ్చడానికి మార్క్‌ఫెడ్ 1976 సంవత్సరంలో డోర్ డెలివరి సేవ (డిడిఎస్ ) యూనిట్ ను ఏర్పాటు చేసింది. ఈ యూనిట్ ద్వారా వివిధ పప్పు ధాన్యాలు, ఇతర వినియోగ వస్తువులను సేకరించి చౌక ధరలలో వినియోగదారునికి సరఫరా చేయడమవుతున్నది. వాణిజ్య కార్యకలాపాల క్రింద సేకరించిన ఎండు మిరపకాయలను తన సొంత " విజయ " బ్రాండు పేరు మీద కారం పొడిగా ప్రాసెస్సు చేసి రైతు బ జార్లు, గృహమిత్ర, సిఎంఇపై గ్రూపుల ద్వారా పంపిణీ చేయడమవుతున్నది. మార్క్‌ఫెడ్ టెండర్లలో పాల్గొంటూ, ఆంధ్రప్రదేశ్‌లోని దేవాలయాలు, ఐసిడిఎస్, సాంఘిక సంక్షేమ హాస్టళ్లకు వివిధ సరుకులను సరఫరా చేస్తున్నది.

శ్రీ డి. శ్రీధర్‌బాబు : అధ్యక్షా, రైతుల శ్రమ బూడిదపాలు కాకూడదని, వారు పండించిన పంటకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, రైతుల సంక్షేమం కొరకు ఆలోచించే ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలోని ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా మార్కెటింగ్ వ్యవవస్థను మెరుగుపరిచే విధంగా మార్క్‌ఫెడ్‌ను తీర్చిదిద్దుతోంది. అందులో భాగంగా గ్రామాల్లో ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్న నేపథ్యంలో, వ్యవసాయోత్పత్తులకు పూర్తి స్థాయిలో గిట్టుబాటు ధరలు కల్పించే ఉద్దేశ్యంతో రైతులకు వ్యవసాయ అవసరాల్ని అందించి, ఉత్పత్తుల కొనుగోలును వాణిజ్యపరంగా లావాదేవీలు నిర్వహించే లక్ష్యంగా పెట్టుకుని మార్క్‌ఫెడ్‌ను భవిష్యత్తులో ఏ విధంగా మెరుగుపరుస్తారో చెప్పవలసిందిగా గౌ.మంత్రివర్యుల్ని అడుగుతున్నాను. మరి ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం ఏ వ్యవసాయోత్పత్తులకయితే మద్ధతు ధర ప్రకటిస్తుందో వాటినే మార్క్‌ఫెడ్ కొనుగోలు చేస్తోంది. వాటితోపాటు, ఇకనుండి నిత్యావసర వస్తువులను కూడా కొనుగోలు చేస్తామని చెప్పడం చాలా శుభసూచకం. అదే విధంగా దేవాలయాలకు, సాంఘిక సంక్షేమ హాస్టళ్లకు కూడా డోర్ డెలివరీ సిస్టమ్ పద్ధతిలో కందులు, పెసలు, మినుములు అందించే విధంగా ఏదైనా కార్యక్రమం తీసుకుంటారా అని గౌ.మంత్రివర్యుల్ని అడుగుతున్నాను.

రైతులు పండించే వ్యవసాయోత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించే బృహత్తర ప్రణాళికల్ని మార్కెటింగ్ శాఖ రూపొందించిందని నేను పత్రికల్లో చూడటం జరిగింది. ఈ ప్రతిపాదనలు ఇప్పుడు ఎంతవరకు వచ్చాయి? ఈ ప్రతిపాదనల వల్ల రైతులకు ఎటువంటి ప్రయోజనం కల్గుతుందో కూడా చెప్పవలసిందిగా గౌ.మంత్రివర్యుల్ని అడుగుతున్నాను.

MR.SPEAKER: Now it is 11 o' clock. Only single supplementaries.

శ్రీ ఇ.దయాకరరావు (వర్ధన్నపేట) : సార్, ఇది మొదటి ప్రశ్న. కాబట్టి సప్లిమెంటరీస్‌కు మాకు కూడా అవకాశం ఇవ్వండి. ఈ క్వశ్చన్ ఇంపార్టెంట్ క్వశ్చన్.

మిస్టర్ స్పీకర్ : అన్నీ ఇంపార్టెంటే. అందుకే నేను మొదటి నుంచి చెపుతున్నాను. What can I do? I have been cautioning you from the beginning.

శ్రీ ఇ. దయాకరరావు : ఫస్ట్ క్వశ్చన్‌కే అట్లా అంటే ఎట్లా సార్?

మిస్టర్ స్పీకర్ : ఫస్ట్ క్వశ్చన్ అయినా, లాస్ట్ క్వశ్చన్ అయినా what can I do? Or you come in a different form. మొదటి నుండి నేను చెపుతున్నాను. ఎస్ ....మినిస్టర్‌గారూ ...

శ్రీ బొత్సా సత్యనారాయణ : అధ్యక్షా, గౌ.సభ్యులు శ్రీధర్‌గారు అడిగిన దానికి నేను నా సమాధానంలోనే చెప్పడం జరిగింది.....

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యుల నుండి అంతరాయం )

MR.SPEAKER: First hour is Question Hour. Only single supplementary now.

శ్రీ బొత్సా సత్యనారాయణ : అధ్యక్షా, రైతుల ముంగిటకే మార్కెటింగ్ వ్యవస్థను తీసుకుని వెళ్లాలనే ఉద్దేశ్యంతో దేశంలోనే ప్రప్రథమంగా గత సంవత్సరం మనం మొక్కజొన్నను రైతుల నుండి సేకరించడం జరిగింది. అలాగే ఈ సంవత్సరం ధాన్యాన్ని కూడా సేకరించడానికి ప్రతిపాదనలు తయారుచేశాము. ఇప్పటికే దానికి సంబంధించి కేంద్రాల్ని ప్రారంభించడం జరిగింది. అయితే మొక్కజొన్నకు సంబంధించి మనం ఇస్తున్న ఎం.ఎస్.పి. కంటే, బయట మార్కెట్‌లో ఎక్కువుగా ఇస్తున్నారు కాబట్టి,...........

(ఈ దశలో శ్రీ ఇ.దయాకర్‌రావు, శ్రీ దేవినేని వెంకట రమణ, శ్రీ డి. నరేంద్రకుమార్ తదితరుల నుండి తీవ్ర అంతరాయం )

మిస్టర్ స్పీకర్: వారిని చెప్పనీయండి. It is not at all proper. Kindly take your seats. ఎస్...మినిస్టర్‌గారు కంప్లీట్ చేయండి.

శ్రీ బొత్సా సత్యనారాయణ : ఇంకా ఏదయితే వారు చెప్పారో దాని గురించి ....వినియోగదారుల ప్రయోజనాల్ని దృష్టిలో పెట్టుకుని మార్కెటింగ్ సౌకర్యాలు మెరుగుపర్చాలని ఆలోచిస్తున్నాము. దేవాలయాలకు, సాంఘిక సంక్షేమ హాస్టళ్లకు సరఫరా చేసే నిమిత్తం వారు టెండర్లో కూడా .........

(తిరిగి తెలుగుదేశం పార్టీకి చెందిన వారి నుండి అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : వారు రిప్లయ్ ఇస్తున్నారు.

శ్రీ బొత్సా సత్యనారాయణ : .......అవకాశం కల్పించి, నిత్యావసర వస్తువుల్ని సప్లయ్ చేయడం జరుగుతోంది.

(అంతరాయం )

MR. SPEAKER: After Question Hour only single supplementaries. It is a well-established practice.

శ్రీ బొత్సా సత్యనారాయణ : అధ్యక్షా, ఈ ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల మార్కెఫెడ్ ఈనాడు నష్టాల బాట నుండి లాభాల బాటలోకి వచ్చిందని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : ఎస్ ......శ్రీధర్‌బాబు .

శ్రీ డి. శ్రీధర్‌బాబు : అధ్యక్షా, నేను గౌ.మంత్రివర్యుల్ని కోరుతున్నాను.....

(అంతరాయం )

MR. SPEAKER: He is entitled to raise a supplementary. How can you stop him?

శ్రీ డి. శ్రీధర్‌బాబు : సార్, ఈనాడు స్వయంశక్తి గ్రూపులు, మహిళా పొదుపు సంఘాలు....

(శ్రీ ఇ.దయాకరరావు నుండి తీవ్ర అంతరాయం కొనసాగింపు )

MR.SPEAKER: Kindly go back to your seat. He is asking his supplementary.

శ్రీ డి. శ్రీధర్‌బాబు : అధ్యక్షా, ఈనాడు స్వయం శక్తి గ్రూపులు, మహిళా గ్రూపులు పరంగా మొక్కజొన్న కేంద్రాలను ఏర్పాటు చేసి......

(అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : వన్ మినిట్ శ్రీధర్. దయాకర్‌రావుగారూ, వారిని అడగనీయండి. వారు అడుగుతున్నప్పుడు మీరు మధ్యలో రావడం it is not good. This House has to run. First Hour is for Question Hour only. He is entitled to ask. This is his question.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం కొనసాగింపు )

శ్రీ డి. శ్రీధర్‌బాబు : మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల గురించి చెప్పారు. వారికి తెలుసు, గత సంవత్సరం నేను ఉదాహరణకు చెపుతాను, కరీంనగర్ జిల్లాలో ..........

(అంతరాయం )

MR.SPEAKER: You cannot intimidate like this. Go back to your seats.

శ్రీ డి. శ్రీధర్‌బాబు : మొక్కజొన్న కేంద్రాలు చాలా విజయవంతంగా నడుస్తున్నాయి. అయితే ఈ సందర్భంగా రాష్ట్రప్రభుత్వాన్ని అడుగుతున్నాను ......

(ఈ దశలో శ్రీ ఇ.దయాకరరావు వెల్ దగ్గర నిలబడి అంతరాయం కల్పించసాగారు)

మిస్టర్ స్పీకర్ : మీరు దయచేసి మీ సీట్లో కూర్చొండి. It is not a good practice.

శ్రీ ఇ.దయాకర్‌రావు : ఎట్లా సార్? మాకు అవకాశం ఇవ్వరా?

మిస్టర్ స్పీకర్ : మొదటి అరగంట పోయింది. ఆ తరువాత క్వశ్చన్ అవర్ స్టార్ట్ అయింది. ఇప్పుడు సభ్యులు సప్లిమెంటరీస్ అడుగుతున్నారు. అటువంటప్పుడు మధ్యలో మీరు ఎట్లా అడ్డు వస్తారు? మీరు

మాట్లాడుతున్నప్పుడు వేరే వాళ్లు అడ్డు తగిలితే ఎట్లా ఉంటుంది? అది వారి ప్రశ్న. ఆయన అడుగుతున్నారు. వారు అడుగవద్దా? He has a right to raise his supplementary. ఆయన ప్రశ్న ఇది.

శ్రీ ఇ. దయాకరరావు : సార్, మాకు మైక్ ఇవ్వరా? ఫస్ట్ క్వశ్చన్‌కు కూడా ఇవ్వరా?

మిస్టర్ స్పీకర్ : ఫస్ట్ క్వశ్చన్ అని, లాస్ట్ క్వశ్చన్ అని ఉండదు. కొన్ని రూల్స్ ఉంటాయి. Kindly advise him on the conventions and rules. ఎస్ ...శ్రీధర్‌బాబు ..

శ్రీ డి. శ్రీధర్‌బాబు : సార్, దయచేసి గౌ.సభ్యులు ప్రశ్న యొక్క ఇంపార్టెన్స్‌ను గుర్తించాలి. ఇది నా ప్రశ్న. కాబట్టి నాకు ఉన్న సందేహాల్ని నివృత్తి చేసుకోవాలని, మార్కెటింగ్ వ్యవస్థను ఏ విధంగా పటిష్టం చేస్తున్నారో తెలుసుకోవాలని అడుగుతుంటే, మాట్లాడనీయకుండా చేస్తే ఎట్లా?

కరీంనగర్ జిల్లాకు సంబంధించి స్వయం శక్తి గ్రూపులు, సెల్ఫ్ హెల్ప్ గ్రూపులు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్ని సమర్థవంతంగా, విజయవంతంగా నిర్వహిస్తున్నారు. అప్పుడు ఉన్న కలెక్టరుకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు కూడా రావడం జరిగింది. వారిని వాషింగ్‌టన్‌కు పిలిపించి, ఏ విధంగా మార్కెటింగ్ చేస్తున్నారు, ఏ విధంగా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్ని నిర్వహిస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. ఆ విధంగా విజయవంతంగా చేస్తున్న కార్యక్రమం ఇది. అయితే ఇప్పుడు గౌ.మంత్రిగారిని అడిగేది--బి.కాంపొనెంట్‌ను కూడా షార్ట్ టర్మ్ అగ్రికల్చర్ క్రెడిట్‌లో ప్రవేశపెడితే చాలా వరకు పేద రైతులకు ఉపయోగపడే విధంగా ఉంటుంది. ఎందుకంటే ఫెర్టిలైజర్స్ కాంపొనెంట్ .......

(తిరిగి తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

MR. SPEAKER: This is not proper. I am telling you. You are stopping a member from putting his question. This is not good. ఆయన పేరు ఉంది. ఆయన ప్రశ్నకు సంబంధించి అడుగుతున్నారు. I am only cautioning you Narendra Kumar Garu. Please go back to your seat. The honourable member is well within his right. You cannot stop him like this. You have to understand it. There are certain procedures and practices.

శ్రీ డి. శ్రీధర్ బాబు : సార్, హౌజ్ ఆర్డర్‌లో లేదు. మేము అడుగుతున్న ప్రశ్నలు మంత్రిగారికి కూడా వినపడటం లేదు. Please keep the House in order.

(Interruptions)

MR.SPEAKER: It is not a good parliamentary practice at all. Kindly advise him.

శ్రీ డి. శ్రీధర్‌బాబు : అధ్యక్షా, బి-కాంపొనెంట్ గురించి కూడా ఆలోచన చేయమని గౌ.మంత్రిగారిని కోరుతున్నాను. బి-కాంపొనెంట్‌ను అగ్రికల్చర్ క్రెడిట్‌లో ఇంటర్‌డ్యూస్ చేస్తే పేద రైతులకు నిజంగా డోర్ డెలివరీ సిస్టమ్ పరంగా ఉపయోగపడుతుంది.

ఉ.11.10

అదే విధంగా దీని వల్ల కూడా ప్రైమరీ అగ్రికల్చర్ కోఆపరేటివ్ సొసైటీస్ గాని, డి.సి.ఎం.ఎస్. గాని, సింగిల్ విండో పరంగా గాని ఈనాడు ఫెర్టిలైజర్సు గాని, ఫార్మర్ ఇన్‌పుట్స్ గాని, అదే విధంగా వ్యవసాయ ఉత్పత్తులు గాని సేకరణ చేస్తే బాగుంటుందని మంత్రి గారిని కోరుతున్నాను. అలాగే, బి-కాంపొనెంట్ విషయం కూడా ప్రత్యేకమైన విషయం. ప్రత్యేకంగా ఒక బృహత్తరమైన ప్రణాళికా పరంగా వ్యవసాయాన్ని తీసుకునే క్రమంలో గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. మన రాష్ట్రానికి సంబంధించి, మార్క్‌ఫెడ్ పరంగా మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్‌ను ఏర్పాటు చేస్తే, రైతుల ఉత్పత్తులకు ఎప్పుడైనా ఇబ్బంది కలిగినపుడు ఈ మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్ ద్వారా వాటిని పరిష్కారం చేయడానికి మార్క్‌ఫెడ్ ద్వారా ఒక ఎమౌంటును కేటాయించితే బాగుంటుందని మనవి చేస్తున్నాను. రైతులు ఒక్కొక్కసారి చాలా ఇబ్బందులు పడుతున్నారు. పాలసీ నిర్ణయం చేయడానికి సమయం పడుతుంది కాబట్టి, మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్ పద్ధతిని అమలు చేయాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ బొత్స సత్యనారాయణ : అధ్యక్షా, గౌరవ సభ్యులు మార్కెట్ ఇంటర్వెన్షన్ గురించి అడిగేరు. చాలా సందర్భాలలో రైతులు పండించిన ఉత్పత్తులకు గిట్టుబాటు ధర రాకపోతే, మార్కెట్‌లో సరసమైన ధర రాకపోతే పలు సందర్భాలలో ప్రభుత్వం కలగజేసుకుని వారికి మంచి ధర ఇప్పించడం జరుగుతోంది. ఆ కార్యక్రమం చేస్తున్నాము. అలాగే ఎం.ఎస్.పి. రేటు ఇస్తున్నది సరిపోకపోతే రాష్ట్ర ప్రభుత్వం పప్పుదినుసులు, పల్సెస్ విషయంలో రూ.340 కందిపప్పుకు ఇన్సెంటివ్ ఇచ్చి మార్కెట్‌లో సహకరించడం జరుగుతోంది. అంతేకాకుండా, ఈ రోజు ఉల్లిపాయల విషయంలో కృష్ణాపురం ఉల్లిపాయలని కడప, అనంతపురం జిల్లాల నుంచి వచ్చే వాటికి డిమాండు లేకపోవడం వల్ల మార్కెట్‌లో సరైన ధర లేకపోవడంతో క్వింటాల్‌కు రూ.500 నుంచి రూ.600 పడిపోయింది. అందువల్ల దానికి సహకరించి, ఎక్స్‌పోర్టు చేయడం జరుగుతోంది.

(Interruptions from T.D.P. members)

MR.SPEAKER: Please go back to your seats. Narendra Kumar Garu, please go back to your seat and listen. Can't you listen to him? I am asking you to sit in the place allotted to you.

శ్రీ బొత్స సత్యనారాయణ : కందిపప్పు వినియోగదారులకు, సామాన్య ప్రజలకు గృహ వినియోగంగా ఎంతో అవసరం కాబట్టి దానిని సేకరించడం జరుగుతోంది. రూ.7400కు క్వింటాల్ సేకరించి ఫెయిర్ ప్రైస్ షాపుల ద్వారా వినియోగదారులకు అందించడానికి ఒక్కొక్క కే.జి.కి రూ.5 చొప్పున సబ్సిడీ ఇచ్చి పంపిణీ చేయడం జరుగుతోంది. దీనికి సంబంధించి రైతులకే కాక వినియోగదారులకు కూడా సరసమైన ధరకు దొరకాలనే ఉద్దేశ్యంతో ఉల్లిపాయల విషయంలో గత సంవత్సరం ఇబ్బంది పడినపుడు పై రాష్ట్రం నుంచి కొనుగోలు చేసి రూ.5.50 కి ఉల్లిపాయలను అమ్మించిన విషయం గౌరవ సభ్యులకు తెలుసు. రైతులకు గిట్టుబాటు ధర రానపుడు తప్పకుండా ప్రభుత్వం ఆలోచించి, అటు మార్క్‌ఫెడ్ నుంచి గాని, ఇటు ప్రభుత్వ ఏజెన్సీల నుంచి గాని మార్కెట్‌లో ఇంటర్వీన్ అయి, రైతుకు మంచి ధర ఇచ్చేలా ప్రయత్నిస్తున్నాము. అలాగే ఎరువుల గురించి, బి-కాంపొనెంట్, సొసైటీల గురించి చెప్పారు. వారు చెప్పిన దానిని పరిశీలన చేసి, సంబంధిత మంత్రి గారి ద్వారా సమాచారం తెలియజేస్తామని తెలియజేస్తున్నాను.

## సభా కార్యక్రమము

( ఈ దశలో తెలుగుదేశం పక్షానికి చెందిన గౌ. సభ్యులు శ్రీ ఇ. దయాకర రావు, శ్రీ డి. నరేంద్రకుమార్, శ్రీ డి. ఉమా మహేశ్వరరావు, శ్రీమతి ఎ. శ్రీదేవి స్పీకరు పోడియం వద్దకు వెళ్లి తమకు మాట్లాడే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.)

MR.SPEAKER: This is not proper Dayakar Rao Garu. I request the senior members to kindly advise him. ఇది మీ ప్రశ్న కాదు. మినిస్టరు గారూ, వన్ మినిట్. మీరు మీ సీట్లలోకి వెళ్లి కూర్చోండి.

( పోడియం వద్దకు వెళ్లిన గౌరవ సభ్యులు తిరిగి తమ తమ స్థానాలకు వెళ్లి నిలబడ్డారు)

MR.SPEAKER: First Hour is for Question Hour. After that it is meant for only single supplementaries. 8.30 a.m. to 9.30 a.m. is for Question Hour. Now it is 11.10. After 11.00 a.m. I made it very clear that there would be single supplementaries. Please don't argue with Chair. In case you feel that this subject is very important, ఇది చాలా ఇంపార్టెంట్ సబ్జెక్ట్ అనుకుంటే, even though you are not a signatory on this question, I cannot allow because it is single supplementary even if it is the property of the House. సింగిల్ సప్లిమెంటరీ అంటే అర్థం ఏమిటి? Only one member. I am making it very clear. I was going by the clock and made the announcement. When I am talking, please don't get into argument. How do I convince the House? దీనిపైన మాట్లాడాలనుకుంటే, మనం సింగిల్ సప్లిమెంటరీ కన్వెన్షన్ ఫాలో అవుతున్నాము. ఎందుకంటే ఎక్కువ ఎజెండా టేకప్ చేయడానికి. But in the due course if you feel something is very important and the subject is of paramount importance to you, I have already made it clear that I will try to accommodate in some other form where you can raise the issue. అంతే కాని, every question is important, but if you want to discuss very question beyond Question Hour, ఈ ఒక్క క్వశ్చన్‌కే ఒంటి గంట వరకూ నడుస్తుంది. మీరు సిగ్నేటరీ కాదు. We have to go by certain rules and conventions and finish agenda. I am not making any special rule and I am not coming up with any special procedure. I am only enlightening the House on the normal conventions, practices and traditions, which have to be continued. అందుకొరకు దయచేసి సహకరించండి. ఈ ప్రశ్న పైన ఏమైనా ప్రత్యేకంగా అడగాలని అనుకుంటే, on remunerative prices, you can come in different form.

డా. ఎన్. జనార్దన రెడ్డి (నాగర్‌కర్నూలు): అప్పుడు 11 గంటలకు 5 నిమిషాలు తక్కువ ఉంది సార్.

MR.SPEAKER: Don't try to intimidate the Chair. It is not proper, I am telling you. Kindly take your seats. Now I made the matter very clear. You meet me in my chamber. I will try to accommodate this in some form or other. When the question came up I said that it was only single supplementary. ఈ సబ్జెక్టు మీద మాట్లాడటానికి I am giving you scope. I am not closing it. మీరు నన్ను నా ఛాంబర్సులో కలవండి. You have to understand the rules. Minister Garu, have you completed?

SRI S.VIJAYA RAMA RAJU: Sir, I am on D.

DR. N.JANARDHAN REDDY: Sir, protest.

MR.SPEAKER: You are not even a signatory. Where is the question of protest? No more on this.
ఉ.11 .20

( తెలుగుదేశం పార్టీ గౌరవసభ్యులు డా . ఎన్ జనార్ధన రెడ్డి అభ్యంతరం తెలుపసాగారు )

మిస్టర్ స్పీకర్ : జనార్ధన రెడ్డిగారూ, ఇది క్వశ్చనవర్ . ఫస్ట్ క్వశ్చన్ టేకప్ చేస్తున్నాము . ఇది సింగిల్ సప్లిమెంటరీ సమయం అని చెప్పాను . మీరు వినాలి . Let me again reiterate and enlighten the Houe. The first hour of the House is the Question Hour. తరువాత... it will only be single supplementary. సింగిల్ సప్లిమెంటరీ అనే సంప్రదాయం ఎందుకు పెట్టాము ? ప్రతిరోజూ 10 ప్రశ్నలు లిస్టవుట్ చేస్తాము . ముఖ్యమైన 10 ప్రశ్నలు పూర్తి కావాలంటే, 9 . 30 తరువాత సింగిల్ సప్లిమెంటరీ అంటాము . 11. 00 గంటలకు క్వశ్చనవర్ మొదలు పెట్టాము . ఇప్పటికి 1 గంట అయింది . అందుకే సింగిల్ సప్లిమెంటరీ అంటున్నాము .

(Interruptions)

Janardhana Reddy garu, do not get into argument. దీంట్లో మీరు సిగ్నేటరీ కూడా కాదు . Inspite of that I had allowed you. దీని ఇంపార్టెన్స్ మీరు చెప్పారు . Then I have allowed you. దానిని బట్టి మీరు ప్రశ్నలు అడుగకుండానే దానిపై ప్రొటెస్ట్ చేయడం అనేది న్యాయం కాదు .

(Repeated Interruptions)

(Addressing Telugu Desam Party Members) You kindly meet me in my Chamber. Certainly, I will find a way out. సింగిల్ సప్లిమెంటరీ అంటే ఏమిటి ? You can not do like this. I made it abundantly clear. First hour is the Question Hour. After one hour, only single supplementary is allowed. ఎజెండాపూర్తి కావాలని మీరే అంటారు . ప్రతి సబ్జక్టుపైన అందరి మాట్లాడించాలని అంటారు . How can it be possible ? ప్రొటెస్ట్ అనే మాట వచ్చినప్పుడు నేను చెప్పాను . ప్రశ్నలు అడగకుండా ఏమి ప్రొటెస్ట్ చేస్తారు ? ఈ సబ్జక్టు ఇంపార్టెంట్ అనుకున్నప్పుడు, you come in a different form. మీకు రైతులకు గిట్టుబాటు ధర అనేది చాలా ఇంపార్టెంట్ . ఇది చాలా స్పెసిఫిక్‌గా ఉంది . జనరల్ డిస్కషన్ కాదుగదా ? మీకు షార్ట్ డిస్కషన్ కావాలంటే , I will allow it. You come and meet me in my Chamber. I need the co-operation of all the Members to run the House. Kindly avail other opportunities.

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు (కుప్పం) : అధ్యక్షా, నేను క్వశ్చన్‌కు పోలేదు . కొన్ని పాయింట్స్ మీ దృష్టికి తేవాలని అనుకుంటున్నాను . ఇది చాలా ఇంపార్టెంట్ క్వశ్చన్ . ఎవరు వేశారు అని కాదు . గిట్టుబాటు ధరలు లేకుండా రైతులు అవస్థ పడుతున్నారు .

MR. SPEAKER : Kindly extend your suggestion.

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు : ఇది సజెషనే అధ్యక్షా . పత్తి, పసుపు , చెరుకు రైతులకు గిట్టుబాటు ధర రావడంలేదు . ముఖ్యమంత్రిగారు ఇక్కడే వున్నారు . కనీసం ఇలాంటి క్వశ్చన్ వచ్చినపుడు 5 నిముషాల ముందే ప్రారంభం అయింది . మీరు సింగిల్ సప్లిమెంటరీ అంటున్నారు . మేము మిమ్ములను రిక్వెస్ట్ చేస్తున్నాము . మళ్లీ వేరే రూపంగా రమ్మని మీరు అంటున్నారు . ఈ హౌస్ వారం, లేకపోతే 10 రోజులు ఉంటుంది . చాలా సమస్యలు ఉన్నాయి, ఈ సమస్య రాదు, అందువలన మేము మిమ్ములను కోరేది , దీనికి ఒక పే అవుట్ క్రింద ముఖ్యమంత్రిగారిని ఒక స్టేట్‌మెంట్ ఇమ్మనడం, లేక ఇంటర్‌వీన్ అయి, మార్కెట్‌లో ఇది జరుగుతుందని, ఈ వాస్తవాలు మార్కెట్లో ఉన్నాయని మా ఫీడ్‌బ్యాక్ తీసుకోవడమో చేయాలి . చాలాసార్లు వచ్చాము కానీ కొన్ని సమస్యలు మనం పరిష్కారం చేయలేకపోయాము . రైతులలో చాలా ఆందోళన జరుగుతున్నది . ఎక్కడికక్కడ చాలా బాధ పడుతున్నారు . దీనికి మార్క్‌ఫెడ్‌ను ఇంటర్‌వీన్ చేస్తారా, దీనికి తోడు సర్వీస్‌ట్యాక్స్‌కూడా వేస్తున్నారు .చాలా సమస్యలు ఉన్నాయి, దయచేసి సింగిల్ సప్లిమెంటరీ ఎగ్జంప్ట్ చేసి మాకు రెండు మూడు అవకాశాలు ఇవ్వండి . ముఖ్యమంత్రిగారి దృష్టికి, గవర్నమెంట్ దృష్టికి తెస్తాము, దీనిపై నిర్ణయం తీసుకోండి, రైతులకు మేలు జరుగుతుందనే విషయం తెలియజేస్తున్నాను .

మిస్టర్ స్పీకర్ : మీకు రూలు 304 ఉంటుంది . You can avail the opportunity.

శ్రీ ఎన్ . చంద్రబాబు నాయుడు : 304 కాదు అధ్యక్షా, ఇంకా చాలా సమస్యలు ఉన్నాయి .

మిస్టర్ స్పీకర్ : ఇప్పుడు ఇంకా బీడీ వర్కర్స్‌పైన రిజల్యూషన్ మూవ్ చేయాలి .

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు : చెబుతాము, ఇంకా సిఎం గారి దృష్టికి తీసుకుని వస్తాము . సింగిల్ సప్లిమెంటరీ ఇప్పుడే ప్రారంభం అయింది .

MR. SPEAKER : These are well established procedures and practices. Unless we regulate the business, it is very difficult to run the House. ప్రతి దానికి ఎగ్జంప్షన్ అంటే, నిన్న బిఏసిలో కూడా మీరు చాలా క్లియర్‌గా చెప్పారు . క్వశ్చనవర్ మొదటి గంటలో పూర్తి కావాలని అన్నారు . ఫస్టవర్లో ఇంకా ఫస్ట్ క్వశ్చన్ ప్రారంభం కాలేదు . అరగంట మొదటి క్వశ్చన్‌కు అయింది . సబ్జక్టు ఇంపార్టెంటే . దాని గురించి I am not objecting to that. ఇంపార్టెంట్ క్వశ్చన్స్‌పైన అనేకమైన ఇష్యూలు మాట్లాడాలంటే సాధ్యం కాదు. ప్రశ్నోత్తరాలు చాలా స్పెసిఫిక్‌గా ఉంటాయి . It is definitely an important subject. 304 లో టేకప్ చేయండి . సింగిల్ సప్లిమెంటరీ అని ఎందుకు పెట్టాము ? ప్రతి ఒక్కదానినీ బ్రేక్ చేస్తూ పోవాలంటే ఎట్లా ? మొదటి గంట తరువాత కేవలం సింగిల్ సప్లిమెంటరీ అంటున్నాము . దానిని కూడా బ్రేక్ చేయాలని అంటున్నారు . It is not possible to allow it. నరేందర్ రెడ్డి గారూ, మీరు మాటా,డుతారా, ఇంకెవరన్నా మాట్లాడుతారా ? దీనిపై వయా మీడియా, we can make it. If you want a detailed discussion, kindly take it under 304. చంద్రబాబు నాయుడుగారూ, మీరు కూడా దయచేసి అర్థం చేసుకోండి . ఫండమెంటల్‌గా 10 ప్రశ్నలు ఉంటాయి, apart from that, 74, 304, షార్ట్ డిస్కషన్స్ ఉదయం 8 . 30 నుండి మ . 1 . 30 లోపల పూర్తిచేయాలి . Ultimately, the House has to be regulated. All the subjects have to be

taken up. మనకు ఆ విధంగా రూల్స్ క్లియర్‌గా ఉన్నాయి . ఫస్ట్ క్వశ్చన్‌లో మీరు చెప్పారు . I am not denying the importance of the issue. I am not disputing that. ఈ ఇష్యూ ఇంపార్టెంట్, లేకపోతే మీకు అవకాశం డినై చేయడం కాదు . వివరంగా చర్చించడానికి ...we will find a way out. We will try to bring it in another form.

శ్రీ ఎన్ . చంద్రబాబు నాయుడు ః అధ్యక్షా, ఒక సజెషన్ వినండి . ప్రభుత్వానికి విజ్ఞప్తి,. పత్తి, పసుపు, చెరకు రైతులు గిట్టుబాటు ధర రాకుండా అవస్థ పడుతున్నారు . దానిపై స్టేట్‌మెంట్ ఇవ్వమని డైరెక్షన్ ఇవ్వండి .

మిస్టర్ స్పీకర్ ః చెప్పాను కదా . We will certainly take it up.

శ్రీ ఎన్ . చంద్రబాబు నాయుడు ః అది రాదు . మీరు ఎన్ని చెప్పినా గానీ చాలా సమస్యలు చూచాము . ముఖ్యమంత్రిగారు ఉన్నారు, మంత్రులు ఉన్నారు కనీసం రేపో, ఎల్లుండో ఈ మూడు ఇష్యూలపైన స్టేట్‌మెంట్ ఇవ్వమనండి .

MR. SPEAKER : I already told you, I will not allow any discussion on this during the Question Hour.

శ్రీ ఎన్ . చంద్రబాబు నాయుడు ః అంత అవసరమా అధ్యక్షా? మీరు గవర్నమెంట్‌కు డైరెక్షన్ ఇచ్చి, స్టేట్‌మెంట్ ఇవ్వమనండి . ఆలోచించి నిర్ణయం తీసుకోవాలా అధ్యక్షా ? . ఇంత పెద్ద ఇష్యూ . రైతులు ఆందోళనతో ఉన్నారు . ముఖ్యమంత్రిగారు, మంత్రులు ఉన్నారు, మేము ఏమి అడిగాము, దీనిపై ఏ నిర్ణయం తీసుకుంటున్నారు ? గిట్టుబాటు ధర ఇప్పిస్తారా ? స్టేట్‌మెంట్ ఇప్పించాలని చెప్పాము . ప్రభుత్వం ఇవ్వను అంటే, మేము వాకౌట్ చేయడం తప్ప వేరే మార్గం లేదు .

MR. SPEAKER : Whether it is Statement or discussion in some other form, let me first look into the issue. Let me first find a way out. Certainly, we will take up the issue in some other form. ఇందులో రెండవ ఒపీనియన్ లేదు . నేనే చెప్పాను . మీకు ఇష్యూ ఇంపార్టెంట్ . ఈ ఇష్యూను ఏ విధంగా టేకప్ చేయాలి అనేది .. we will sort it out. మీరు స్టేట్‌మెంట్ అడిగారు . I will look into that.

ఉ.11.30

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ ః అధ్యక్షా, వారు ఈ విధంగా మాట్లాడడం కరెక్ట్ కాదు. ప్రతిసారి వారికి బాగా అలవాటైపోయింది.

MR. SPEAKER : Minister for Co-operation, kindly take your seat. Now, Minister for Marketing.

శ్రీ బొత్సా సత్యనారాయణ ః అధ్యక్షా, చాలా సంతోషం. ప్రతిపక్ష నాయకులు వ్యవసాయ దారుల గురించీ, రైతాంగం గురించీ చాలా ఆవేదనను వెలిబుచ్చుతున్నారు. మరి రైతుల యొక్క కష్ట సుఖాలను

గురించి వారు అధికారంలో వున్నపుడు, వారు ముఖ్యమంత్రిగా వున్నపుడు తెలుసుకోకపోయినా, కనీసం ఇప్పుడైనా తెలుసుకుంటున్నందుకు చాలా సంతోషం. ఇప్పుడైనా రైతుల గురించి ఆలోచిస్తున్నందుకు, వారి ఆలోచనా ధోరణిలో మార్పు వచ్చినందుకు రైతుల తరపున ఆంధ్రప్రదేశ్ రైతాంగం తరపున వారికి మా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. అయితే వారికి ఏమి కావాలో నాకైతే అర్థం కావడం లేదు. వారికి ఏమి కావాలో తమ ద్వారా చెప్పమనండి, సరియైన ఫార్మ్‌లో, సరియైన సమయంలో చెబుతాను.

MR. SPEAKER : You can make a statement on that.

శ్రీ బొత్స సత్యనారాయణ : వారికి ఏమి కావాలో చెబితే నేను దానికి జవాబు చెబుతాను.

MR. SPEAKER : On remunerative prices.

శ్రీ బొత్స సత్యనారాయణ : వారికి ఏమి కావాలో వ్రాసి పంపించమని చెప్పండి సర్, దానికి నేను జవాబు చెబుతాను.

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

MR. SPEAKER : Chandrababu Naidu garu, you are on record. I will defnitely convey whatever you wanted.

( తిరిగి అంతరాయం )

మీరు స్టేట్‌మెంట్ అడిగారు, that will be conveyed to the Minister.

( తెలుగు దేశం సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు వెళ్లారు )

What is happening here? మీకు కేవలం అల్లరి మాత్రమే కావాలంటే నేను ఏమీ చేయలేను. What is it? What do you want?

( తిరిగి పోడియం వద్ద అంతరాయం )

మీకు ఇష్యూ సెటిల్ కావాలా, లేక ఊరికెనే అల్లరి చేస్తారా ? మీరు అడిగారు, వారు చెప్పారు. I am sorry, this is not the way.

( తిరిగి అంతరాయం )

ఇక్కడ నిలబడి ఏమిటండీ ఇది ? Is this the way? రామకృష్ణుడు గారూ, వాటీజ్ దిస్ ? I have made it already clear. The Minister had also came forward to make the statement. ఇక్కడకొచ్చి, ఈ విధంగా స్పీకర్‌ను ఇంటిమిడేట్ చేస్తారా ? ఏదైనా సబ్జెక్ట్ మీద ఈ హౌజ్‌లో చర్చ జరగాలా వద్దా ? This is nothing but total break down of the rules, procedures and conventions. This House is being hijacked by some people. Is this the way to transact business. There should be some limit. I am sorry. This is not good. Kindly resume your respective seats.

( పోడియం వద్ద నుంచి తెలుగుదేశం సభ్యులు వారి వారి స్థానాలకు వెళ్లిపోయారు )

ఫస్ట్ అవర్ తరువాత సింగిల్ సప్లిమెంటరీస్ వుంటాయని చెప్పాను. ఆ తరువాత వారు మాట్లాడుతూ నేను స్టేట్‌మెంట్ చేస్తాను కాని, దేనిపైన చేయాలని అన్నారు. నేను మళ్లీ క్లియర్‌గా చెప్పాను, లీడర్ ఆఫ్ ది అపోజిషన్ చెప్పింది, ఇట్ ఈజ్ ఆన్ రికార్డ్, I will verify the record and pass it on to the Minister. మరి ఆ ఇష్యూ మీద మీరు ఈ విధంగా పోడియం వద్దకు రావడం కరెక్ట్ కాదు. అల్లరి జరిగినపుడు ఇటువైపు మాట్లాడిందీ వినిపించదు, అటువైపు మాట్లాడిందీ వినిపించదు. లీడర్ ఆఫ్ ది అపోజిషన్ మాట్లాడింది రికార్డులలో వుంటుంది, దానిని అక్కడకు పంపించి, వారిచేత జవాబు ఇప్పిస్తానని చెప్పాను. But it should not have happened like this.

( తిరిగి అంతరాయం )

నేను చెప్పేది మీరు వినిపించుకోకుండా ఈ విధంగా మాట్లాడుతుంటే, This House can not function in this manner. మనం ప్రతి క్వశ్చన్‌నూ మిస్ యూజ్ చేసుకుని, ప్రతి మినిట్‌నూ వేస్ట్ చేస్తామంటే ఈ హౌజ్ నడవదు.

శ్రీ పి.కేశవ్ (ఉరవకొండ) ః సర్, ఇదే రకమైన సలహాను మీరు మంత్రులకు కూడా చెప్పండి.

మిస్టర్ స్పీకర్ ః నేను మాట్లాడేటపుడు మీరు ఈ విధంగా మాట్లాడుతున్నారు. మీకు నేను చెప్పేది ఏ విధంగా, ఎట్లా అర్థమవుతుంది ? నేను చెప్పేది మీకు వినిపించదు, మీరు చెప్పేది నాకు వినిపించదు. ఫస్ట్ అవర్ అయిన తరువాత సింగిల్ సప్లిమెంటరీస్ అలౌ చేయాలని మనకు కన్వెన్షన్ అండ్ ప్రాక్టీసెస్ వున్నప్పటికీ, లీడర్ ఆఫ్ ది అపోజిషన్‌ను అలౌ చేయడం జరిగింది, వారు మాట్లాడారు. The Minister had agreed to make a statement. రికార్డ్‌లో ఏముందో దానిని పంపిస్తానని చెప్పాను. ఇదీ పద్ధతి. అట్లా కాకుండా మీరు ప్రతి నిమిషాన్ని వేస్ట్ చేస్తామంటే ఎట్లా ? There is no seriousness in this. It is nothing but an absolute break down of the rules. The Chair will not allow such things. I am very clear on this. Enough is enough. You should not intimidate the Chair on this. The House should not go on like this.

( తెలుగుదేశం సభ్యులచే తీవ్రమైన అంతరాయం )

క్వశ్చన్ అవర్‌లో ఫస్ట్ క్వశ్చనే ఇంత సమయం తీసుకుంటుంటే ఇక ఈ హౌజ్ ఎట్లా నడుస్తుంది ?

వెంకటరెడ్డి గారూ, బి.ఎ.సి.లో ఏమి చెప్పారు? వన్ అవర్‌లో క్వశ్చన్ అవర్ కంప్లీట్ చేయాలని అన్నారు, అందరూ దానికి అగ్రీ అయ్యారు. అక్కడ మనం తీసుకున్న నిర్ణయాన్ని ఇక్కడ ఇంప్లిమెంట్ చేసే సమయంలో అల్లరి చేస్తే ఎట్లా ? ఈ హౌజ్‌లో ప్రతీదీ ఇంపార్టెంటే. మన క్వశ్చన్స్‌లో మొదటి క్వశ్చన్‌కే ఒకటిన్నర గంటలు పోతే, how can the business be transacted ? అటు వైపున కాని, ఇటు వైపున కాని ఆర్గ్యుమెంట్లు నడుస్తూ వుంటాయి. కాని నేను చెయిర్ నుంచి ఫెసిలిటేట్ చేస్తున్నాను. వారు చెప్పింది మీకూ, మీరు చెప్పింది వారికీ చెప్పి ఫెసిలిటేట్ చేసి మీకు సరియైన స్టేట్‌మెంట్ వచ్చేలాగ ప్రయత్నిస్తున్నాను. I have succeeded in my effort. If this is the case, the Chair will not help any one. The matter has been settled. అందుకు మీరు చెయిర్‌ను అప్రీషియేట్ చేయాలి. The issue has been closed.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు ః సర్, నేను మిమ్మల్ని గాని, ముఖ్యమంత్రి గారిని కాని రిక్వెస్ట్ చేసేది, ప్రత్తి రైతులు, పసుపు రైతులు, చెరుకు రైతులు ఇబ్బందులలో వున్నారు. వారి పంటలకు గిట్టుబాటు ధరలు

రావడం లేదు. దానిపైన ఒక స్టేట్‌మెంట్ ఇప్పించమని రిక్వెస్ట్ చేసాను. మీరు వేరే రూపంలో రండని చెప్పారు. మంత్రిగారు లేచి ' ఆయనకు ఏమి కావాలో అర్థం కావడం లేదు, వారు క్లియర్‌గా చెబితే స్టేట్‌మెంట్ ఇస్తానని ' అన్నారు. మీరేమో రికార్డులు చూసి నేను అడిగింది వారికి పంపిస్తానని అన్నారు. మీరు, మీ అధికారాలను ఉపయోగించి, ఒక స్టేట్‌మెంట్ ఇవ్వవలసిందిగా గవర్నమెంట్‌కు ఒక డైరక్షన్ ఇస్తే, వారు స్టేట్‌మెంట్ ఇస్తే ఇస్తారు, ఒకవేళ ఇవ్వమని చెబితే మేము కూర్చుంటాము.

డెమాక్రసీలో ప్రొటెస్ట్ చేసే అధికారం వుంటుంది కాబట్టి మేము ప్రొటెస్ట్ చేసి వెళ్లిపోతాము. మీరు గవర్నమెంట్‌కు డైరక్షన్ ఇవ్వకుండా వున్నపుడు, వారు మాటిమాటికీ ప్రొవోక్ చేసి మాట్లాడడం కూడా కరెక్ట్ కాదు. ముఖ్యమంత్రి గారికి కానీ, మంత్రి గారికి కాని, ఈ హౌజ్ ద్వారా ప్రజలకు జవాబుదారీతనం వుండాలి. మీరే చెప్పండి, మీరు ఏమి చెప్పినా వింటాము. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈ వేదిక వుందా లేక సమస్యలను అవాయిడ్ చేయడానికి వుందా అనేది చెప్పమని కోరుతున్నాను.

ఉ.11.40

మిస్టర్ స్పీకర్: చంద్రబాబునాయుడుగారూ, మీరు చెప్పిన దానిలో, నేను చెప్పిన దానిలో వారు చెప్పిన దానిలో డిస్‌ప్యూట్ లేదు. నేను చెప్పింది ఈ రూల్స్ మరియు ప్రొసీడ్జర్స్ పూర్తి చేయడం గురించి ఉంది. రైతులకు గిట్టుబాటు ధర ముఖ్యం కాదనడం లేదు. అది కూడా తప్పకుండా ముఖ్యమయినదే. అదీ ముఖ్యం అనుకున్నప్పుడు అవకాశాలు కూడా ఉన్నాయి. ఇంకా వివరంగా మాట్లాడడానికి అవకాశం ఇస్తాను అన్నాను. మీకు అవకాశం ఇస్తానని చెప్పాను. నేను ఆప్షన్ ఇచ్చాను. ఆ తరువాత స్టేట్‌మెంట్‌అని అన్నాను.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

(కొనసాగింపు)

### గుండ్ల వాగు ప్రాజెక్టు రైతులకు నష్టపరిహారం

ప్రశ్న నెం. 2 (6558)

సర్వశ్రీ/శ్రీమతి వి. సరేందర్ రెడ్డి (మహబూబాబాద్), ఇ. దయాకరరావు, ఎస్. మారుతి (చొప్పదండి), డి. ఉమామహేశ్వరరావు (నందిగామ), ఎ. ఉమా మాధవరెడ్డి(భువనగిరి), ఎ. శ్రీదేవి (ఆసిఫాబాద్)– గౌరవనీయులైన అటవీ, పర్యావరణ, శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన, చిన్న తరహా సాగునీటి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ. వరంగల్లు జిల్లాలోని ఎస్.సి, ఎస్.టి. రైతులకు ప్రయోజనం కల్పించే ఉద్దేశ్యంతోను, చిన్న తరహా సాగునీటి ప్రాజెక్టు ద్వారా 4000 ఎకరాలకు నీటిని సమకూర్చే ఉద్దేశ్యంతోనూ గుండ్లవాగు ప్రాజెక్టును చేపట్టిన విషయం వాస్తవమేనా?

ఆ. అయితే, 2006, ఆగస్టు నెలలో కురిసిన వర్షాల వల్ల నిర్మాణ దశలోనే సదరు ప్రాజెక్టుకు గండిపడిన విషయం వాస్తవమేనా?

ఇ. పనుల నాణ్యతా లోపం వల్ల సదరు గండ్లు పడి, వందలాది ఎకరాల భూమి కోతకు గురి కావడం, ఇసుక మేటలు వేయడం, 500 విద్యుత్ మోటార్లతో పాటుగా పివిసి పైపులు, వందలాది పశువులు కొట్టుకుపోయిన విషయం వాస్తవమేనా?

ఈ. అయితే, నష్టపోయిన రైతులకు చెల్లించిన నష్ట పరిహారం వివరాలు ఏమిటి? రైతులు కోల్పోయిన భూమికి బదులుగా వారికి ప్రత్యామ్నాయ భూమిని సమకూర్చే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉన్నదా?

ఉ. సంభవించిన భారీ నష్టానికి బాధ్యులైన వ్యక్తులను గుర్తించేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి? వారిపై తీసుకున్న క్రమశిక్షణ చర్యలు ఏమిటి?

**అటవీ, పర్యావరణ, శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన శాఖ మంత్రి ( శ్రీ ఎస్. విజయరామ రాజు) :**

అ. అవునండీ. 4500 ఎకరాలకు సాగునీటిని అందించాలని ప్రతిపాదించడ మయింది.

ఆ. అవునండీ. ప్రాజెక్టు ప్రధాన పనులు 2006, జులై నెలలోనే దాదాపుగా పూర్తి అయినవి. 2006, ఆగస్టు నెలలో సంభవించిన తుఫాను, భారీ వర్షాల వల్ల ప్రాజెక్టుకు గండి పడింది. పనికి సంబంధించిన ఒప్పందపు కాల పరిమితిలోనే ఈ ప్రాజెక్టుకు గండి పడింది.

ఇ. లేదండీ. ప్రాజెక్టు మొదటి ఫిల్లింగ్ దశలోనే అంచనాలకు మించి అకస్మాత్తుగా వరద నీటి ప్రవాహం రావడం వల్ల గండి పడింది. రూపొందించిన గరిష్ట వరద నీటి పరిమాణం కంటే ఈ ప్రవాహం చాలా ఎక్కువగా ఉన్నది. ఈ ప్రాంతంలో మునుపెన్నడూ లేనంతగా రికార్డు స్థాయిలో ఒకే రోజులో 272.20 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయింది. గుండ్లవాగు ప్రాజెక్టుకు గండి పడినందువల్ల, 850.25 ఎకరాల భూమి కోతకు గురయింది. లేదా ఇసుకమేటలు వేసింది. 299 మోటార్లు, 5970 పివిసి పైపులు కొట్టుకుపోవడమే కాకుండా, 711 పశువులు చనిపోయాయి.

శ్రీ ఎస్. విజయ రామరాజు : అధ్యక్షా

ఈ. వివిధ శాఖలు చెల్లించిన నష్టపరిహారం వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి :

i. వరంగల్లులోని పశు సంవర్ధన శాఖ జాయింట్ డైరెక్టరు ద్వారా పశువులను కోల్పోయిన వారికి నష్టపరిహారంగా రూ.4,89,800 లను చెల్లించడం జరిగింది.

ii. పంట, సేద్యపు భూమిని కోల్పోయినట్లు 1526 మంది రైతులకు రూ.21,87,343.75 ల మొత్తాన్ని చెల్లించడమయింది.

iii. మోటార్లు, పివిసి పైపులకు సంబంధించిన నష్ట పరిహారాన్ని ఇంకా చెల్లించవలసి వుంది.

ఉ. అకస్మాత్తుగా గండి పడడానికి గల కారణాలను మదింపుచేసి, నివారణచర్యలను సూచించడానికి సెంట్రల్ డిజైన్స్ ఆర్గనైజేషన్ చీఫ్ ఇంజనీరు, హైదరాబాదులోని చిన్నతరహా సాగునీటి శాఖ చీఫ్ ఇంజనీరు, డిజైన్ల అడ్వయిజరుతో నిపుణుల కమిటీని ఏర్పాటు చేయడమయింది . ఈ కమిటీ ప్రాజెక్టు ప్రాంతాన్ని తనిఖీచేసి, పునాదులకు సంబంధించిన మరిన్ని వివరాలను, క్షేత్ర వివరాలను, భూసార పరీక్షా ఫలితాలను సేకరించవలసిందిగా క్షేత్ర సిబ్బందిని ఆదేశించింది . డాటా సేకరణ, నమూనాలను పరీక్షించే పని దాదాపు పూర్తయింది . కమిటీ నివేదిక ఆధారంగా, బాధ్యులైన వ్యక్తులపై తదుపరి చర్యను చేపట్టడమవుతుంది .

శ్రీ వి నరేందర్ రెడ్డిః అధ్యక్షా, గుండ్లవాగు ప్రాజెక్ట్ వరంగల్ జిల్లాలో 2004 జూన్ 27వ తేదీన ముఖ్యమంత్రిగారు పల్లెబాటకు వచ్చిన సందర్భంగా శంఖుస్థాపన చేశారు. దాదాపు రు.10 కోట్లకు చేపట్టిన ఈ ప్రాజెక్ట్ పూర్తి అయిందని జూలై 2006న చెప్పడం జరిగింది. ఆగష్టు 5వ తేదీ వరదలకు ఈ ప్రాజెక్ట్ మొత్తం కొట్టుకుపోయి 4,000 ఎకరాలకు నీరు ఇవ్వాలని అక్కడున్న గిరిజన రైతులకి లాభం చేకూర్చాలని

చేపట్టిన కార్యక్రమం ఈ కార్యక్రమం అన్నారు. ఆ 4,000 ఎకరాలు పూర్తిగా తుడిచిపెట్టే విధంగా కొట్టుకుపోవడం జరిగింది. ఇక్కడ మేజర్‌గా గుండ్లవాగు ప్రాజెక్ట్ పూర్తిగా అవినీతిమయం అయిన ప్రాజెక్ట్. మంత్రిగారు ఇచ్చిన జవాబులో 272 మి.మీ. వర్షం పడింది కాబట్టి అది తెగి పోయందని మంత్రిగారు జవాబులో చెప్పారు. ములుగు ప్రాంతంలో ఎన్నో చెరువులు, గుంటలు ఉన్నాయి. వర్షానికి ఆ చెరువులు, గుంటలు గండ్లు పడలేదు. కేవలం ఈ గుండ్లవాగు ప్రాజెక్ట్‌కే గండి పడింది. పెద్ద వర్షం పడితే ఆ ప్రాంతంలో ఎన్నో చెరువులు, గుంటలు తెగాలి. లోపభూయిష్టంగా నిర్మించిన ఈ ప్రాజెక్ట్ వల్ల గిరిజనులకు లాభం ఏమో తెలియదుకానీ విపరీతమయిన నష్టం జరిగింది. ఈ ప్రాజెక్ట్ వ్యయం రు.10 కోట్లు నష్టం తోబాటు అక్కడున్న రైతాంగానికి దాదాపు రు.20 కోట్లు నష్టం జరిగింది. 1000 ఎకరాల పంట ఏ మాత్రం లేకుండా మొత్తం కోతకు గురయింది. 6,7 అడుగులమేరకు ఇసుక మేటలు పెట్టాయి. 1000కి పైగా పశువులు చనిపోయాయి. 100కిపైగా మోటార్లు కొట్టుకుపోయాయి. ఇప్పటికి ఆరు నెలలయింది ఏమి చర్య తీసుకున్నారో చెప్పమనండి. కమిటి వేశామన్నారు. 5 నెలలయింది. ఏమి చేశారు. వ్యక్తిగతంగా నేను, పెద్దలు మారుతీగారు ప్రాజెక్ట్‌ని చూశాము. టెక్నికల్ పర్సన్ మారుతీగారు కూడా అక్కడికక్కడ చెప్పడం జరిగింది. పూర్తిగా లోపభూయిష్టంగా నిర్మించడం జరిగింది, అందువల్లే ఇలా జరిగింది, ఇప్పటివరకూ ఏ చర్యా తీసుకోకుండా ఉన్నారు. రైతులంతా తల్లడిల్లిపోతున్నారు. ఒక మహిళ ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విధంగా ఉంటే రైతులంతా ఆత్మహత్యలు చేసుకునే అవకాశం ఉంది. ఈ రు.10 కోట్ల నష్టం వాటిల్లింది, దానికి ఎవరూ బాధ్యత? ఎవరి మీద చర్య తీసుకున్నారు. వారు చేపట్టిన జలయజ్ఞంలో ఈ ప్రాజెక్ట్ మొదటి ప్రాజెక్ట్. రు.10 కోట్ల ప్రాజెక్ట్‌లో రు.1 కోటి, రు.2 కోట్లు పని కూడా కాకుండానే రు.10 కోట్లు ఎత్తుకున్నారు. దీనికి ఎవరు బాధ్యులు? ఇది ఒక్కటే కాదు. దీనికి సంబంధించి చాలా ఉన్నాయి. ఇది ఒక నిదర్శనం మాత్రమే. ఈ రాష్ట్రంలో జరుగుతున్న జలయజ్ఞంలో ఒక నిదర్శనం.

శ్రీ ఎస్. విజయరామరాజు: అధ్యక్షా, గౌరవ సభ్యులు అనవసరంగా ఆందోళన పడుతున్నారు. మేము వారి ఆందోళనను అర్థం చేసుకున్నాము. వారు మాట్లాడుతూ, మాట్లాడుతూ అవినీతి అవినీతి అంటున్నారు. ఇది అన్‌ప్రెసిడెంటెడ్ రైట్. అక్కడ మాగ్జిమం ఫ్లడ్ డిస్‌ఛార్జ్ 20,000 క్యూసెక్కుల కోసం చేశారు. వారు అన్నట్లుగా ఆ రోజు 5వ తేదీ కాదు. అది 2006, ఆగష్టు 4వ తేది. దాదాపు 272.60 క్యూసెక్కుల ఫ్లో అయింది. అది 31,000 క్యూసెక్కులు అయింది. 272.60 మి.మీ. వర్షపాతం రికార్డ్ అయింది. కాంట్రాక్టర్ కాలపరిమితి ఇంకా తీరలేదు. రు.1.80 కోట్ల బిల్లు ఇవ్వాలి. జరిగిన నష్టం అంచనా రు.1.24 కోట్లు. దీనికి సంబంధించి ఎక్స్‌పర్ట్ కమిటి ఉంది. వారు ఎందుకు, ఏమి, నాణ్యతా లోపమా, ఏమిటి అనేది చూసి 2007 జనవరి నెలాఖరుకల్లా రిపోర్ట్ ఇస్తారు. దానిని బట్టిచర్యలు తీసుకోవడం జరుగుతుంది. కొన్ని ప్రకృతి వైపరీత్య చర్యలనేవి జరుగుతూ ఉంటాయి. ఫ్లడ్స్ ఎప్పుడూ లేని విధంగా రావడం వల్ల విజయనగరంవద్ద కొండ చెరియలు విరిగి దాదాపు 25 మంది చనిపోయారు. ప్రకృతి వైపరీత్యాలను మనం ఏమీ చేయలేము. ప్రాజెక్ట్ విషయంలో ఎవరు బాధ్యులో వారిపై తప్పకుండా చర్య తీసుకుంటాము.

MR. SPEAKER: The Minister has categorically stated that action will be taken. What more do you want?

శ్రీ వి. నరేందర్ రెడ్డి : రైతులకు దీని మీద ప్రత్యేక ప్యాకేజ్ ఇస్తామని పోయినసారి అసెంబ్లీలో చెప్పారు. ఎక్కడా పడని వర్షం పడిందని అన్నారు. కనీసం సగం కూడా చెరువు నిండలేదు. ' మత్తడి' వరకూ నీరు పోలేదు. కాని అక్కడంతా చెరువులు తెగాయి అన్నారు. నీరే లేనప్పుడు ఇదంతా ఏమిటి? కలెక్టగారు

క్లియర్‌గా చెప్పారు. దీనిలో టెక్నికల్ తప్పు ఉంది. ప్రాజెక్ట్ కట్టే విధంగా కట్టలేదన్నారు. 711 పశువులు చనిపోయాయన్నారు. రు.4.89 లక్షల పేమెంట్ చేశామన్నారు. ఒక పశువు చనిపోతే రు.600 పేమెంట్ ఇచ్చామంటున్నారు. ఎకరానికి రు.750 కట్టారు. రు.25,000 ఎకరానికి కట్టినా, ఇసుక మేటలు తీసే పరిస్థితి లేదు. భూమి లేకుండా అంతా కొట్టుకుపోయింది. వాటికి చేయవలసిన ప్రత్యక్ష చర్యలు ఏమిటి? దీనికి బాధ్యులైన వారిపై ఏమి చర్యలు తీసుకుంటున్నారు? ఆ విషయం చెప్పవలసిన అవసరం ఉంది.

శ్రీ ఎన్. విజయరామరాజుః గుండ్లవాగు ప్రాజెక్టే కాదు. ఆ వర్షాలకు వరంగల్ జిల్లాలో 363 గుంటలకు, చెరువులకు గండ్లుపడ్డాయి. కరీంనగర్‌లో 406, ఖమ్మం జిల్లాలో 240 గుంటలకు, చెరువులకు గండ్లు పడ్డాయి. కాంపెన్‌సేషన్ ఇచ్చాము. ....

( సభ్యులు శ్రీ వి. నరేందర్ రెడ్డి అధ్యక్షా, అధ్యక్షా అని మాట్లాడసాగారు )

( ఈ సందర్భంగా ఉండవయ్యా, ఆగవయ్యా నన్ను చెప్పనివ్వుఅని మంత్రిగారు అంటూ )

సభ్యులు అడిగినప్పుడు, ఆరోపణ చేసినప్పుడు ఓపికగా విన్నాము. మేము స్వయంగా చెబుతూ ఉంటే వారు వినరే. మధ్య మధ్యలో ఇంటరప్షన్ ఏమిటి? అధ్యక్షా మీరు మా రెస్క్యూకి రావాలి. ఎన్నడూ లేనట్లుగా వర్షాలు పడ్డాయి....

( సభ్యులు శ్రీ పి. కేశవ్ ముందుగా మంత్రులకు బిహేవియర్ గురించి చెప్పండిఅని అనసాగారు )

You better check up your behaviour rather than pointing out my behaviour.

SRI P. KESHAV: He has not only done ones but he is repeating it. The Hon'ble Speaker must warn him.

శ్రీ ఎన్. విజయరామరాజుః అధ్యక్షా, ప్రాథమిక అంచనాల ప్రకారంగా ఇచ్చిన నష్టపరిహారం గురించి చెప్పాము. వ్యవసాయానికి సంబంధించి 850.25 ఎకరాలలో మొత్తం కాంపెన్‌సేషన్ రు.21,87,343.75 పేమెంట్ ఇవ్వడం జరిగింది. 711 పశువులు చనిపోయాయి. వాటి అంచనా రు.4,89,800. అది కూడా కాంపెన్‌సేషన్ ఇవ్వడం జరిగింది. బోర్స్, మోటార్స్ 299 కొట్టుకుపోయాయి. 5,970 పి.వి.సి., పైప్స్ కొట్టుకుపోయాయి. దీనికి సంబంధించి కమీషనర్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌తో సంప్రదించడం జరిగింది. ఏటూరు నాగారం, పి.ఓ., ఐటిడిఏ.,ని కాంపెన్‌సేషన్ పేమెంట్ చేయడానికి అడగడం జరిగింది.

ఉ.11.50

దీనికి సంబంధించి Government will take a decision soon. వాటికి సంబంధించి పేమెంట్ ఇస్తాము.

## గోదావరి గట్లను పటిష్టపరచుట

ప్రశ్న నెం.3 (6400)

శ్రీ ఆర్. సూర్య ప్రకాశ రావు (రాజమండ్రి) – గౌరవనీయులైన పెద్ద తరహా, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) ఇటీవలే సంభవించిన వరదల అనంతరం గోదావరి నది గట్లను పటిష్టపరచడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

ఆ) గట్లను పటిష్టపరచడానికి ప్రభుత్వం నిధులను విడుదల చేసిందా?

**పెద్ద తరహా, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రి (శ్రీ పొన్నాల లక్ష్మయ్య ) అధ్యక్షా,**

అ) తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలో రూ.548.32 కోట్ల వ్యయంతో 1986 వరద ప్రమాణాలమేరకు గోదావరి నది వరద గట్లను పటిష్టా పరచి, ఎత్తున పెంచే ప్రతిపాదనలను 22 ప్యాకేజీలలో రూపొందించడమయింది. అదే విధంగా రూ.298.00 కోట్ల వ్యయంతో వరంగల్లు, ఖమ్మం జిల్లాల్లోని గోదావరి నది వరద గట్లకు అభివృద్ధి పనులను ప్రతిపాదించడమయింది.

ఆ) లేదండి.

శ్రీ ఆర్. సూర్యప్రకాశరావు :– అధ్యక్షా, దశాబ్దాల నుండి ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో వరదలు వస్తున్నాయంటే వరంగల్, ఖమ్మం, ఉభయ గోదావరి జిల్లాల రైతాంగం కంటికి నిద్ర రాకుండా ఉంది. గోదావరి గట్ల వెంట ఉన్న రైతాంగం మమ్మల్ని ఎవరు రక్షిస్తారా అని బ్రతుకుతున్నారు. ప్రతి పర్యాయం గట్లు గోతకు గురౌతున్నాయి, వేలాది ఎకరాలు నదీ గర్భంలో కలిసిపోతున్నాయి. పంట కోతకు వచ్చిన సందర్భంలో ఇసుకమేటలు వేయండం వల్ల పంట పనికి రాకుండా పోతోంది.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారు 'జలయజ్ఞం' పేరుతో 26 ప్రాజెక్టులను నిర్మించాలని దేశంలోనే అద్భుతమైన నిర్ణయం తీసుకొన్నారు. మంత్రి గారు సమాధానం చెపుతూ, 1986 లెక్కల ప్రకారం తీసుకొంటున్నామని చెప్పారు. 1986వ సంవత్సంలో అప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న చెన్నారెడ్డి గారు 80 కి.మీ గోదావరిగట్ల పరిరక్షణ నిమిత్తం చర్యలు తీసుకొన్నారు. అనంతరం వచ్చిన ప్రభుత్వాలు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. రైతంగానికి సంబంధించిన విలువైన భూములు, పంటలు కోల్పోవడం జరుగుతోంది. గోదావరి నదికి కరకట్టలు ఎంతవరకు ఉన్నాయి,, వాటి సామర్ధ్యం ఏమిటి ? ప్రస్థుతం ఉన్న ఈ కరకట్లను పటిష్టం చేయడానికి ఏమి చేస్తున్నారు. 2006వ సంవత్సరంలో వచ్చిన వరదల వల్ల లక్షలాది ఎకరాలు నీట మునిగి పోయాయి, వ్యవసాయానికి పనికి రాకుండా ఉన్నాయి. ప్రస్థుతం కరకట్ల నిర్మాణం చేస్తే బాగుంటుంది. గోదావరి నదికి సంబంధించిన కరకట్ల నిర్మాణం కోసం కేంద్ర సహాయాన్ని ఏమైనా తీసుకొంటున్నారా? గోదావరి నదిపై కరకట్లను పటిష్టం చేయడానికి కొత్తగా కరకట్ల నిర్మాణం చేసే అవకాశం ఉందా.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య :– అధ్యక్షా, 1953వ సంవత్సరంలో గోదావరి లో 27 లక్షల క్యూసెక్కుల ప్రవాహం నమోదు చేశారు. 1986వ సంవత్సరంలో 36 లక్షల క్యూసెక్కుల ప్రవాహంగా గుర్తించారు. 1986లో వచ్చిన

వరదలను దృష్టిలో పెట్టుకొని ఈ వరద గట్లను 1986వ సంవత్సరం స్థాయికి నిర్మాణం చేస్తున్నా అంతకంటే ఎక్కువగా మరో రెండు మీటర్ల ఎత్తు పెంచాలనే ఆలోచనతో ఇప్పటి వరకు 129 1/2 కి.మీ. కరకట్లను పెంచడం జరిగింది.. మొత్తం గోదావరి జిల్లాలో 535 కి.మీ.. కరకట్ల నిర్మాణం 1953 స్థాయికి ఉంది. బ్యాలెన్స్ అమౌంట్ సుమారు రూ.400 పైచిలుకు 1986వ సంవత్సరం కంటే అత్యధిక నీటి ప్రవాహన్ని గురించి దానికి అనుగుణ ంగా చేపట్టవలసి ఉంది. ఈ రెండు జిల్లాల్లో సుమారు 558 , 548 కోట్ల రూపాయలతో మొత్తం కరకట్ల నిర్యాృణం పూర్తి స్థాయిలో చేపట్టడానికి చర్యలు తీసుకొనే విధంగా ప్రతిపాదనలు తయారు చేశాము. ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో ఉన్న గోదావరి ప్రాంతంలో కరకట్ల నిర్మాణానికి రెండింటికి కలిపి రూ.815 కోట్ల అవసరం ఉంటుంది. దీనిని 22 ప్యాకేజీలుగా గుర్తించి టెండర్లను పిలవడం జరిగింది. 10th January is the last date for receipt of this tenders. 11th Juanuary technical bids ని ఓపెన్ చేస్తారు. 18 జనవరిన ప్రైజ్ బిడ్‌ని ఓపెన్ చేస్తారు. దాని తరువాత ఈ కార్యక్రమాలు చేపడతారు.

గౌరవ సభ్యులు అడిగినట్లు 1986లో వచ్చిన వరద ప్రవాహాన్ని గుర్తించి వెంటనే పూర్తి స్థాయిలో చర్యలు తీసుకొని ఉంటే ఈ సంవత్సరం వచ్చిన ప్రమాద నష్టంకానీ, విపత్తు కానీ అంత ఉండేది కాదని మనవి చేస్తున్నాను. 1987 నుండి 2006 వరకు సుమారు కరకట్ల గురించి రూ.114 కోట్లు ఖర్చు చేస్తే గత రెండు సంవత్సరాల కాలంలోనే రూ.37 కోట్లు ఖర్చు చేసి అదనంగా కరకట్లను బలోపేతం చేశాము. గతంలోనే వీటి నిర్మాణం చేపట్టి ఉంటే ఇంత విపత్తు ఉండేది కాదు. వెంటనే ఈ టెండరు ప్రక్రియను పూర్తి చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయాన్ని కోరాము. ఏదేమైనా టెండరు ప్రక్రియ పూర్తి చేసి పనులను ఈ సంవత్సరంలోనే మొదలుపెట్టే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకొంటోంది.

## ప్రైవేటు జూనియర్ కళాశాలలు అసాధారణ ఫీజులను వసూలు చేయుట

ప్రశ్న నెం. 4. (6635)

సర్వశ్రీ ఎం. పద్మాదేవేందర్ రెడ్డి (రామాయంపేట), ఇ.రాజేందర్ (కమలాపూర్), కె. నగేష్ (ఆలేరు), టి. హరీష్ రావు (సిద్ధిపేట), కె. లింగయ్య (నేరేళ్ల),టి. పద్మారావు (సికింద్రాబాద్)– గౌరవనీయులైన ఉన్నత విద్యా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) ప్రైవేటు, కార్పోరేటు కళాశాలలో ఇంటర్మీడియటు కోర్సులకు ఒక్కొక్క విద్యార్థి నుండి సంవత్సరానికి రూ.25,000/–ల నుండి రూ.50,000/– ల వరకు రుసుమును వసూలు చేస్తున్న విషయం వాస్తవమేనా :

ఆ ) అయితే, ప్రభుత్వం నిర్ణయించిన రుసుమెంద ;

ఇ ) ప్రయివేటు, కార్పోరేటు కళాశాలలలో రుసుము వసూలును క్రమబద్ధీకరించడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?

**ఉన్నత విద్యా శాఖ మంత్రి (శ్రీ పి. వెంకటేశ్వరరావు):**

అ) అత్యధిక రుసుమును వసూలు చేయడానికి సంబంధించి కొన్ని ఫిర్యాదులు అందాయి.

ఆ) ఇంటర్మీడియెట్ విద్య కోసం బోధనా రుసుమును ఈ క్రింది విధంగా నిర్ణయించడం జరిగింది.

రుసుం విధానం

| కేటగిరి | 2005 - 2006 | | 2006 - 2007 | |
|---|---|---|---|---|
| | మొదటి సంవత్సరం | రెండవ సంవత్సరం | మొదటి సంవత్సరం | రెండవ సంవత్సరం |
| ప్రయివేటు ఎయిడెడ్ జూనియర్ కళాశాలలు | రూ. 410 | రూ. 450 | రూ. 451 | రూ.495 |
| ప్రయివేటు అన్-ఎయిడెడ్/ కోఆపరేటివ్ జూనియర్ కళాశాలలు | రూ. 821 | రూ. 903 | రూ. 903 | రూ.993 |

ఇ) అడ్మిషను రిజిస్టర్లను, కళాశాలలు వసూలు చేసిన బోధనా రుసుంలను తనిఖీ చేయవలసిందిగా రాష్ట్రంలోని ఇంటర్మీడియేటు విద్యా బోర్డు ప్రాంతీయ తనిఖీ అధికారులందరికీ ఆదేశాలివ్వడం జరిగింది.

శ్రీమతి ఎమ్. పద్మాదేవేందర్‌రెడ్డి :- అధ్యక్షా, మంత్రిగారి సమాధానం చాలా బాధా కరంగా ఉంది. వేలాది రూపాయల ఫీజులను విద్యార్థుల నుండి కార్పోరేటు, ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలు వసూలు చేసున్నారు. వీరు వందల కోట్ల రూపాయల టర్నోవర్ చేస్తూ, విద్యని వ్యాపారంగా చేస్తున్నారు. పిల్లలపై 'వ్యాట్' కూడా విధించే పరిస్థితులు ఉన్నాయి, అంటే వీరు విద్యని వ్యాపార దృక్పథంగానే చూస్తున్నారన్న విషయాన్ని గమనించాలి. రాష్ట్రంలో దాదాపు రెండున్నర లక్షల మంది విద్యార్థులు ఎస్.ఎస్.సి. పరీక్షల్లో ఉత్తీర్ణత పొందుతున్నారు. ప్రభుత్వం కనీసం 20% కూడా కాలేజీలను ఏర్పాటు చేయడం లేదు. తెలంగాణా ప్రాంతంలో కాలేజీ బిల్డింగ్స్, బోధనా వసతి, సిబ్బంది అసలే లేదు. ఇంత మంది విద్యార్థులు చదువుకొంటున్నప్పుడు మినిమిం స్టాండర్డ్స్ మెయింటేన్ చేయకపోతే ఏట్లా అని అడుగుతున్నాను. ప్రభుత్వం కార్పోరేటు వ్యవస్థను, ప్రైవేటు కాలేజీలను ప్రోత్సహిస్తూ, ప్రభుత్వ కాలేజీలను నిర్వీర్యం చేస్తున్నది. కార్పోరేటు కాలేజీలు వసూలు చేస్తున్న ఫీజుల విషయంలో ప్రభుత్వ నియంత్రణ ఉందా అని అడుగుతున్నాను. మంత్రి గారు సమాధానం చెపుతూ, ఫీజు వసూలు చేసే విషయంలో కొన్ని ఫిర్యాదులు అందాయని అన్నారు. వాటి విషయంలో తీసుకొన్న చర్యలు ఏమిటి? ప్రైవేటు యాజమన్యంపై ప్రభుత్వానికి నియంత్రణ ఉందా? మీకు ఫిర్యాదులు అందితే ఎందుకు చర్యలు చేపట్టలేదు? ప్రైవేటు కళాశాలలను అనుమతించే ముందు ఆంధ్ర ప్రదేశ్ ఎడ్యుకేషన్ యాక్టు 1982 ఉంది. జి.ఓ.28 ఉంది.

మ. 1200

29 జి.ఓ ఉంది. దానిని తుంగలో తొక్కి ఈ విధంగా కాలేజీలకు అనుమతులిస్తున్నారా? ఈ రోజు ప్రైయివేటు కళాశాలల్లో జి.ఓ. 29 ప్రకారం అనుమతి ఇవ్వాలని నియమ నిబంధనలున్నాయి. కానీ నేడు ఈ ప్రభుత్వం వాటిని పాటించడం లేదు. రెండు రూములు, నాలుగు బెంచీలు, రెండు కుర్చీలు ఉంటే చాలు కాలేజీలకు అనుమతి ఇస్తున్నది. ఈ నాడు టీ , కాఫీ సెంటర్సు ఎలా వెలుస్తున్నాయో ఆ విధంగా ఇప్పుడు ఈ కాలేజీలు వెలుస్తున్నాయి. నిజానికి కాలేజీ పెట్టాలంటే 3 లేక 4 ఎకరాల స్థలం ఉండాలి, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉండాలి, డిపాజిట్స్ చెల్లించాల్సి ఉంటుంది. అలాంటి నియమ నిబంధనలు ఉండగా అవేవీ లేకుండా ఈ నాడు కాలేజీలకు ప్రభుత్వం అనుమతిని ఏ విధంగా ఇస్తున్నది? అసలు 29 జిఓ ను వారు పాటిస్తున్నారా లేదా అన్న విషయాన్ని మంత్రి గారు తెలియజేయాలి.

ముఖ్యంగా స్ట్రెస్ విషయంలో మనం గమనించినట్లైతే , ఈ రోజు విద్యార్థులకు కాలేజీలలో మానసిక ఒత్తిడి చాలా ఎక్కువగా ఉంటోంది. తమ పిల్లలకు మంచి భవిష్యత్తు ఉంటుందన్న ఆలోచనతో తల్లిదండ్రులు ఎక్కువ ఫీజులు కట్టి కాలేజీలలో చేరుస్తుంటే, అక్కడ సూర్యుడు ఉదయించక ముందే చదువుకు బయలు దేరిన విద్యార్థి, సూర్యాస్తమయం గడచిన 4 లేక 5 గంటల వరకూ చదువు సాగించవలసి వస్తున్న పరిస్థితులు ఈ నాడు ఉన్నాయి. వారికి వేరే ఎటువంటి కల్చరల్ యాక్టివిటీస్ ఉండటం లేదు. దానితో వారు మానసిక ఒత్తిడికి లోనవుతున్నారు. వారు ఎంత చదివినప్పటికీ, ఇంకా ఏదో సాధించలేదని ఆ మేనేజ్ మెంట్ – వారిపై ఒత్తిడి తేవడమే కాకుండా, డీ గ్రేడ్ చేస్తున్నారని కూడా విద్యార్థులు అంటున్నారు. ఆ విధమైన మానసిక ఒత్తిడి మూలంగా వారు ఆత్మహత్యలు చేసుకున్న పరిస్థితులు నేడు కలుగుతున్నాయి. ఈ రోజు చేనేత కార్మికులు, రైతుల ఆత్మహత్యలు ఏ విధంగా జరుగుతున్నాయో వాటితో సరిసమానంగా విద్యార్థులు కూడా చదువులోని ఒత్తిడితో ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. 174 మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారు.

ఈ విషయమై ప్రభుత్వం 3 సంవత్సరాల క్రితం వీరారెడ్డి గారిని కమీషనర్‌గా అపాయింట్ చేస్తూ ఒక కమీషన్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. కమిషన్ ఏర్పాటు చేయబడింది గాని, అది ఇంత వరకూ బయటకు రాలేదు. దానిని తుంగలో తొక్కారు. అసలు ఆ కమిషను ఇచ్చిన రిపోర్టు ఏమిటి? ఆ రిపోర్టు ప్రకారం కాలేజీలు పని చేస్తున్నాయా?

ఉదాహరణకు, శ్రీ చైతన్య కాలేజీలను తీసుకుంటే, అవి చాలా దారుణమైన పరిస్థితులలో ఉన్నాయి. మిస్‌ర్యాంకింగ్ కూడా నడుస్తున్నది. వేరే కాలేజీలలో చదివే వారిని తమ వద్ద చదివినట్లుగా చెప్పి, ర్యాంకులు చూపుతున్నారు. దీని మీద రిట్ పిటిషను కూడా వేయబడింది.

మిస్టర్ స్పీకర్ : లాస్ట్ సప్లిమెంటరీ.

శ్రీమతి ఎం. పద్మా దేవేందర్ రెడ్డి : నెంబర్ 14894/2005 లో ప్రిన్సిపల్ సెక్రటరీ గారు ఒప్పుకున్నారు. శ్రీ చైతన్య కాలేజీలో చదువుతున్న పిల్లలకు 11 మందికి కాలేజీలో చదవకపోయినా ర్యాంక్ ఎలాట్ చేయడం జరిగిందని, దాని మీద హైకోర్టులో కేసు వేయడం జరిగింది. హైకోర్టు కేసు ఆర్డరు ప్రకారం శ్రీ చైతన్య కాలేజీలో ఏదైతే అనుమతి ఇచ్చారో దాని కన్న ఎక్సెస్‌గా అనుమతి ఇవ్వడం జరిగింది. 20 కాలేజీల గురించి కూడా కోర్టు ఆర్డర్సు ఉన్నాయి. అదే విధంగా ఆ కాలేజీలో చదువుతున్న విద్యార్థులు అనుమతించిన

స్ట్రెంగ్త్ కంటే ఎక్కువ మంది ఉన్నారు. సెక్షన్సు కూడా ఎక్కువ ఉన్నాయి. ఎక్కువ సెక్షన్సును మెయింటెయిన్ చేస్తున్నారు. ఒక సెక్షనులో 100 మంది విద్యార్థులు ఉంటున్నారు. ఈ విధంగా కాలేజీలు ఉంటే, ఈ ప్రభుత్వానికి కాలేజీలపై నియంత్రణ ఎక్కడుంది? ఇలాంటి కాలేజీలు చాలా ఉన్నాయి. ఇటువంటి సమయంలో వీటిపై కఠినమైన చర్యలు తీసుకుంటున్నారా? ఫైనాన్సుకు సంబంధించి, పెనాల్టీ వేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్ : స్పెసిఫిక్‌గా క్వశ్చన్ అడగండి.

శ్రీమతి ఎం. పద్మా దేవేందర్ రెడ్డి : స్పెసిఫిక్ గానే అడుగుతున్నానండి. ఒక కాలేజీకి పది బ్రాంచీలు నడుస్తున్నాయి. మరి వాటికి ఏ విధంగా అనుమతి ఇస్తున్నారు? ఏమన్నా అంటే, కేవలం పెనాల్టీ వేస్తున్నామని చెబుతున్నారు. దొంగతనం చేయమని ఆర్డరు ఇచ్చి, దాని పైన 10 శాతం పెనాల్టీ తీసుకుంటే సరిపోతుందా అధ్యక్షా? ఇలా పిల్లల భవిష్యత్తులతో ఆటలు ఆడుతున్నవారి మీద కఠిన చర్యలు తీసుకుంటారా లేదా అన్నది మా ప్రశ్న.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వర రావు : అధ్యక్షా, కాలేజీలకు పర్మిషన్లు ఇవ్వడంలో రూల్సుకు విరుద్ధంగా నడుస్తున్నామని గౌరవ సభ్యురాలు ఆరోపణ చేశారు. 114 జీవో అని చెప్పి, కొత్తగా ఒక జీవో వచ్చింది. దాని ప్రకారం 220 మంది ఎస్ఎస్‌సి పాసైన స్టూడెంట్సు ఉంటే పర్మిషను ఇవ్వాలని, వేరే నియమ నిబంధనలు – 800 చదరపు గజాల బిల్డింగు ఉండాలని, అలా ఉంటేనే శాంక్షను చేస్తున్నాము. కాబట్టి, ఈ విషయంలో ఎక్కడా తప్పులు జరగడం లేదు. అనుమతించేటప్పుడు ఆర్ఐఓలను అక్కడకు పంపి, రిపోర్టు తీసుకుని, బిల్డింగు ఎంక్వయిరీ చేయించి, తర్వాత వారు ఇంటర్మీడియెట్ బోర్డుకు కట్టవలసిన ఫైనాన్స్ తీసుకున్న తర్వాతనే కాలేజీలకు శాంక్షను చేయడం జరుగుతోంది. కాబట్టి శాంక్షను చేయడంలో ఎక్కడా తప్పు లేదని మనవి చేస్తున్నాను.

తర్వాత కాలేజీలలో ఎక్కువ ఫీజు వసూలు చేస్తున్నారని వారంటున్నారు. నేను ఇందాకా చెప్పిన ప్రకారం ట్యూషను ఫీజుకు నియంత్రణ ఉంది. గవర్నమెంటు చెప్పిన ప్రకారం రూ. 903 ఫీజు ప్రైవేటు, ఎయిడెడ్, అన్‌ఎయిడెడ్ కాలేజీలలో ట్యూషన్ ఫీజు తీసుకుంటున్నాము. దాని కన్నా ఎక్కువ ఫీజు వసూలు చేయడానికి అవకాశం లేదు. చైతన్య కళాశాలలో గాని, నారాయణ కళాశాలలో గాని, కార్పొరేట్ కళాశాలల్లో గౌరవ సభ్యురాలు ఫీజులు ఎక్కువ వసూలు చేస్తున్నారని అన్నారు. అలా జరగడం లేదు. ఫీజులు ఎక్కువ తీసుకుంటున్నారు అంటే, ఆ పరిస్థితులు నాలుగైదు రకాలు. 540 మార్కుల కంటే ఎక్కువ మార్కులు వచ్చిన వారికి ఫ్రీగా చదువు చెబుతున్నారు. తక్కువ వస్తే, 500 మార్కుల వరకూ వచ్చిన వారికి గ్రేడ్ తీసుకుని, 90 శాతం నుంచి, 30 శాతం వరకూ ఫీజులు తగ్గిస్తున్నారు. చైతన్య కాలేజీ వారి నుంచి మాకు వచ్చిన సమాచారం ప్రకారం వారు రూ. 41,083 ఫీజు వసూలు చేస్తున్నారని బ్రోచర్ వచ్చింది. ట్యూషన్ ఫీజు కంటే ఎక్కువ ఫీజు ఎక్కడా కూడా వసూలు చేయడం లేదు. గవర్నమెంటు నియంత్రించిన ప్రకారం రూ.903 వసూలు చేస్తున్నారు. మెస్ ఛార్జెస్ గాని, ఎకామొడేషన్ చార్జెస్ కాని, బిల్డింగ్, స్టేషనరీ, ప్రింటింగ్ మెటీరియల్ ఎక్స్‌ట్రా క్లాసెస్ కాంపిటీటివ్ ఎగ్జామినేషన్స్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ ఎడ్మినిస్ట్రేషన్ ఫీజు, లైబ్రరీ మరియు ల్యాబ్ ఫీజులని వేరే వేరే రకాల ఫీజులు తీసుకుంటున్నారు. ఈ విషయంలో గౌరవ సభ్యురాలు చెప్పినట్లు, పర్టిక్యులర్‌గా నియంత్రణ అనేది లేదు. దీని మీద ప్రభుత్వం ఎంసెట్ కోచింగ్ ఆల్ ఇండియా ఎంట్రన్స్ ఎగ్జామినేషన్స్ కోచింగ్

అనేది ఉండటం మూలంగా ఇందులో ట్యూషన్ ఫీజు ఇంటర్మీడియెట్ బోర్డుకు వారు చెప్పిన ప్రకారమే తీసుకుంటూ, మిగిలిన వాటికి ఎక్స్‌ట్రాగా తీసుకుంటున్నారు.

దీనిని ఏ విధంగా నియంత్రణ చేయాలన్నది ప్రభుత్వం ఆలోచన చేస్తున్నది. గౌరవ సభ్యురాలు చెప్పిన సూచనలను దృష్టిలో పెట్టుకుని అందుకు ఏ విధంగా మెకానిజాన్ని రెగ్యులేట్ చేయాలో అన్న విషయాన్ని ప్రభుత్వం ఆలోచిస్తున్నది. అడ్వకేట్ జనరల్‌తో లా డిపార్టుమెంటుతో చర్చించి, చేయడం జరుగుతుంది. ఈ విషయంపై సుప్రీం కోర్టులో కొన్ని కేసులు ఉన్నాయి. వాటి ప్రకారం లా డిపార్టుమెంటుతో సంప్రదించి, ఈ ఫీజు స్ట్రక్చరు ఏ విధంగా చేయాలన్న విషయం ఎంసెట్ కోచింగుకు ఏ విధంగా తీసుకోవాలన్న విషయం గురించి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. గౌరవ సభ్యురాలు చెప్పినట్లు వారి సూచనలను తీసుకుంటాము. ఆర్ఐవోలు ఎంక్వయిరీ చేస్తున్నారు. శ్రీ చైతన్య కళాశాలలకు సంబంధించి, హైకోర్టు రిట్ పిటిషన్సు ఉన్నాయి. గవర్నమెంటుకు సమాచారం వచ్చిన తర్వాత వారి మీద కేసులు బుక్ చేయడం జరిగింది. ఆ విధంగా చర్యలు తీసుకుంటున్నాము. ఎక్కువ మంది విద్యార్థులు, ఎక్కువ సెక్షన్సు ఉన్నాయని హైకోర్టులో పాయింట్ అవుట్ చేసింది. దాని మీద ఎంక్వయిరీకి ఆర్ఐవో లను పంపించడం జరిగింది. వారి నుండి రిపోర్టు వస్తుంది. మేము ఎక్స్‌పెక్ట్ చేస్తున్నాము. ఆ రిపోర్టు రాగానే తప్పకుండా సంబంధిత కళాశాలల మీద చర్యలు తీసుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. చర్యలు ఏం తీసుకున్నారని వారు అడుగుతున్నారు. చర్యలు తీసుకునేటప్పుడు ఆ కాలేజీ సంబంధితులు డబ్బులు ఎక్కువగా వసూలు చేయడం తదితర అక్రమాలు జరిగితే, తప్పకుండా షో కాజ్ నోటీసులు ఇచ్చి, పెనాల్టీ ఇంపోజ్ చేసి, వారిచ్చిన సమాధానం సంతృప్తికరంగా లేకపోతే, ఆ కళాశాల అఫిలియేషన్‌ను రద్దు చేయడం జరుగుతుంది. ప్రభుత్వం ఇందులో వెనుకంజ వేయదు.

మిస్టర్ స్పీకర్ : మీరు ఎంత చెప్పినా మళ్లీ ఆమె ప్రశ్న అడుగుతూనే ఉంటారు.

శ్రీమతి ఎం. పద్మాదేవేందర్ రెడ్డి : అధ్యక్షా, నేను అడిగిన ప్రశ్నకు సమాధానం రాలేదు. ఫీజు రూ.900 అన్నారు. రూ.39,000 అదనంగా అనడంతో మాకు అర్థమైంది వారి మీద ప్రభుత్వానికి ఎంత నియంత్రణ ఉందోనని. కాబట్టి, ప్రభుత్వం రూ.900 అని నిర్ణయిస్తే రూ.39 వేలు అదనంగా చైతన్య కాలేజీలు కలెక్టు చేస్తున్నాయని మంత్రి గారు ఒప్పుకున్నారు. చాలా సంతోషం.

మ.12.10

ఒక్క కాలేజీ పేరు మీద అన్ని కాలేజిలకు అనుమతి ఇవ్వవచ్చా? హైకోర్టులో పిటిషన్ డిస్‌పోజ్ అయిన తరువాత అదర్‌సైడ్ సుప్రీం కోర్టుకు వెళ్లినప్పుడు ప్రిన్సిపల్ సెక్రటరీగారు రెస్పాండెంట్‌గా ఉన్నప్పుడు కౌంటర్ ఎందుకు ఫైల్ చేయలేదు? 84 కాలేజీలకు శ్రీచైతన్యకు పర్మిషన్ ఇవ్వడం జరిగింది. దాంట్లో 20 కాలేజిలను డిరికగ్నైజ్ చేయమని స్పెసిఫిక్‌గా మెన్షన్ చేశారు. శాంక్షన్ స్ట్రెంగ్త్ , అడ్మిటెడ్ స్ట్రెంగ్త్ ఉన్నది. ఇంత క్లియర్ పిక్చర్ ఉన్న తరువాత ఆర్ఐఒల మీద ఆధారపడడం అంత మంచిది కాదు. ఆర్ఐఒల ఫెయిల్ అయినారని విషయం స్పష్టం అవుతుంది. ఆర్ఐఒలు మీద ఆధారపడకుండా మంత్రిగారు ఏమైనా ఎంక్వైరీ వేయించే పరిస్థితులు ఉన్నాయా ప్రత్యేకంగా తెలియచేయాలని కోరుతున్నాను.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు: అధ్యక్షా, ఆర్‌ఐఒలు అంటేనే ఎంక్వైరీ జరిపేటటువంటి వాళ్లు తప్పకుండా ఆర్‌ఐఒలు ఎంక్వైరీ చేస్తారు. హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను తూచా తప్పకుండా అమలు చేయిస్తాము. దానిలో ఎటువంటి చర్యలకు కూడా వెనుకాడే పరిస్థితి లేదు. తప్పకుండా రిపోర్టు వస్తుంది. ఒకవేళ సభ్యురాలు అన్నట్టుగా ఆర్‌ఐఒల నుండి రిపోర్టు తప్పుడు రిపోర్టు వచ్చిన ట్లు భావించినట్లయితే ప్రభుత్వం అయినా సరే ఇంటర్‌మీడియట్‌బోర్డు సెక్రటరీని పంపించి ఆ కాలేజిలను తనిఖీ జరిపించడానికి కూడా ప్రభుత్వానికి ఎటువంటి అభ్యంతరం లేదని నేను ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

## ప్రకటనలు

### 1. ప్యానల్ స్పీకర్ల నియామకము గురించి

MR. SPEAKER: I am to announce to the House that I have nominated the following Members to be on the Panel of Chairmen for 8th Session:

Sri U. Purushotham Reddy
Sri B. Veda Vyas
Smt. G. Kuthuhalamma
Sri Nadendla Manohar
Sri D. Narendra Kumar
Sri A. Govinda Naik

### 2. శాసనసభ్యులు శ్రీ జి.సాయన్న అరెస్టు మరియు విడుదల గురించి

I am also to announce to the House that Sri G. Sayanna, MLA along with others were arrested at about 14.25 Hours on 07.12.2006 in Crime No. 787/2006 under section 151 Cr.P.C. while staging a dharna at Telugu Talli Statue opposite Andhra Pradesh Secretariat violating the prohibitory orders. Later he was released on bail on the same day.

All the papers are deemed to have been laid on the table of the House.

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

1. A copy of the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Ordinance, 2006 (A.P. Ordinance No.11 of 2006), as required under Clause 2(a) of Article 213 of the Constitution of India.

2. A copy of the Andhra Pradesh Assigned Lands (Prohibition of Transfers) (Amendment) Ordinance, 2006 (A.P. Ordinance No. 10 of 2006), as required under Clause 2(a) of Article 213 of the Constitution of India.

3. A copy of the Andhra Pradesh School Education (Community Participation) (Amendment) Ordinance, 2006 (A.P. Ordinance No. 9 of 2006), as required under Clause 2(a) of Article 213 of the Constitution of India.

4. A copy of the Andhra Pradesh Government Property (Preservation, Protection and Resumption) Ordinance, 2006 (A.P.

Ordinance No. 12 of 2006), as required under Clause 2(a) of Article 213 of the Constitution of India.

All the papers are placed on the table of the House.

## సభా సమక్షంలో పెట్టిన పత్రములు

A copy of the Report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 10th Dcember, 2006.

Rest of the questions are postponed.

Now Tea Break for ten minutes.

(The House than adjourned at 12.14 Noon for Tea)

(తేనీటి విరామానంతరం సభ 12.32 నిమిషములకు తిరిగి సమావేశమైనది)
( గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

## ప్రభుత్వ తీర్మానం
## బీడి కార్మికుల గురించి

(ఆమోదించడమైనది)

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, బీడీ కట్టలపై పుర్రెగుర్తును జులై నెల 5వ తేదీన కేంద్రప్రభుత్వానికి సంబంధించిన ఒక గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం వచ్చే సంవత్సరం ఫిబ్రవరి నెల ఒకటవ తేదీనుండి అమలుచేయాలని నిర్ణయించటం జరిగింది. ఆ నోటిఫికేషన్ నంబర్ 297. ఆ నోటిఫికేషన్ కూడా in pursuance of a law enacted by Parliament in the year 2003. అధ్యక్షా, దీని పూర్వాపరాలలోకి మనం వెళితే దీనికి కారణం ఎవరో, అప్పుడు ఏ ప్రభుత్వాలు ఉన్నాయో, నోటిఫికేషన్ ఇచ్చినప్పుడు ఏ ప్రభుత్వాలు ఉన్నాయో అనే విషయాలలోకి పోకుండా ఉంటే మంచిదని నేను అనుకుంటున్నాను. మనం ఏవైతే మాట్లాడాలని అనుకున్నామో అవన్నీ అందరం మాట్లాడాము. Let us not bring all that here. ఈ రోజు ఈ పరిస్థితి రావటానికి కారణం ఎవరో, ఏయే సమయాల్లో ఇవి వచ్చాయనే మంచి చెడులలోకి పోకుండా, in my view, పాతవి అన్నీ ప్రక్కనపెట్టి ఈనాడు ఉన్న ఈ పరిస్థితినుండి బీడీ పరిశ్రమ గట్టెక్కటానికి మనం తీసుకోవలసిన చర్యలకే లిమిట్ చేసుకుంటూ చర్చను తొందరగా ముగించటానికి ప్రయత్నించినప్పుడే పరిష్కార మార్గాలు కన్పిస్తాయి. మొట్టమొదట ఈ సమస్యగురించి నాకు కాదు, సభలో ఉన్న చాలామందికి తెలియదు. నవంబర్ 10, 12 తేదీలలో తెలిసింది. ఈ సమస్య ఉందనే విషయమే నాకు తెలియదు. చాలామంది కూడా అదే పరిస్థితిలో ఉన్నారనే నేను అనుకుంటున్నాను. బీడీ త్రాగటం మంచిదని ఏ ఒక్కరూ అనరు. బీడీ త్రాగమని ఏ తల్లి తన కొడుకుకు చెప్పదు. కాని మన రాష్ట్రంలో బీడీ పరిశ్రమపైన ఆధారపడినవారు దాదాపు 15 లక్షలమంది ఉన్నారు. భారతదేశం మొత్తంలో దీనిపై ఆధారపడినవారు సుమారు 3 కోట్లమంది ఉన్నారు. ఈ బీడీ పరిశ్రమ పూర్తిగా మూతపడే పరిస్థితి ఉత్పన్నమైతే దీనిపై ఆధారపడిన లక్షలాదిమంది, కోట్లాదిమంది ఉపాధికి ఇబ్బంది వస్తుందనే ఉద్దేశ్యం మాకు ఉన్నది. ఒకరెవరైనా చనిపోయిన సందర్భంగా దినం జరుగుతుందనే ఉత్తరం మనకు వస్తే, ఫలానా రోజు దశదిన కర్మ ఉందని నల్ల ప్రింట్‌తో మనకు వస్తుంది. ఆ ఉత్తరం చూసి ఏ తారీఖున దశదిన కర్మ ఉన్నదో మనసులోనే నోట్ చేసుకుని ఆ ఉత్తరాన్ని చించేస్తాము. అదేవిధంగా బీడీకట్టలపైన పుర్రెగుర్తు ఉంటే ఆ పుర్రెగుర్తులను జేబులో పెట్టుకుని తిరగటానికి ఏ ఒక్కరూ కూడా సిద్ధపడరు. కనుక ఆ పరిశ్రమ పూర్తిగా మూతపడే పరిస్థితి వస్తుంది. తత్ఫలితంగా చాలా నష్టం వస్తుంది.

మనందరం మహిళా సాధికారత అంటున్నాము. చాలామంది బీద మహిళలు దీనిపై ఆధారపడి బ్రతుకుతున్నారు. మహిళా సాధికారతను పెంచే ప్రక్రియ చేపట్టాలి. ఈ పరిశ్రమపై ఆధారపడి చాలామంది

ఉన్నప్పుడు ఇంతమందీ ఒకే రోజు ఉపాధి కోల్పోయే పరిస్థితి వస్తుంది. మొన్న జరిగిన కరీంనగర్ ఎన్నికలలో ఈ సమస్య ప్రధానంగా ప్రస్తావనకు వచ్చినప్పుడు అన్ని రాజకీయ పార్టీలు ఒక్క త్రాటిపై నిలబడి ఈ సమస్యకు పరిష్కారం కనుగొనాలని, బీడీ కట్టలపై పుర్రెగుర్తు వేస్తే ఈ పరిశ్రమ మూతపడే పరిస్థితి వస్తుంది కాబట్టి దీనిని తీసివేయవలసిన అవసరం ఉన్నదనే విషయం ప్రస్తావించటం జరిగింది. అందరూ ఈ కార్యక్రమాన్ని చేయాలని చాలా గట్టిగా నినదించారు. కేంద్రంలో యు.పి.ఎ. గవర్నమెంట్ ఉన్నది కాబట్టి మేము కూడా మా తరఫున గట్టి ప్రయత్నం చేశాము. ఫిబ్రవరి 1 నుండి ఈ చట్టం అమలులోకి రాకుండా, నోటిఫికేషన్ 297 అమలులోకి రాకుండా కేంద్ర మంత్రిగారు దీనిని 6 మాసాలపాటు పోస్ట్‌పోన్ చేసేట్లు చేశాము. ఈ 6 మాసాల సమయంలో ఈ సమస్య పరిష్కారానికి ఏ విధమైన మార్గాలు ఉన్నాయో వెదుకుదాము.

అన్ని రాజకీయపార్టీలు సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాయి. పుర్రెగుర్తును తీసివేసి స్టాట్యుటరీ వార్నింగ్ పెడితే సరిపోతుందని బీడీపరిశ్రమకు సంబంధించిన పరిజ్ఞానం ఉన్నవారు అంటున్నారు. 20% సైజుకంటే పెద్దగా ఉండకుండా స్టాట్యుటరీ వార్నింగ్ వ్రాతపూర్వకంగా ఉంటే ఇబ్బంది ఉండదని, శవం , పుర్రెగుర్తు లేకుండా చేయాలని చాలా గట్టిగా అడుగుతున్నాము. అన్ని రాజకీయ పార్టీలు ఏకోన్ముఖంగా అడుగుతున్నాయి కాబట్టి ఆవిధంగా చేయటానికి కేంద్రం త ప్పనిసరిగా సానుకూలంగా స్పందిస్తుందని ఆశిస్తున్నాను. ఇది చాలా జిల్లాలలో, చాలా రాష్ట్రాలలో ఉన్నటువంటి సమస్య. ఆస్కార్ ఫెర్నాండెజ్‌గారితో నేను మాట్లాడినప్పుడు ప్రణవ్ ముఖర్జీగారి కాన్‌స్టిట్యుయెన్సీలో కూడా ఈ సమస్య చాలా ఎక్కువగా ఉన్నదని తెలిపారు. వారందరూ కూడా అడుగుతున్నారు. ఈ సమస్య ఇంత ప్రధానంగా వస్తుందని బిల్లు పాస్ చేసినప్పుడు అనుకుని ఉండరు. ఏదైనా ఈ సమస్య తీవ్రత చాలా ఎక్కువగా కనపడుతోంది కనుక పరిష్కార మార్గాలు చూడాలి. బొమ్మ అయితే తప్పనిసరిగా తీసివేయాలని అందరం అడుగుతున్నాము. తప్పనిసరిగా పరిష్కరించే దిశగా ఆలోచన చేస్తామని అంటున్నారు. ఈ పుర్రె బొమ్మ, శవం బొమ్మ తీసివేయాలనే విషయంలో ఏ ఒక్కరికీ అభిప్రాయభేదం లేదు కాబట్టే బి.ఎ.సి.లో ఈ విషయమై ఒక రిజల్యూషన్ చేద్దామని నిర్ణయించటం జరిగింది. ఈ రిజల్యూషన్‌ను మనందరం ఏకగ్రీవంగా ఆమోదించి కేంద్రప్రభుత్వానికి పంపించి అన్ని పార్టీలకు చెందినవారము కేంద్రప్రభుత్వంతో మాట్లాడి ఎంత తొందరగా ఈ సమస్యను పరిష్కరించుకోగలిగితే అంత తొందరగా పరిష్కరించుకోవాలి. ఈ ఉద్దేశ్యం అం దరికీ ఉంది కాబట్టే ఫిబ్రవరి 1 నుండి ఇది అమలులోకి రాకుండా చర్య తీసుకున్నాము. 6 నెలలు పోస్ట్‌పోన్ చేశారు కాబట్టి ఈ సమస్యను పరిష్కరించుకోవటానికి మనకు కొంత సమయం దొరికింది. న్యాయపరంగా, చట్టబద్ధంగా దీనిపై చర్యలు తీసుకోవటానికి అవకాశం ఉన్నది. కేంద్రప్రభుత్వాన్ని కోరే విషయంలో మనందరం కృషిచేయాలని అన్ని రాజకీయపక్షాలను కోరుతు ఒక చిన్న రిజల్యూషన్‌ను మూవ్ చేస్తున్నాను.

మ.12.40

DR. Y.S RAJASEKHARA REDDY : I beg to move:

"Having regard to the concerns and apprehensions of lakhs of Beedi workers, without compromising the public health concerns, the House unanimously resolves to recommed to the Government of India to exempt the Beedi Industry from the pictorial depiction of skull and bones sign in the mandatory health warning as prescribed by the Government of India in the Notification published in the Gazette of India, No.297, dated 5-7-2006."

MR. SPEAKER : Resolution moved.

డా.వై. ఎస్.రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, నేను ఇంతకుముందే మాట్లాడాను. రిజల్యూషన్ యొక్క ఇంట్రడక్షన్ మరియు రిజల్యూషన్ కాపీలు మీ అందరికీ ఇచ్చాను. నేను తెలుగులో మాట్లాడాను కాబట్టి మళ్లీ ఆ విషయాలలోకి వెళ్లను. ది రిజల్యూషన్ ఆఫ్ బీడీ వర్కర్స్ అని మీకు ఇచ్చిన దానిలో ఉంది. ఐ బెగ్ టు మూవ్‌దట్ ది రిజల్యూషన్ ..... అని మళ్లీ చదవటం, I do not think it is necessary now. ఎందుకంటే ఆ జిస్ట్ అంతా తెలుగులో మాట్లాడాను కాబట్టి అది అవసరం లేదని ఒట్టి రిజల్యూషన్ పోర్షనే చదివాను. I request the House to adopt the Resolution unanimously.

(సభలో హర్షధ్వానాలు వినిపించాయి)

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, కొద్ది సమయం ముందుగా రోశయ్య గారు చెప్పారు. ఏమనంటే అన్ని పార్టీలతో కన్‌సల్ట్ చేస్తామన్నారు. టీ బ్రేక్ సమయంలో అట్లా కన్‌సల్ట్ చేసివుంటే బాగుండేదని నా అభిప్రాయం.

శ్రీ కె.రోశయ్యః అధ్యక్షా, బహుశా బాబు గారు ఉన్నారో, లేరో ....... కేవలం చర్చించటం కోసం నిలుపుదల చేస్తామంటే ఎట్లా? ఇట్లా ఎప్పుడూ చేయలేదన్నారు. నేను రెండు నిమిషాల్లో రిజల్యూషన్ తయారు చేసి పెడతానంటే ఒక సెకండ్‌లోనే ఇంకా రిజల్యూషన్‌రాలేదే అన్నారు. నేను మాట్లాడుతూనే అభ్యర్థించాను వారిని. మీరే తీర్మానం పెట్టండి అని అంటే మీ ఒత్తిడి మేరకే పెట్టాను. కనుక మీరు అప్పుడు లేకపోతే దయచేసి మీ పక్కనున్న దేవేందర్ గౌడ్ గారున్నారు. వారిని అడగండి. నేను మాట్లాడి పెడతానని అప్పుడు కూడా చెప్పాను. మేము మాకు తోచిన భాషలో కాకుండా అందరికీ చూపించిన అనంతరం మీరు కూడా ఏమైనా సలహాలు చెపుతారేమోనని, భాషను మెరుగుపరుస్తారేమోనని, ఆలోచన మెరుగుపరుస్తారేమోనని అప్పుడు చెబితే అట్లా కాదని అంటిరే..... జనార్ధన రెడ్డి గారు గట్టిగా అరిచారు. మిగతా అందరు కూడా మాట్లాడారు. ఇప్పటికిప్పుడు పెడతారా లేదా అంటే అప్పటికప్పుడు రెండు నిమిషాల్లో రిజల్యూషన్ ఇచ్చాం.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః రోశయ్య గారూ, మేం కూడా అప్పుడు ఉన్నాం. ఇప్పుడే రెండు నిమిషాల్లో పెడతామన్నారు. మేం పెట్టమన్నాం. కాదు చర్చ జరిపి పెడతామన్నారు కదా సరే మళ్లీ పిలుస్తారనుకున్నాం. నిన్న మీరు చెప్పింది...... నిన్న, ఈ రోజు కూడా మీరు వెయిట్ చేసింది అందరితో చర్చించి పెట్టటానికే వెయిట్ చేశామన్నారు. ఇప్పుడు పన్నెండున్నర దాటింది. ఇన్ని గంటలయినా మీకు చర్చ జరపటం కోసం సమయం దొరకలేదంటే దానిని బట్టి అర్థమవుతుంది. ఒకసారి చర్చ జరిపివుంటే ఇంకా బెటర్‌గా ఉండేదని చెప్పాం అంతవరకే.

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డిః అధ్యక్షా, ఇది మరీ అన్యాయంగా ఉంది. మీరు కూడాఅన్నారు. ఈ ఫ్లోర్ ఆఫ్ ది హౌస్‌లో.... క్వశ్చన్ అవర్ అవుతూనే టీ బ్రేక్‌లో నన్ను కలిసి, నా దగ్గరకు వచ్చి గవర్నమెంట్ రిజల్యూషన్‌కి ఏమైనా మార్పులు, చేర్పులు చేయవలసివుంటే అక్కడ చూసి ఏకగ్రీవంగా డ్రాఫ్ట్ రిజల్యూషన్ పై ఏమైనా సజెషన్స్ వుంటే చేయమని చెప్పడం జరిగింది. మాకు ఇప్పటికైనా అభ్యంతరం లేదు. ఇందులో ఎటువంటి భేషజాలకు పోనవసరం లేదు. ఇంతకంటే బెటర్ టర్మినాలజీ కాని, ఇంకొకటి కాని, భాషా ప్రయోగం కాని, లేకపోతే ఇంకా ఎక్కువ ప్రయోజనాలు సాధించేదానికి కాని మీరు సజెస్ట్ చేయండి. మాకు ఏ విధమైన అభ్యంతరం లేదు. There is nothing for us to go back.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, ఏదైతే ఈ రోజు మనందరం మాట్లాడుకుంటున్నామో ఈ బీడీ పరిశ్రమ మీద ప్రత్యక్షంగానో పరోక్షంగానో మన రాష్ట్రంలో 15 లక్షల మంది ఆధారపడుతున్నారు. ఇందులో కూడా 90, 95 శాతం దగ్గర దగ్గరగా మహిళలున్నారు. ఉత్తర తెలంగాణా ప్రాంతంలో ఎక్కువ మంది దీనిపై ఆధారపడటం జరిగింది. ఆ విధంగా మన రాష్ట్రంలో చెప్పాలంటే వారి గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు బీడీ పరిశ్రమ ఒక లైఫ్‌లైన్‌గా ఉంది.ఇదివాస్తవం.ఒక విధంగా చూస్తే చాలా మంది పని లేకుండా ఉన్నవారు కాని, చాలీచాలని వేతనాలతో బ్రతుకుతున్న వారు కాని ఈ బీడీ పరిశ్రమ కార్మికులుగా ఆధారపడి బ్రతుకుతున్నారు. అలాంటి వారంతా ఈ రోజున రోడ్డు మీద పడే పరిస్థితి వచ్చింది. ఇంతకాలం వరకు మనం రైతుల, చేనేత కార్మికుల ఆత్మహత్యలేచూశాం . కాని ఇటీవల కాలంలో బీడీ కార్మికుల ఆత్మహత్యలు కూడా స్టార్ట్ అయ్యే పరిస్థితి వచ్చింది. ఇది ఒకరోజులో వచ్చింది కాదు. రాష్ట్రంలో మీరు చూస్తే 1950 నుంచి బీడీ పరిశ్రమ ప్రారంభమయ్యింది. 1980కి ఇది భారీగా విస్తరించింది. నిజామాబాద్ జిల్లాలో మూడు లక్షల 50 వేలు, కరీంనగర్ జిల్లాలో రెండు లక్షల 50 వేలు, వరంగల్ జిల్లాలో లక్ష మంది ఉన్నారు. ఇంకా ఆదిలాబాద్, మెదక్, మహబూబ్‌నగర్ జిల్లాలలో ఈ పరిశ్రమ పైన చాలామంది ఆధారపడి వున్నారు. ఇప్పుడు ముఖ్యమంత్రి గారు చెప్పినట్లు అన్నిరాజకీయ పార్టీలు కూడా దీనిపైన శ్రద్ధ చూపించాల్సిన అవసరముంది. కేంద్రప్రభుత్వం చాలా అడమెంట్‌గా ఉండే పరిస్థితులు మనం చూశాం . అందుకనే మనందరం కూడా ఆందోళన తెలియజేయడమే కాకుండా వాస్తవాలు కూడా ప్రజలకు తెలియాలి. కేంద్రంపైన ఒత్తిడి తేవలసిన అవసరముంది. ఆ దృష్టితో నేను ఈ విషయాలన్నీ మీ దృష్టి తెస్తున్నాను. ఇంకొక విషయం ఈ ఇష్యూ ఇటీవల జరిగిన ఎన్నికలలో మెయిన్ పాయింట్‌గా చర్చ జరిగింది. డిబేట్ జరిగింది. ప్రజలు నిలదీస్తే అన్ని రాజకీయ పార్టీలం కమిట్ అయ్యాం. కమిట్ అయ్యాం కాబట్టి దీనిపైన మనందరం రిజల్యూషన్ పాస్ చెయ్యాల్సిన అవసరముంది. ఇది కూడా మీరు గుర్తు పెట్టుకోవాల్సిన అవసరముంది. ఇప్పుడు ముఖ్యమంత్రిగారు దీనిలో skull and bones రెండు మాత్రమే పెట్టారు. కాని అందులో శవం గుర్తు కూడా ఉంది. కాబట్టి అది కూడా మనం యాడ్ చేయాల్సిన అవసరముంది. ఏదైతే బీడీ కట్టలపై శవం గుర్తు, పుర్రె గుర్తు, రెండు ఎముకల గుర్తు పెట్టినప్పుడు ఎవరు కూడా ఈ బీడీలు త్రాగేపరిస్థితి ఉండదు. అలాంటిబొమ్మలున్న బీడీ కట్టలను జేబులో పెట్టుకుంటున్నప్పుడు వారికి ఆటోమెటిక్‌గా జ్ఞాపకం వచ్చే పరిస్థితి వస్తుంది. అలా జ్ఞాపకం వచ్చినప్పుడు వారు దానిని జేబులో పెట్టుకోలేరు. ఒక వేళ పెట్టుకున్నా బీడీ త్రాగే పరిస్థితి రాదు. దీనివల్ల బీడీ పరిశ్రమ మొత్తం కుంటుపడే పరిస్థితి వస్తుంది. అదే మాదిరిగా ఎవరైతే ఈ బీడీ పరిశ్రమపై ఆధారపడి ఉన్నారో వారు రోడ్డుమీద పడే పరిస్థితి వస్తుందని మీకు తెలియపరుస్తున్నాను. ఇటీవల ఈ బీడీ పరిశ్రమకు సంబంధించి ఒక నోటిఫికేషన్ ఇచ్చారు. ఈ నోటిఫికేషన్ ఇవ్వగానే సుమారు ఏడుమంది మన రాష్ట్రంలో ఆత్మహత్యలు చేసుకున్నారు. ముద్దా నారాయణ, 48 సంవత్సరాలు, రుద్రారం గ్రామం, మిర్‌దొడ్డి మండలం, మెదక్ జిల్లా – బిక్కర దుర్గయ్య, దుద్దెన గ్రామం, కొండపాక మండలం, మెదక్ జిల్లా – ఆదెపు అనసూయ, దుబ్బాక మండలం, మెదక్ జిల్లా – కమ్మరి ఈశ్వరి, అన్నారం గ్రామం, మాచారం మండలం, నిజామాబాదు జిల్లా – చింతా భారతమ్మ, సిద్ధిపేట మండలం, మెదక్ జిల్లా – కనకాభాయి, కోటగెల్లి గ్రామం, నిజామాబాదు జిల్లా – కొత్తపల్లి నర్సయ్య, ఎల్లంపేట గ్రామం, నిజామాబాదు జిల్లా ఈ ఏడు మంది ఇటీవల ఆత్మహత్యలు చేసుకున్నారు . కాబట్టి మనం మానవతా దృక్పథంతో ఆలోచించవలసిన అవసరం వుంది. ఈ బీడీ కార్మికులు ఈ నోటిఫికేషన్ విషయం తెలియగానే కొంతమందికి షాక్ రావడంతో చనిపోవడం జరిగింది. మరో ఇద్దరైతే వినగానే దిక్కుతోచని పరిస్థితుల్లో ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. ఒక మహిళ ఆత్మహత్య చేసుకోవడానికి ఒంటిపై కిరోసిన్ పోసుకుని కాల్చుకుని చనిపోవడం జరిగింది. అంటే ఇది ఎంత సీరియస్ ఇష్యూనో మనమందరమూ ఆలోచించుకోవలసిన అవసరం వుంది. నేను అక్కడికి పోయినపుడు ఈ విషయాలు వారితో మాట్లాడాను.

వారితో మాట్లాడుతున్నపుడు అక్కడి గ్రామాలలోని ఆడవాళ్లు సుమారు 12 గంటలు ఈ పరిశ్రమలో పని చేస్తూ బీడీలు కడతారు. ఆ విధంగా 12గంటలు పని చేస్తే వారు వెయ్యి బీడీలు కట్టగలుగుతారు. ఆవిధంగా వెయ్యి బీడీలకు గాను సుమారు 50 నుంచి 60 రూపాయలు వస్తుంది. ఈవిధంగా చూస్తే నెలంతా రోజుకు పన్నెండు గంటల చొప్పున పని చేస్తే సుమారు రూ. 1500 ల నుంచి రూ. 1800 ల వరకు వస్తుంది. ఆవిధంగా ఆదాయం పొందడం కోసం కొంత మందైతే అక్కడ బయట పనిలోకి వెళ్లకుండా ఇంటోనే ఇంటి పనులు చేసుకుంటూ పిల్లలను చూసుకుంటూ, వంటపని చేసుకుంటూఈ పని చేస్తూ సంపాదించుకుంటున్నారు. కొంతమంది చిన్నచిన్న బంకులు పెట్టుకుని పనిచేసుకుంటున్నారు. మరి కొంతమంది పార్ట్‌టైము క్రింద పని చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నారు. మీ జిల్లాలో మీరు కూడా చూస్తున్నారు.

మ.12.50

రెండు సంవత్సరాల క్రిందటి పరిస్థితిని చూస్తే, 220 ఫ్యాక్టరీలు ఇప్పటికే క్లోజ్ అయ్యాయి. ఈనాడు 370 ఫ్యాక్టరీలు మాత్రమే ఉన్నాయి. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల తర్వాత 70 ఫ్యాక్టరీలు మూత పడ్డాయి. ఇక కేంద్రం ఉత్తర్వులు అమలు చేస్తే ఉన్న ఫ్యాక్టరీలు కూడా పోతాయి. కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరమూ వెయ్యి బీడీలకు రూ. 2 ల చొప్పున సెస్ వసూలు చేస్తోంది, అంటే వారికి వంద కోట్ల రూపాయల ఆదాయం వస్తోంది. కాని వాళ్లు కార్మికుల వెల్ఫేర్‌కు సంబంధించి కేవలం రూ. 40 కోట్లు మాత్రమే ఖర్చు పెడుతున్నారు. 2003-04 సంవత్సరంలో బీడీ కార్మికులకు సంబంధించి 20 వేల ఇళ్లు ఇస్తే, యుపిఏ వచ్చిన తర్వాత ఆ డబ్బులు కూడా ఇవ్వలేదు. ఆవిధంగా చూస్తే రూ. 20కోట్లు వారికి ఇవ్వలేదు, ఇవ్వకపోవడం వల్ల బీడీ కార్మికులకు సంబంధించి ఇళ్లు కట్టించే పరిస్థితి లేదు. కనీస వేతనాల గురించి కూడా ఆలోచన చేయవలసిన అవసరం వుంది. బీడీ కట్టల విషయానికి సంబంధించి కేంద్రం 297 నోటిఫికేషన్ ఇష్యూ చేసింది. అయితే కేంద్ర మంత్రి ఎన్నికల ముందు చెప్పారు, నాలుగవ తారీఖు పోలింగ్ ఉంది కాబట్టి , రెండో తారీఖు సాయంత్రం ఐదు -ఆరు గంటల మధ్యన చెప్పారు, బీడీలకు సంబంధించి తీసుకున్న నిర్ణయాన్ని మేము ఆరు నెలలు డెఫర్ చేస్తున్నాం, తర్వాత చర్చించి మళ్లీ నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. దీని పూర్వాపరాలు ఒకసారి ఒకసారి ఆలోచిస్తే – బీడీ కట్టలపై ప్రమాద హెచ్చరికగా పుర్రె బొమ్మ లేబుల్ అతికించాలని సుప్రీంకోర్టు సూచించినపుడు ముఖ్యమంత్రిగారు చాలాసార్లు మాట్లాడుతూ చెప్పారు, అప్పటి కేంద్ర కార్మిక మంత్రి కె. చంద్రశేఖర్ రావుగారు సరిగా స్పందించలేదని .

(అంతరాయం)

డాక్టర్ వై.యస్. రాజశేఖర్ రెడ్డి : అధ్యక్షా, నేను ఇంతకు ముందే చెప్పాను. మనం పబ్లిక్‌లో ఏమైనా మాట్లాడుకుందాం, అవన్నీ తర్వాత మాట్లాడుకుందాం, let us not do that. ఇప్పుడు మళ్లీ మాట్లాడుతూ కెసిఆర్ స్పందించలేదు, మా టైములో వచ్చాయా, మీ టైములో వచ్చాయా – ఎందుకు ఇవన్నీ . Let us not go into that. My only request is let the Debate go in a healthy manner. We shall wash all the dirty linen outside.

శ్రీ టి. హరీష్‌రావు : అధ్యక్షా, చంద్రబాబు గారు మా లీడర్ పేరు తీసుకున్నారు. అక్కడ పార్లమెంటు నడుస్తోంది, మా సభ్యుడు ఇక్కడ లేనపుడు వారి ప్రస్తావన తీసుకొచ్చారు. మాకు కూడా మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి.

MR. SPEAKER : I will set the records straight Harish Rao Garu. హౌస్‌లో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు సపోర్ట్ చేస్తున్న రెజల్యూషన్ ఇది. దీనిపై మాట్లాడుతూ ఇంకా ఫర్‌దర్‌గా బీడీ కార్మికులను ఆదుకోవడానికి, ఇంకా స్ట్రెంగ్తెన్ చేయడానికి సూచనలేమైనా ఉంటే ఇవ్వండి. Let us limit ourselves only to the spirit of the Resolution. The Government has moved the Resolution.

SRI D. SRINIVAS : Thank you for giving me this opportunity. సార్, ఈరోజు నేను చాలా ఆనందంగా, సంతోషంగా చెబుతున్నాను. We belong to a party which is heading the UPA Government in Delhi. ఎన్‌డిఏ తీసుకున్న నిర్ణయం అమలు మాతలపై పడితే, ఆ ఇష్యూకు సంబంధించి మా ముఖ్యమంత్రిగారు ఎంతో ధైర్యంగా నిర్ణయం తీసుకున్నారు. I am really astonished by this Resolution. It is not an ordinary thing. ఇంత డైరెక్ట్‌గా Having regard to the concerns and apprehensions of lakhs of beedi workers, without compromising the public health concerns, the House unanimously resolves to recommend to the Government of India to exempt the Beedi Industry అంటూ, to exempt the Beedi Industry from the pictorial depiction of skull and bones sign ఆ సింబల్స్‌ను తీసేయమని వారంటున్నారంటే అది ఎంతో గొప్ప మాట . ఇది మామూలు విషయం కాదు. It will remain in the history. ఇంత పెద్ద ఇష్యూపై ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ యునానిమస్‌గా స్పందించి దేశంలోనే మొట్టమొదటిసారిగా ఇటువంటి నిర్ణయం తీసుకున్నపుడు దీనిపై ఇంత చర్చ అనవసరమని నా ఫీలింగ్. మళ్లీ దీంట్లో అభిప్రాయ భేదాలని, ఇంకొకటని చెప్పడం మంచిది కాదు. As far as the Resolution is concerned, let us move the Resolution unanimously. Let the Resolution be passed. ఆ తర్వాత మీకు కావాలంటే బీడీ పరిశ్రమపై చర్చ పెట్టుకోండిగాని ఇంత మంచి నిర్ణయం మీద చర్చ ఎందుకండీ !

MR. SPEAKER : We will pass the Resolution at the earliest. The spirit is unanimity in the House. Let us continue with that spirit and pass the Resolution.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, నేను నా వెర్షన్ చెప్పలేదు. ముఖ్యమంత్రిగారు ఆరోజు టిఆర్ఎస్ ప్రెసిడెంటును ఉద్దేశించి అన్న మాటలను చెప్పానే తప్ప నా వెర్షన్‌గా చెప్పలేదు. ఇదంతా కేంద్ర లో ఉన్న హెల్త్ మినిస్టర్ గారు చేశారని చంద్రశేఖర్‌రావుగారు చాలా స్పష్టంగా చెప్పారు. ఇది వాస్తవమా కాదా ముఖ్యమంత్రిగారు చెప్పవలసిన అవసరం వుంది. చేయవలసిన పనులన్నీ చేసి ఇప్పుడు మాత్రం ఏమీ అవసరం లేదంటే ఎలా? నిన్న ముఖ్యమంత్రిగారు ఢిల్లీకి వెళ్లారు గాని ఈ సమస్య గురించి మాట్లాడలేదు. నూటికి నూరు శాతం ముఖ్యమంత్రిగారే అన్నారు.

(ఈ సందర్భంగా –ఇది ఎన్‌డిఏ గవర్నమెంటు నిర్ణయం – అని కాంగ్రెస్ పార్టీ సభ్యులన్నారు. )

ఎన్‌డిఏ గవర్నమెంటు విషయాలు కూడా మాట్లాడుదాం . ఎన్‌డిఏ లో మేమున్నపుడు ఈ విషయాన్ని అపోజ్ చేశాం . రోశయ్యగారు ఈ మధ్యన మాట్లాడుతూ ఎర్రన్నాయుడుగారిని పెద్ద ఎత్తున విమర్శించారు. తర్వాత వాస్తవం తెలుసుకున్నారు అది కరెక్ట్ కాదని. ఆరోజు తెలుగుదేశం పార్టీ ఈ ఇష్యూకు సంబంధించి సపోర్ట్ చేయలేదని రోశయ్యగారు చెప్పారు.

శ్రీ కె. రోశయ్య ః సార్, నేను ఒక మాట చెబుతున్నాను. ముఖ్యమంత్రిగారు క్లుప్తంగా చెప్పారు, మీరు కూడా చెప్పారు. మళ్లీ దీన్ని పుట్టుపూర్వోత్తరాలు, యాక్ట్ ఎప్పుడైంది, ఎవరి మద్దతుతో అయింది, ఎవరు మూవ్ చేశారనే చరిత్రలోకి వెళ్లవలసి వస్తే తర్వాత ఎవరి రోల్ ఏమిటన్నది కూడా వస్తుంది. అదంతా కాదు, అందరి రిక్వెస్ట్ ఒక్కటే, యునానిమస్‌గా తీర్మానం చేద్దామని. ఇది ప్రమాదకరంగా పరిణమిస్తోంది కాబట్టి అక్కర్లేదని, అక్కర్లేదన్న విషయాన్ని మనం కేంద్ర ప్రభుత్వానికి తెలియపరచడానికి ఏకాభిప్రాయం ఉంది. ఏకాభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ తీర్మానం చేస్తే ప్రయోజనం కలుగుతుంది. ఈ బీడీ పరిశ్రమలో పని చేసే వారికి ఉపాధి పోకుండా రక్షించాలనే సదుద్దేశ్యంతో ప్రభుత్వం తీర్మానం ప్రపోజ్ చేసింది. వేరే సందర్భం వచ్చినపుడు నేనేమి మాట్లాడాను, మీరేమి మాట్లాడారు, ఇంకొకరేమి మాట్లాడారో చెప్పడానికి వద్దని ఎవరూ వాదించే వారు లేరు కాబట్టి అవన్నీ వేరే సందర్భంలో ఫ్రీగా మాట్లాడుకుందాం .

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు ః ఇప్పుడు రోశయ్యగారు చెప్పినట్లు ఏదైతే బయట మాట్లాడుకున్నామో అది వద్దంటే వేరే విషయం గాని అసలు ఇష్యూ గురించి మాట్లాడకపోతే ఎలా? మీ కన్వీనియంట్ ప్రకారం మీరు చెప్పవచ్చు . ఒక విషయం ముఖ్యమంత్రిగారు చెప్పాలి, ఆయన ఒక మాట అన్నారు. బీడీ కట్టలపై వున్న పుర్రె బొమ్మకు సంబంధించి పరిష్కారం చూపే సత్తా ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వానికే ఉంది, దీనికి సంబంధించిన చట్టపరమైన సంఖ్యా బలం మాకే వుందన్నారు. మీ చిత్తశుద్ధిని ఎందుకు శంకిస్తున్నామంటే ఇక్కడ తీర్మానం పాస్ చేసి ఇక మా పని అయిపోయిందాటరని . మేము కావాలంటే ఈ అంశాన్ని పార్లమెంటులో ప్రస్తావిస్తాం . మీరు దీనిపై తప్పకుండా బాధ్యత తీసుకుని బీడీ కట్టలపై పుర్రె, ఎముకల గుర్తులు లేకుండా చర్యలు తీసుకుంటారా లేదా చెప్పాలని కోరుతున్నాను. మీరు రమ్మంటే ఢిల్లీకి కూడా డెలిగేషన్ వస్తాం . డెలిగేషన్‌ను లీడ్ చేసే బాధ్యతను ముఖ్యమంత్రిగారు తీసుకోవాలి. ఇక్కడ తీర్మానం పాస్ చేసి ఢిల్లీకి పంపించాం, మేము ఢిల్లీలో చేసేది ఏమీ లేదంటే కరెక్ట్ కాదని ఈ సందర్భంగా మీద్వారా ముఖ్యమంత్రిగారి దృష్టికి, ప్రజల దృష్టికి తీసుకొస్తున్నాను. ఎందుకంటే ఉన్నఫలంగా 15 లక్షల మంది రోడ్డున పడ్డారు. చాలా మందికి ఉపాధి పోయింది. ఈరోజు తీర్మానం పాస్ చేసి ఢిల్లీకి పంపిస్తాం, అంతటితో మా పని అయిపోతుందనుకోవడం కరెక్ట్ కాదు. కావున ఈ బాధ్యతను ముఖ్యమంత్రిగారే నేరుగా తీసుకోవాలని నేను కోరుతున్నాను. నేను కాంట్రోవర్సీ ఏమీ మాట్లాడడం లేదు. మీరు ఇక్కడ పెట్టిన తీర్మానంలో పుర్రె మరియు ఎముకలు – ఈ రెండు గుర్తుల గురించే ప్రస్తావించారు, శవం గుర్తు లేదు. శవం గుర్తును కూడా ఇక్కడ చేర్చవలసిన అవసరం వుంది. ఈ మూడు గుర్తులను బీడీ కట్టల మీద నుంచి తీసేయాలని రెజల్యూషన్‌లో పెట్టాలని ఈ సందర్భంగా కోరుతున్నాను.

మ.1.00

ఆ మూడూ తీసివేయాలని, వాటిని రెజల్యూషన్‌లో పెట్టాలని కోరుతున్నాను. దీనికి ముఖ్యమంత్రిగారు పూర్తి బాధ్యత తీసుకోవాలి. డేంజర్ మార్క్‌ను తీసివేయాలని కోరుతూ ఈ తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

డా.జి.విజయరామారావుః గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మా పార్టీ తరపున హృదయపూర్వకంగా బలపరుస్తున్నాము. దీనిపైన అనేక రకాలుగా బయట మాట్లాడాము. కాబట్టి ఈ సంధర్భంగా ఈ తీర్మానానికి కట్టుబడి మాట్లాడితే బాగుంటుందని ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది. ఈ తీర్మానంలో పుర్రెగుర్తు, ఎముకలు, శవం గుర్తులు భారత ప్రభుత్వం ఇష్యూ చేసిన నోటిఫికేషన్‌లో నిర్ధారించిన ఈ నిబంధనలను తక్షణమే ఉపసంహరించుకొని బీడీకార్మికుల సంక్షేమం కోసం ఈ బెడద లేకుండా చేయాలని

తీర్మానం ప్రవేశపెట్టినందుకు వారికి ధన్యవాదాలు. ఈ అంశంపై చర్చ లేకుండా పూర్తి చేద్దామని ముఖ్యమంత్రిగారు అన్నారు. ఈ ప్రక్క ప్రతిపక్షనాయకులు మా పార్టీ అధ్యక్షుల వారిపేరు ప్రస్తావించడం జరిగింది. మేము దానిని తప్పుగా భావించి మా దగ్గర వారు చెప్పిన దానికి సమాధానం చెప్పే పరిస్థితిలో లేమని కాదు. ఈ పుర్రెగుర్తు పాపం , ఈ నింబంధన పార్లమెంటులో, లోక్‌సభలో, రాజ్యసభలో చట్టం చేస్తున్న సంధర్భంగా కేవలం నిరసన కూడా తెలుపకుండా , ఆ రోజు పూర్తి స్థాయిలో వ్యతిరేకించకుండా, బాయ్‌కాట్ కూడా చేయనిపార్టీలు, చట్టం తీసుకురావడంలో ప్రధానమైన భాగస్వామ్య పార్టీల వారు ఎన్నికల సందర్భంగా మాకు పుర్రె గుర్తును అంటకట్టి ఓట్లను కొల్లగొట్టాలని చూశారు. బిజెపి వారు, తెలుగుదేశం పార్టీల వారు ........

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః హౌస్‌లో ఏకాభిప్రాయంతో ఉన్నారు. ఆ రెజల్యూషన్ బలపడడానికి సూచనలుంటే చెప్పండి.

డా.జి.విజయరామారావుః ఆ సంధర్భంగా ఆ సమస్యపైన వీలైనంతవరకు లాభం పొందాలని చేసిన పార్టీల ప్రయత్నాలన్నీ తీర్మానానికి వచ్చేసరికి పాపం చేయలేదని, మాకు సంబంధం లేదని, ఆ రోజు చేసిన ఆరోపణలన్నీ కూడా.........

(అంతరాయం)

MR. SPEAKER :You leave it here. There is no unanimity in the House. Let us not get deviated. No more on this. Please confine to the resolution. Let us leave the history behind and see the future.

డా.జి. విజయరామారావుః సైక్లోన్ వచ్చిన సంధర్భంలో చనిపోయిన వారికి ప్రభుత్వం నష్టపరిహారం ఇచ్చిన సంధర్భాలు చాలా ఉన్నాయి. ఇందులో ఆత్మహత్య చేసుకొని చనిపోయిన ఏడుగురు బీడీ కార్మికులకు ప్రభుత్వం ఉదారంగా ముందుకు వచ్చి రు.5 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కోరుతున్నాను. పెద్దలు చెప్పినట్టుగా నామ్‌కేవాస్తే తీర్మానం చేశామని కాకుండా , ఈ సమస్యను ఇంతటితో వదలిపెట్టకుండా ముఖ్యమంత్రిగారి నాయకత్వాన అన్ని పార్టీలు అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లి కేంద్రప్రభుత్వం వద్ద ఈ నిర్ణయం ఉపసంహరించుకునే విధంగా ఒత్తిడి తేవాలని కోరుతున్నాను. ఆ విధంగా ఈ తీర్మానం పనిచేసేట్టుగా ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకోవాలని మా పార్టీ తరపున కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానానికి సంబంధించి మేము పూర్తిగా బలపరుస్తున్నాము. దీనిలో 15లక్షల మంది కార్మికులు ప్రత్యక్షంగా , 5లక్షల మంది పరోక్షంగా నష్టపోతున్నారని వారు చెప్పిన ఉపోద్ఘాతంలో చెప్పారు. బీడీ కార్మికులకు సంబంధించి ఈ డేంజర్ గుర్తు వల్ల నష్టపోయే ప్రమాదం ఉందని అన్ని రాజకీయ పార్టీలు గుర్తించాయి. ప్రభుత్వం కూడా దీని బాధలను, గాధలను అర్థం చేసుకుంది. 15 లక్షల మంది బీడీ కార్మికులకు కనీస వేతనం అమలు కావడం లేదు. వారికి రు.55లు పైగా ఇవ్వాల్సి ఉంటే రు.25 లు మాత్రమే కనీసవేతనం ఇస్తున్నారు. కాబట్టి వారికి కనీస వేతనం అమలు చేయవలసిన అవసరం రాష్ట్ర ప్రభుత్వం మీద ఉంది. ముఖ్యమంత్రిగారు చెప్పిన దాని ప్రకారంగా తాత్కాలికంగా ఉపసంహరణ చేస్తున్నట్టు, సస్పెన్షన్‌లో ఉంచుతున్నట్టు చెప్పారు. గతంలో మండల వ్యవస్థకు సంబంధించి, ఐఐటికి సంబంధించి మనం పంపించిన ఏకగ్రీవ తీర్మానాలు ఒక్కటి కూడా అమలు కాలేదు. మన భారత

ప్రభుత్వం చేయవలసిన అంశాలు అనేక రకాల సాకులతో అవి ప్రక్కకుపోయాయి. ఈ రోజు కూడా అంతర్జాతీయ ఆరోగ్యసంస్థకు సంబంధించిన కొన్ని గైడ్‌లైన్స్ ప్రకారం ప్రపంచం అంతా ఆలోచించి దీనిని ఇచ్చాయని ఉంది. కాబట్టి దీని గురించి భారత సర్కారు మీద ఒత్తిడి పెట్టి బీడీకార్మికుల జీవనానికి సంబంధించిన వారికి ఆదాయం లేకుండా పోతుంది. దానిని ఏ రకంగా పరిష్కరిస్తారో చూడకుండా మనం రెజల్యూషన్ పంపినంత మాత్రాన న్యాయం జరగదని నా అభిప్రాయం . ఉత్తర తెలంగాణాలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన మహిళలకు సంబంధించిన సమస్య ఇది. దీనిని మనం ఆపడానికి ప్రయత్నం చేస్తున్నాము. వారికి ఐడెంటిటీ కార్డ్సు ఇవ్వవలసిన విషయం గురించి ప్రభుత్వం లేబర్ డిపార్ట్‌మెంట్ వారితో మాట్లాడి గుర్తింపు కార్డులు ఇవ్వడం వల్ల వీరికి కొద్దోగొప్పో వెల్ఫేర్ మెజర్స్ తీసుకోవడానికి ఉపయోగపడుతుంది.

మ.1.10

MR. SPEAKER: Only limit to the subject.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ఈ సందర్భంగా తమ ద్వారా ప్రభుత్వానికి గుర్తు చేస్తున్నాను. ఇప్పుడున్న పరిస్థితుల్లో మనం యిక్కడ తీర్మానం చేసి పంపడమే కాకుండా దీనికి సంబంధించిన అన్ని రకాల అంశాలను కూడా గుర్తించవలసిన అవసరం వుంది. ఈ రిజొల్యూషన్‌ను ఎట్టి పరిస్థితుల్లో అయినా సరే అమలుజరిపించి బీడీ కార్మికులను కాపాడవలసిన అవసరం వుంది. దీనికోసం పాలకులు కేంద్రంలోను, యిక్కడా గట్టిగా కృషి చేయవలసిన అవసరం వుంది. బీడీ కార్మికులు ఏమి పాపం చేశారో ఏమో కాని ఇంత పెద్ద సైజులో పుర్రె బొమ్మ ముద్రించాలని పార్లమెంట్‌లో చట్టం అయింది. అందులో, మేము , మీరు, మరికొందరు, అందరం వున్నాం, అది ఒక భాగం . కేంద్ర ప్రభుత్వం ప్రైస్‌కు సంబంధించి అతి దుర్మార్గంగా ప్రజలను నాశనం చేస్తోంది. బీడీ కట్టల మీద బొక్కల బొమ్మ, అస్థిపంజరం బొమ్మ ముద్రించడం వల్ల పేదలకు సంబంధించిన కనీస ఆదాయం పోతోంది కాబట్టి ప్రైస్‌ను రిస్ట్రిక్ట్ చేయడానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేయవలసిన అవరసరం వుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. వీరికి ఐడెంటిటీ కార్డులు యివ్వాలని, వీరి సంక్షేమం కోసం వీరికి కనీస వేతనాలు అమలు చేసి వీరిని ఆదుకోవాలని తెలియజేస్తూ, ఈ రిజొల్యూషన్‌ను సంపూర్ణంగా బలపరుస్తూ, వీటిని అమలుచేయడానికి ముఖ్యమంత్రిగారు ఒక ప్రధాన భూమికను పోషించాలని తమ ద్మారా తెలియజేస్తూ, ఈ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ చాడా వెంకటరెడ్డి: అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని సంపూర్ణంగా బలపరుస్తున్నాము. ప్రధానంగా ఈ చట్టం 2003లో వచ్చినప్పటికీ 2007లో అమలు జరపడం జరిగింది. దేశ వ్యాప్తంగా దాదాపు 80 లక్షల మంది బీడీ కార్మికులు ఆధారపడిన పరిశ్రమ యిది. మన రాష్ట్రంలో గణనీయ సంఖ్యలో 15 లక్షల మంది దీనిమీద ఆధారపడిన వారు, దీన్ని జీవన్మరణ సమస్యగా భావిస్తున్నారు. ముఖ్యంగా ఈ పరిశ్రమలో మహిళలు ఎక్కువ సంఖ్యలో వున్నారు కాబట్టి , వారు బజారున పడి అనేక విధానాలలో తమ ఆవేదనను, ఆందోళనను వ్యక్తం చేస్తున్న విషయం నేను ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. దీనికి సంబంధించి శవం బొమ్మ, పుర్రె గుర్తు, ఎముకల బొమ్మ వున్న బీడీల కట్టలు జేబులో పెట్టుకొని ప్రజలు బీడీలు త్రాగే పరిస్థితి వుండదు. దీనికి సంబంధించి అన్ని రాజకీయ పార్టీల నుండి పదేపదే విజ్ఞప్తులు వచ్చాయి. ముఖ్యమంత్రిగారు కూడా తదనుగుణంగా చక్కగా స్పందించి కేంద్రంపై ఒత్తిడి తెచ్చారు. మా పార్టీ తరపున కూడా పార్లమెంట్‌లో ఒత్తిడి తీసుకురావడం జరిగింది. కేంద్రం కొంతవరకు సానుకూలంగా స్పందిస్తున్న దశలో

వుంది కాబట్టి , ఈ రిజొల్యూషన్ సానుకూలమైన సమయంలో మూవ్ చేయబడింది కాబట్టి , ఈ రిజొల్యూషన్ ద్వారా భారతదేశం మొత్తంలోనే ఆంధ్ర రాష్ట్ర శాసనసభకు ఒక చక్కటి గుర్తింపు , గౌరవం వస్తుందని నేను భావిస్తున్నాను. దేశవ్యాప్తంగా 80 లక్షల మంది ఆధారపడిన బీడీ పరిశ్రమ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఆంధ్ర రాష్ట్ర శాసనసభ మైలురాయి కాబోతున్నది. ప్రభుత్వం, ముఖ్యంగా ముఖ్యమంత్రిగారు స్పందించి రిజొల్యూషన్‌తో ఆగకుండా ఆల్ పార్టీ డెలిగేషన్‌తో తప్పకుండా ఢిల్లీకి వెళ్లి ఈ అంశాన్ని కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలని కోరుతున్నాను. ఇది ఆషామాషీ సమస్య కాదు, తీవ్ర సమస్య. ప్రత్యక్షంగా 15 లక్షలమంది, పరోక్షంగా మరో 15 లక్షలమంది, అంటే మొత్తం 30 లక్షల మంది ఆధారపడిన సమస్య కాబట్టి దీనికి సంబంధించి వారి బ్రతుకులు బజారుపాలు కాకుండా వారు తమ జీవనోపాధిని కోల్పోకుండా , వారి పిల్లల భవిష్యత్తు చెడిపోకుండా వుండడం కోసం ఈ ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆల్ పార్టీ డెలిగేషన్‌ను ఢిల్లీకి తీసుకుపోవడానికి చొరవ తీసుకోవాలని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ కొమిరెడ్డి రాములు (మెట్‌పల్లి): అధ్యక్షా, తమరు ఒక మాట అన్నారు. 'బిఎసిలో ఈ విషయం డిస్కస్ అయింది. ముఖ్యమంత్రిగారు రిజొల్యూషన్ పెడతామని చెప్పారు' అని తమరన్నారు. రిజొల్యూషన్ వచ్చే లోపల ఉద్యమాలు యివన్నీ జరిగాయి. ముఖ్యమంత్రిగారు కరీంనగర్ జిల్లాకు వచ్చినప్పుడు మెట్‌పల్లి నియోజకవర్గంలోని మల్లాపూర్‌లో మాట్లాడినప్పుడు పుర్రె గుర్తును బీడీ కట్టలపై తీసివేయిస్తాను అని చెప్పడమే కాకుండా తత్సంబంధంగా రిజొల్యూషన్ మూవ్ చేసినందుకు అభినందిస్తున్నాను. నేను ఈ రిజొల్యూషన్‌కు సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నాను. ఉప ఎన్నికల సందర్భంగా ప్రతి వారు పుర్రె గుర్తు విషయమే మాట్లాడారు. అక్కడ మాట్లాడిన ప్రకారం యిక్కడ రిజొల్యూషన్ పెట్టారు. పుర్రె గుర్తును తొలగించడం కోసం రిజొల్యూషన్ పెట్టిన ముఖ్యమంత్రిగారికి అభినందనలు. కరీంనగర్ ఉప ఎన్నికల సందర్భంగా మహిళలు తండోపతండాలుగా వచ్చి పుర్రె గుర్తుతొలగింపు గురించి మాట్లాడారు. పుర్రె గుర్తు ఎంత ఎఫెక్టివ్‌గా వుందంటే అక్కడ రిజల్ట్స్ తారుమారు కావడానికి అది దోహదం చేసింది. కరీంనగర్‌లో ముఖ్యమంత్రిగారు చెప్పిన ప్రకారం ఆల్ పార్టీ డెలిగేషన్‌ను ఢిల్లీకి తీసుకుపోవడానికి చొరవ తీసుకోవాలని, ఈయొక్క శాసనసభ సమావేశాలు ముగిసిన వెంటనే పుర్రె గుర్తు తీసివేయించే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ఈ తీర్మానాన్ని ప్రత్యేకంగా బలపరుస్తూ, ముఖ్యమంత్రిగారిని అభినందిస్తున్నాను.

جناب سید احمد پاشاہ قادری ۔ لاکھوں غریب لوگ بیڑیاں بنا کر اپنی زندگی گزار رہے ہیں۔ اس نشان سے لاکھوں غریب لوگوں کو پریشانی ہو رہی ہے۔ چیف منسٹر صاحب نے جو ریزولیشن ایوان میں پیش کئے ہیں ہماری پارٹی مجلس اتحاد المسلمین اس کی تائید کرتی ہے۔

---

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్): అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టినటువంటి ఈ తీర్మానాన్ని భారతీయ జనతా పార్టీ తరఫున సంపూర్ణంగా బలపరుస్తున్నాను. ఈ తీర్మానంలో రెండు, మూడు అంశాలకు సంబంధించి మార్పులు చేయవలసిందిగా తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఒకటి, పెద్దలు ప్రతిపక్షనాయకులు చెప్పినట్లు ఇందులో బోన్, పుర్రె గుర్తులే కాకుండా డెడ్ బాడీ, అదే మాదిరిగా చిన్న పాప ఫోటో, మౌత్ క్యాన్సర్‌కు సంబంధించిన నాలుగు ఫోటోలు ప్రింట్ చేయాలని ప్రభుత్వం ఈ సంవత్సరం జూలైలో ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఆయొక్క బోన్ సైజు, హెడింగ్ సైజ్ ఫాంట్ ఎంత వుండాలనేది ఈ సంవత్సరం మార్చ్ 7వ తేదీన నిర్ణయించడం జరిగింది. ఈయొక్క పుర్రె గుర్తుతోబాటు అది కూడా

జోడించాలని రెండవ పేజ్‌లోని మొదటి పేరాలో "..........many delegations of Beedi manufacturers, trade unions and Beedi workers made representations expressing concerns and anxiety about the potential hardship in the form of unemployment and loss of livelihood leading to untold misery of the rural population engaged in Beedi industry in the State of A.P." అని వున్నది. దీనిలో ట్రేడ్ యూనియన్స్ తరువాత ఆల్ పొలిటికల్ పార్టీస్ అని దీనిలో రావాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. అన్ని రాజకీయ పార్టీలు యునానిమస్‌గా ఈ యొక్క ప్రమాదకరమైన గుర్తులను తొలగించాలని కోరడం జరిగింది. అందువల్ల ' ఆల్ పొలిటికల్ పార్టీస్' అని రావాలని కోరుతున్నాను. ముఖ్యంగా చేనేత పరిశ్రమకు మన రాష్ట్రంలో నష్టాలు రావడం వల్ల ఆ చేనేత కుటుంబాలలోని మహిళలు ఎక్కువ శాతం ఈనాడు బీడీ కార్మికులుగా మారారు. చేనేత కార్మికులకు కొద్దిపాటి ఉపాధి కల్పిస్తున్న బీడీ పరిశ్రమ కూడా ఈ గుర్తుల కారణంగా దెబ్బతింటే తాము అనేక యిబ్బందులకు గురి కావలసి వుంటుందని లక్షలాదిమంది మహిళలు తీవ్ర ఆందోళనను వ్యక్తం చేస్తున్నారు. వీరికి మనమంతా సానుభూతిని ప్రకటించవలసిన అవసరం వుంది. ' మేమంతా మీ వెనుక వున్నాము. మీరు భయపడవలసిన అవసరం లేదు' అని శాసనసభ ద్వారా తేల్చవలసిన అవసరం వుంది. నేను సూచించిన రెండు మార్పులకు ముఖ్యమంత్రిగారు అంగీకరించాలని కోరుతున్నాను.

మ.120

శ్రీ గుమ్మడి నర్సయ్య (ఇల్లందు): అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని మా పార్టీ తరఫున సంపూర్ణంగా బలపరుస్తున్నాము. బీడీ పరిశ్రమలో పనిచేసేది దాదాపు అందరూ మహిళలే. వారికి రావలసిన కనీస వేతనాలకు సంబంధించి చాలా కాలంగా వారు ఆందోళన చేస్తున్నారు. కానీ యిప్పటివరకు పట్టించుకున్న ప్రభుత్వాలు కనబడలేదు. మొన్న కరీంనగర్‌లో ఉప ఎన్నికలు రావడం, ఆ సందర్భంగా బీడీ కార్మికులు పుర్రె గుర్తుతీసివేయాలని ఆందోళన చేయడం, దానిపై ముఖ్యమంత్రిగారు స్పందించి వారికి హామీ యివ్వడం జరిగింది. ఆ పరిస్థితుల నేపథ్యంలో ఈ ఏకగ్రీవ తీర్మానాన్ని ముఖ్యమంత్రిగారు ప్రతిపాదించడం జరిగింది. ఈ తీర్మానాన్ని నేను హర్షిస్తున్నాను. ఈ తీర్మానాన్ని సంపూర్ణంగా బలపరుస్తున్నాను.

శ్రీమతి డి.కె. అరుణ (గద్వాల్): అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టినటువంటి ఏకగ్రీవ తీర్మానాన్ని నేను ఆమోదిస్తున్నాను. బీడీ కట్టమీద వున్న పుర్రె బొమ్మ, యితర బొమ్మలను , దానిపై పెద్ద సైజులో వున్న అక్షరాలను తొలగించి , సిగరెట్టు పెట్టెమీద ఏవిధంగా నైతే ' పొగ త్రాగడం ఆరోగ్యానికి హానికరం' అని వుంటుందో, అదే విధంగా బీడీ కట్టలపై కూడా వేసే ప్రయత్నం చేస్తే బాగుంటుందని తెలియజేస్తున్నాను. బీడీ కార్మికులు ఉత్తర తెలంగాణా ప్రాంతంలోనే కాకుండా మా మహబూబ్‌నగర్ జిల్లాలో కూడా చాలామంది వున్నారు. లక్షలమంది బీడీ కార్మికులు, ముఖ్యంగా మహిళలు దీనిమీద ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు. అన్ని పార్టీలు ఈ తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించడం సంతోషదాయకం . మొన్న జరిగిన ఉప ఎన్నికలు ఈ అంశాన్ని బయటకు తెచ్చాయి. ఎన్నికల సందర్భంగా బీడీ కట్టల మీద పుర్రె గుర్తును గురించి పెద్ద ఎత్తున మహిళలు ఆందోళన చేయడం, ప్రతి పార్టీ వారికి హామీ యివ్వడం జరిగింది. ఈ గుర్తుల తొలగింపునకై కృషి చేయడం ప్రతి పార్టీ బాధ్యత. ఇక్కడున్న పార్టీలన్నీ పార్లమెంట్‌లో ఈ అంశాన్ని ప్రస్తావించి, చిత్తశుద్ధితో బీడీ కట్టల మీద ముద్రించే గుర్తులను తొలగించే విధంగా పనిచేయాలని కోరుతున్నాను. ఆ మేరకు పోరాటం చేయవలసిందిగా కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారు కూడా ఎంతో చిత్తశుద్ధితో కేంద్రంలోని యుపిఏ ప్రభుత్వంతో చర్చిస్తాము అని చెప్పారు. ఈ తీర్మానాన్ని ఆమోదిస్తూ, ఈ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యల్. రాజారావు (పాడేరు) : అధ్యక్షా, బీడీ కట్టల మీద పుర్రె, ఎముకలు, శవం బొమ్మలు వుండడం వల్ల , ప్రజలు బీడీలు త్రాగడం లేదు కాబట్టి, దాని మూలంగా యిండస్ట్రీ దెబ్బతింటున్నది కాబట్టి, ప్రజల ఆర్థిక పరిస్థితి దెబ్బ తింటోంది కాబట్టి, బీడీ పరిశ్రమ మూతపడే అవకాశం కూడా వుంది కాబట్టి ముఖ్యమంత్రి గారు ఈ బొమ్మలను బీడీకట్టలపై తొలగించేందుకు సభలో ఈ తీర్మానం పెట్టారు. కానీ వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ రిపోర్ట్ ప్రకారం బీడీలు త్రాగడం మూలంగా చాలా మంది సామాన్యులు చనిపోతున్నారని పేర్కొనడం జరిగింది. ఈ పరిస్థితుల్లో బీడీ పరిశ్రమ మూతపడడం వల్ల పేదవారు నష్టపోతారు. బీడీలు త్రాగడం వల్ల కూడా పేదవారే నష్టపోతారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని భారత ఉన్నత న్యాయస్థానం ప్రభుత్వాలను ఆదేశించడం జరిగింది. కనీసం శవం బొమ్మ, పుర్రెబొమ్మ, ఎముకల బొమ్మలను ముద్రించితే కొంతమందయినా బీడీలు త్రాగడం మానుకుంటారని, ఆవిధంగా కొంతమంది జీవించడానికి అవకాశం వుంటుందని పేర్కొనడం జరిగింది. ఈ పరిస్థితుల్లో జీవించే హక్కును కాపాడే బాధ్యత ప్రభుత్వానిది. దాన్ని దృష్టిలో వుంచుకొని భారత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరింపజేయడం కోసం అన్ని పక్షాల వారు ఒత్తిడి చేస్తున్నారు. గత ఉప ఎన్నికల్లో ఓట్ల కోసం ప్రచారానికి వెళ్లినప్పుడు అక్కడి ప్రజలు ఒత్తిడి తేవడం మూలంగా , ఓట్లను దృష్టిలో పెట్టుకొని తీసుకున్న నిర్ణయం తప్ప, పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని తీసుకున్న నిర్ణయం కాదని మేము భావిస్తున్నాము. గౌరవ ముఖ్యమంత్రిగారు పుర్రె బొమ్మ తొలగించాలని, శవం, ఎముకల బొమ్మ తొలిగించాలని ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బహుజన్ సమాజ్ పార్టీ వ్యతిరేకిస్తోంది.

శ్రీ జె. రత్నాకరరావు (బుగ్గారం): అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను. కరీంనగర్ జిల్లాలో దాదాపు మూడు లక్షల మంది బీడీ కార్మికులు వున్నారు. అందులోను ఎక్కువ మంది , దాదాపు 40 వేలమంది బీడీ కార్మికులు మా నియోజకవర్గంలో వున్నారు. పుర్రె గుర్తు మా దృష్టికి ఎప్పుడూ రాలేదు. ఎన్నికల సందర్భంగా గ్రామాలకు పోయినప్పుడు ' కావాలని బీడీ యాజమాన్యానికి సంబంధించిన వారు కొన్ని కట్టల మీద పుర్రె, ఎముకల బొమ్మలు వేసి పంచడం జరిగింది' అనే విషయం ప్రజలు మా దృష్టికి తీసుకురావడం జరిగింది. ఇది ఎవరు చేశారు అని అడుగుతే మేము కూడా చెప్పలేని పరిస్థితి వుంది. ఎన్నికల సందర్భంగా మేము తొలగిస్తామంటే మేము తొలగిస్తామంటూ అందరం అన్న మాట వాస్తవం . అందరం ముఖ్యమంత్రి మీద బాధ్యత పెట్టి తప్పకుండా బీడీ కార్మికులను కాపాడాలని కోరడం జరిగింది. దీనికి సంబంధించి ముఖ్యమంత్రిగారు కేంద్ర కార్మిక మంత్రికి, ఆరోగ్య శాఖ మంత్రికి ఉత్తరాలు కూడా వ్రాయడం జరిగింది. మా ప్రాంతంలో ప్రతి ఇంట్లో బీడీ కార్మికులు వున్నారు. పదవ తరగతి పాసైన ప్రతి ఆడపిల్ల బీడీ కార్మికురాలిగా మారుతోంది. మన రాష్ట్రంలోనే కాకుండా యితర రాష్ట్రాలలో కూడా బీడీ కార్మికులకు సమస్యలు వున్నాయి కాబట్టి అందరు ముఖ్యమంత్రులతో మాట్లాడి తప్పకుండా పుర్రె, ఎముకలు, శవం గుర్తులు లేకుండా చూడవలసిన బాధ్యత మనమీదనే వుందని మరొకసారి చెబుతూ, తప్పకుండా ఈసమస్య పరిష్కారం అవుతుందని నేను వ్యక్తిగతంగా భావిస్తున్నాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు(సిరిసిల్ల): అధ్యక్షా, ఈ తీర్మానాన్ని అందరం ఏకగ్రీవంగా ఆమోదిస్తున్నందుకు సంతోషం . ఈ సందర్భంగా ఒక్క విషయం ఆలోచించవలసిందిగా ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. దయచేసి ముఖ్యమంత్రిగారు వినాలి.

మిస్టర్ స్పీకర్: వారు వింటున్నారు, కంటిన్యూ చేయండి రాజేశ్వరరావు గారూ.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు: బీడీ కార్మికులు ఈ ఆందోళనలో యిటీవల కాలంలోనే , ఈ 15 రోజుల్లోనే దాదాపు ఏడుగురు ఆత్మహత్యలు చేసుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ ఆత్మహత్యలను నిరోధించడానికి వారికోసం తలపెట్టిన ప్రత్యామ్నాయ ఉపాధి కల్పన ప్రయత్నాలు చేయడం అవసరం . బీడీ పరిశ్రమ శాశ్వతంగా వుండాలని, శాశ్వతంగా పొగాకుతో వచ్చే జబ్బులను మనమంతా ఏకగ్రీవంగా ఆమోదిస్తున్నామని అర్థం కాదు. క్రమానుగతంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ కృతనిశ్చయంతో సూచించడం వల్ల కానీయండి, మన సుప్రీంకోర్టు కోరుతున్నట్లు కానీయండి మనమందరం నిజ జీవితంలో అనుభవిస్తున్న అనుభవాల దృష్ట్యా కానివ్వండి క్రమక్రమంగా బీడీ పరిశ్రమ తొలగిపోవాలని దాని స్థానే వారికి నష్టం కలుగకుండా, వారు నిరుద్యోగం పాలు కాకుండా ప్రత్యామ్నాయ ఉపాధి కల్పన చేసి ఆర్థిక, సామాజిక సంస్కరణలు చేయవలసిన అవసరం వుంది. అదంతా యిప్పుడు అప్రస్థుతం . ఈ బీడీ పరిశ్రమ యిబ్బందుల్లో పడిన తరువాత , ఆకారణంగా ఏడుగురు మహిళలు ఆత్మహత్యలు చేసుకున్నట్లు వార్తలు వచ్చాయి. ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు ఎక్స్‌గ్రేషియా యిచ్చిన విధంగా వీరికి కూడా ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రిని కోరుతున్నాను. అదే విధంగా బీడీ పరిశ్రమలోని స్త్రీలు అనేకానేక అనారోగ్యాలకు, టిబి, క్యాన్సర్ వ్యాధులకు గురియగుచున్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా వారికి హాస్పిటల్ సౌకర్యం కలుగజేస్తామని అన్నారు. కానీ ఆవిధంగా సౌకర్యాలు కలుగడం లేదు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తెచ్చి అటువంటి హాస్పిటల్స్‌ను ఓపెన్ చేయించి వైద్య సౌకర్యాలు కలిగించాలని, అనారోగ్యంగా వున్న బీడీ కార్మికులందరికీ వైద్య సౌకర్యాలు కలిగించాలని కోరుతూ, అప్పటివరకు ఇయస్ఐ ఆసుపత్రులలో బీడీ కార్మికులకు తగు వైద్య సౌకర్యాలు కల్పించే నిర్ణయం తీసుకొని, ఆనిర్ణయాన్ని ప్రభుత్వం ప్రకటించి, బీడీ పరిశ్రమలో వున్న కార్మికులకు ముఖ్యంగా మహిళలకు న్యాయం చేకూర్చాలని కోరుతూ, ముఖ్యమంత్రిగారు దీనిపై స్పందించి తగు నిర్ణయం ప్రకటించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

ప్టికి తతీసుకు

మ.1.30

డా.ఎన్. జనార్ధన రెడ్డి : అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను. అదే సందర్భంగా ఒక విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వస్తున్నాను. ఇటీవల కరీంనగర్ ఉప ఎన్నికల సందర్భంగా నేను అక్కడి బీడి కార్మికులతో మాట్లాడటం జరిగింది. పుర్రె, ఎముకలు, శవం ఉన్న గుర్తులు ఉన్న బీడి కట్టల్ని జేబులో పెట్టుకొని తిరగడానికి ఎవరూ ఇష్టపడరు. మనం చూస్తుంటాము--సిగరెట్ పెట్టెలపై పొగ తాగడం నేరం అని వ్రాసి ఉంటుంది. అదే విధంగా సారా, మద్యం సీసాలపై కూడా ఆరోగ్యానికి హానికరం అని వ్రాసి ఉంటుంది. అయితే ఈ విధంగా బీడి కట్టలపై ఉన్న గుర్తులను మాత్రమే తొలగించకుండా, బీడి పరిశ్రమ కార్మికుల ఆరోగ్య విషయంలో కూడా ప్రత్యేక శ్రద్ధ వహించవలసిన అవసరం ఉంది. వారు పనిచేసే పరిసరాలు కూడా చక్కగా ఉండేటట్లు చూడవలసిన బాధ్యత అటు ప్రభుత్వంతోపాటు, ఇటు బీడి పరిశ్రమల యాజమాన్యాల మీద కూడా ఉంది. కాబట్టి బీడి కార్మికుల ఆరోగ్య విషయమై తక్షణమే ముఖ్యమంత్రిగారు చిత్తశుద్ధితో వ్యవహరించాలని కోరుతున్నాను. ఎందుకంటే ఈ పుర్రె గుర్తులు తొలగించడం కేంద్రంలో తన వల్లే సాధ్యమవుతుందన్నట్లుగా ముఖ్యమంత్రిగారు చెప్పారు. వాళ్లను ఢిల్లీ వెళ్లమనండి, మేము కూడా వారితో వెళ్లతాము. మా ఎం.పి.లు కూడా వెళ్లతారు. బీడి కట్టలపై ముద్రిస్తున్న పుర్రె, శవం, ఎముకల గుర్తుల్ని తొలగించేందుకు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని నేను ఈ సందర్భంగా బలపరుస్తున్నాను.

శ్రీ టి. జీవన్ రెడ్డి (జగిత్యాల): అధ్యక్షా, పొగ తాగడం ఆరోగ్యానికి హానికరం అని ఏ విధంగా అయితే సిగరెట్ పెట్లపై ముద్రిస్తున్నామో ఆ విధంగా బీడికట్టలపై లిఖిత పూర్వకంగా వ్రాసి ఉంటే బాగుండేది. ఆ విధంగా లేకుండా పుర్రె, ఎముకలు, శవం గుర్తులు ఉండటంతో బీడి కట్టల్ని జేబులో పెట్టుకుని తిరగడం ఇబ్బందికరంగా ఉంది. తాగడం సమస్య ఎలా ఉన్నప్పటికీ, బీడి పరిశ్రమపై ఆధారపడిన లక్షలాది బీడి కార్మికులు ముఖ్యంగా ఉత్తర తెలంగాణలో కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, వరంగల్, మెదక్ వంటి జిల్లాల్లో అత్యధిక శాతం మహిళలు బీడి పరిశ్రమపె ఆధారపడి జీవిస్తున్నారు. అటువంటి వారి ఉపాధికి భంగం కలుగకుండా చర్యలు చేపట్టవలసిన బాధ్యత వివిధ రాజకీయ పార్టీల మీద ఉంది. ఇప్పుడే మిత్రులు రాజారావుగారు చెప్పారు పొగ తాగడం వల్ల క్యాన్సర్, టి.వి. వంటి జబ్బులు విపరీతంగా వస్తాయని. దానిని దృష్టిలో పెట్టుకునే సిగరెట్ ప్యాకెట్ల మీద స్టాటిట్యూరీ వార్నింగ్‌ను లిఖితపూర్వకంగా ముద్రించడం జరుగుతోంది. అదే విధంగా మద్యం సీసాలపై కూడా వ్రాతపూర్వకంగా హెచ్చరికలు ముద్రించడం జరుగుతోంది. అయితే వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ సూచనల మేరకు బీడి కట్టలపై లిఖితపూర్వకమ్మైన స్టాటిట్యూరీ వార్నింగ్ కాకుండా, పుర్రె, ఎముకలు, శవం గుర్తులు ముద్రించడం వల్ల బీడి కార్మికుల ఉపాధికి భంగం కల్గుతుందని, కాబట్టి వాటిని తొలగించాలని చెప్పి, లిఖితపూర్వక వార్నింగ్ ఉంటే బాగుంటుందని అన్ని రాజకీయ పార్టీలు ఏకాభిప్రాయానికి వచ్చాయి. ఆ మేరకు రాష్ట్ర శాసనసభ తీర్మానం పాస్ చేయాలని చెప్పి నిర్ణయం తీసుకోవడమయింది. అందుకు నేను గౌ.ముఖ్యమంత్రిగారిని అభినందిస్తున్నాను. ఎన్నికల సమయంలో కేవలం వాగ్దానాలకే పరిమితం కాకుండా, ఆ సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల్ని అమలు చేయడానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తుందని చెప్పడానికి ఈ తీర్మానాన్ని తీసుకుని రావడమే నిదర్శనం. కాబట్టి గౌ.సభ్యులు రాజారావుగారు, వారు తమ అభిప్రాయం చెప్పే హక్కు ఉన్నప్పటికీ, పుర్రెలు, శవం, ఎముకలు గుర్తులు తొలగించి, కేవలం లిఖితపూర్వకంగా స్టాటిట్యూరీ వార్నింగ్ ముద్రిస్తే సరిపోతుందనే అభిప్రాయాన్ని అంగీకరిస్తే బాగుంటుంది. మన రిక్వెస్టు ఒకటే. ఏమిటంటే, పుర్రె, ఎముకలు, శవం గుర్తు తీసివేయాలని. అంతేగాని స్టాటిట్యూరీ వార్నింగ్‌ను పూర్తిగా తొలగించాలని కోరడం లేదు. కాబట్టి బిఎస్‌పి సభ్యులు రాజారావుగారు మిగతా సభ్యుల అభిప్రాయాలతో ఏకీభవిస్తే, ఈ రాష్ట్ర శాసనసభ తీర్మానాన్ని ఏకగ్రీవంగా పాస్ చేసినట్లుగా ఉంటుందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

MR. SPEAKER: Now, the question is:

"That the Beedi Industry in the State of Andhra Pradesh is an age-old industry, which has been providing employment to lakhs of women workers in the rural and backward areas of Andhra Pradesh. The State of Andhra Pradesh also has vast forests wherein lakhs of tribals are seasonally employed for plucking and processing of 'tendu' leaves, which is a major raw material for manufacture of beedies. Currently, the industry is passing through a critical period mainly due to competition from mini cigarettes and other tobacco products.

Recently, the Government of India through the Ministry of Health and Family Welfare issued a notification No. GSR 402 (E) published in the Gazette of India No. 297 dated 5.7.2006 making printing of statutory warning on beedi packages mandatory, in the Rules made under THE CIGARETTE AND OTHER TOBACCO PRODUCTS (PROHIBITION OF ADVERTISEMENT AND REGULATION OF TRADE AND COMMERCE, PRODUCTION, SUPPLY AND DISTRIBUTION) ACT, 2003. The Rules

provide for pictorial representation of ill effects of tobacco use and specified health warning, which includes a pictorial depiction of skull and bones sign.

Many delegations of Beedi manufacturers, trade unions and beedi workers made representations expressing concern and anxiety about the potential hardship in the form of unemployment and loss of livelihood leading to untold misery of the rural population engaged in Beedi Industry in the State of Andhra Pradesh.

Having regard to the concerns and apprehensions of lakhs of Beedi workers, without compromising the public health concerns, the House unanimously resolves to recommend to the Government of India to exempt the Beedi Industry from the pictorial depiction of skull and bones sign in the mandatory health warning as prescribed by the Government of India in the Notification published in the Gazette of India No. 297 dated 5.7.2006."

(Pause)

The motion was carried and the Resolution was adopted.

MR. SPEAKER: The House is adjourned to meet again at 8.30 A.M on Tuesday, the 12th of December, 2006.

(The House then adjourned at 1.35 P.M to meet again at 8.30 A.M on Tuesday, the 12th December, 2006.)